19-11Pg1exHMNWJQEBPRCKLT.qxd:19-11Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:51 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 291 పేజీలు: 14 వెల: 6.50


## కల్లోలిత మణిపూర్‌కు 50 కంపెనీల కేంద్ర బలగాలు

5లో

## రాజీనామా చేసిన మర్నాడే బిజెపిలో చేరిన గెహ్లోత్



సోమవారం రియోడిజెనీరోలో జరిగిన జి-20 సమ్మిట్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ ప్రభృతులు

# పేదరిక విముక్తికి గ్లోబల్ కార్యాచరణ

### జి-20 ప్రారంభ సదస్సులో ప్రధాని మోడీ

**రియోడిజెనీరో, నవంబరు 18:** పేదరికం, ఆకలిదప్పులనుంచి ప్రజలను విముక్తిచేసే కార్యాచరణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జి20 దేశాలకు ప్రధానిమోడీ విజ్ఞప్తి చేసారు. >>2

# ఏడు కీలక బిల్లులు ఆమోదం



### 'స్థానిక' పోటీకి సంతానం నిబంధన ఇకలేదు..

### ఆరోగ్యవర్సిటీ, పంచాయతీరాజ్ సవరణ, లాండ్ గ్రాబింగ్ నిరోధక బిల్లులు ఆమోదం

### మెడికల్ ప్రాక్టీషనర్ల చట్ట సవరణ బిల్లును కూడా ఆమోదించిన అసెంబ్లీ

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టారు,వీటిని అసెంబ్లీ నిశితంగా చర్చించి ఆమోదించారు.అనంతపురం హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ వార్షిక ఆడిట్ రిపోర్టు, 2017-18, 2018-19, గత ప్రభుత్వ హయాంలో రిపోర్టులు, ఆలస్యం అవడానికి కారణాలను సభ ముందు మంత్రి పొంగూరు నారాయణ. ప్రవేశ పెట్టారు. డివిజినల్ రైల్వే యూసర్స్ కన్సల్టేటివ్ కమిటీలో ప్రతినిధిగా ఎంఎల్‌ఏలలో ఒకరిని ఎన్నుకోవడానికి అసెంబ్లీ ముందుకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.తీసుకు వచ్చారు. 2024-25 గ్రాంట్స్ కోసం డిమాండ్స్‌పై చర్చ.. ఓటింగ్ నిర్వహించాలనుకున్నారు.అయితే సభ బిల్లును ఆమోదించింది.

ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తరపున పంచాయితీరాజ్ డిమాండ్‌కింద 11,846.92 కోట్ల గ్రాంట్, గ్రామీణాభివృద్ధి గ్రాంట్ కింద 7949.87కోట్ల గ్రాంటు, అటవీ, సాంకేతిక, నైపుణ్య, పర్యావరణం కింద 687.58 కోట్ల గ్రాంట్స్ సభలో ప్రవేశపెట్టా మంత్రి నారా లోకేష్ తరపున పాఠశాల విద్య కింద 29,909.31 కోట్ల గ్రాంట్, ఉన్నతవిద్య కింద 2326.68 కోట్ల గ్రాంట్.. నైపుణ్యాభివృద్ధి,శిక్షణ కింద 1217.16 కోట్ల గ్రాంట్.. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ కింద500.51 కోట్ల గ్రాంట్ పెట్టపెట్టారు. **ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్.** వైద్యం ఆరోగ్యం కింద 18421.04 కోట్ల గ్రాంట్. **ఎస్సీసంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి..** సోషల్ వెల్ఫేర్ కింద 10,400.84 కోట్ల గ్రాంట్ **స్త్రీ.శిశు సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి** మహిళా, శిశు సంక్షేమం కింద 4285.95 కోట్ల గ్రాంట్.. ఆదివాసీ సంక్షేమం కింద 4541.86 కోట్ల గ్రాంట్.. లా అండ్ జస్టిస్, మైనారిటీ వెల్ఫేర్ గ్రాంట్ **ఎన్ఎండీ ఫరూఖ్** మైనారిటీల సంక్షేమం కింద 2808.75 కోట్ల గ్రాంట్.. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ 1227 కోట్లు గ్రాంట్ సభ ముందు పెట్టారు, శాసనసభలో ముందుగా ప్రశ్నోత్తరాలు. అనుసరణగా జీరో అవర్ జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తరపున ఏపీ పంచాయతీరాజ్ సవరణ 2024 బిల్లు ప్రవేశ పెట్టారు. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఏపీ మునిసిపల్ లా సవరణబిల్లు 2024 ప్రవేశ పెట్టారు,వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సవరణ బిల్లు 2024, ఏపీ ఆయుర్వేదిక్, హోమియోపతిక్ మెడికల్ >>2

# 3గంటలలోపే వెంకన్న దర్శనం!



### శ్రీవాణి ట్రస్ట్ పేరు మార్పుతో అమలు

### టిటిడి ఉద్యోగుల బ్రహ్మోత్సవ బహుమానం పెంపు

### అన్యమత ఉద్యోగులకు విఆర్ఎస్, లేదా ప్రభుత్వశాఖలకు బదలీ

### టిటిడి బోర్డు తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు

**తిరుమల,నవంబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న సామాన్య భక్తులకు సర్వదర్శనంలో రెండు, మూడు గంటల్లోపే దర్శనభాగ్యం కల్పించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు టిటిడి నూతన ధర్మకర్తలమండలి తొలి సమావేశంలో నిర్ణయించింది. ఇందుకు అవసరమైన ప్రణాళికలు సిద్దంచేసేందుకు నిపుణులతో కమిటీని ఏర్పాటుచేసి, నివేదిక ఆధారంగా భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు చూస్తామని వెల్లడించింది. హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని తీర్మానించారు. ఉద్యోగులను విఆర్ఎస్‌లో పంపడమా లేక ఇతర ప్రభుత్వ శాఖలకు బదిలీ చేయాలని నిర్ణయించారు. శ్రీవారిని దగ్గరగా దర్శించుకునే అవకాశం ఉన్న శ్రీవాణిట్రస్ట్ పేరును మార్పు చేసి ప్రత్యామ్నాయంగా అదేవిధానంలో భక్తులకు దర్శనం కల్పించడం >>2

# కేబినెట్ భేటీ వాయిదా

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. సీఎం సోదరుడు నారా రామ్మూర్తి రెండ్రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన పార్థివదేహానికి కుటుంబసభ్యులు ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. సోమవారం సాయంత్రంవరకు సీఎం అక్కడే ఉంటారు. ఈకారణంగా మంత్రివర్గ సమావేశాన్ని వాయిదావేశారు.ఈ సమావేశం ఈ నెల 20వ తేదీసాయంత్రం 4 గంటలకు జరుగుతుందని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది.

# ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం



### ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తు రంగంలో వినూత్న సంస్కరణలు తీసుకుని వచ్చామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.నిర్దిష్ట కాలవ్యవధితో ప్రణాళికలు రూపొందించి విద్యుత్తు రంగంతో పాటు రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచుతామన్నారు.ఎక్స్ వేదిక సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ట్విట్‌లో ప్రజలకు పలు విషయాలు వెల్లడించారు.రాష్ట్రాభ్యున్నతి కోసం అసెంబ్లీలో ఏడు కీలక బిల్లులు పెట్టి ఆమోదం పొందామన్నారు.ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే వారి కోసం పని చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు పెను విప్లవంలా ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. ప్రజలు గెలిస్తే రాష్ట్రం నిలదొక్కుకుంటుంది. ప్రజలు గెలవాలంటే ఎన్డీయేను గెలిపించాలని ఎన్నికల ముందు ప్రజల్ని కోరాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పిలుపునిస్తే ముందుకొచ్చి ఓట్లేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందు నుండీ చెప్పారు. బీజేపీ కూడా వచ్చి కలవడంతో మూడు పార్టీలు కలిసి పోటీ చేయడం వల్ల 93 శాతం స్ట్రైక్ రేట్‌తో సీట్లు సాధించాం. ఇది ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకానికి తార్కాణం. నూటికి నూరు >>2




# మహిళల సంక్షేమంతోనే సామాజికాభివృద్ధి సాధ్యం

## తిరుపతి ఐఐటిలో జాతీయ మానవ హక్కుల కమిషన్



ఐఐటి సమావేశంలో మాట్లాడుతున్న అజయ్ భట్నాగర్

**శ్రీకాళహస్తి,నవంబర్ 18 ప్రభాతవార్త** మహిళల సంక్షేమంతోనే సామాజికాభివృద్ధి సాధ్యమని సోమవారం తిరుపతి ఐఐటిలోజరిగిన నీతిబోధ్‌క్లబ్, ఎన్‌ఎస్ఎస్‌టీల జ్ఞానోదయ కార్యక్రమంలో జాతీయ మానవహక్కుల కమిషనర్ తాత్కాలిక చైర్‌పర్సన్ ఎస్.విజయభారతి సాయిని అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడులో వెలసిన ఐఐటిలో పలు సామాజిక కార్యక్రమాలతో పాటు విద్యార్థులను చైతన్యపరచే కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపధ్యంలో డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ సారధ్యంలో నీతిబోధ్‌క్లబ్,నేషనల్ సీర్వీస్‌స్కీమ్ సహకారంతో విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బందికి క్లిష్టమైన చర్చ పై విశిష్ట ఉపన్యాసాలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు డైరెక్టర్ సత్యనారాయణ అధ్యక్షత వహించి సమావేశం ప్రాధాన్యతను వివరించారు. ఈసమావేశానికి హాజరైన ఇద్దరు అతిధులను డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ పరిచయం చేసారు. మానవ హక్కులు మహిళల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. జాతీయమానవ హక్కుల కమిషనర్ చైర్మెన్ విజయభారతి సాయి మాట్లాడుతూ మహిళల హక్కులకు సంబంధించి ప్రభుత్వాలు స్పష్టంగా దిశదేశ నిర్దేశం చేస్తున్నారు. మహిళ ల హక్కులు,ఆహార భద్రత,పౌష్టికాహార హక్కు అనే అంశంపై అంతర్ దృష్టితో కూడిన చర్చను సాగించారు. ఆహార భద్రత విస్తృత ఏజెండా మధ్య అంతర్గత సంబంధాన్ని తెలిపింది. మహిళలు వారి శ్రేయస్సు సాధికారితకు ప్రాధమిక వనరులకు సమాన ప్రాప్తిని కలిగి ఉండేలా సమిష్టి కృషి అవసరాన్ని స్పష్టం చేసారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇన్విస్టిగేషన్ అజయ్ భట్నాగర్ మాట్లాడుతూ మానవ హక్కులు,మహిళల భద్రత గురించి చర్చించటానికి వేదికపై వచ్చారు. ఆయన మహిళల భద్రత వివిధ కోణాలను చట్టపరమైన ఫ్రేమ్ వర్కుల నుంచి సామాజిక వైఖరుల వరకు మహిళల గౌరవం,హక్కుల సమర్థించటంలో చట్టాన్ని అమలు చేసే పాత్రను పరిశోధించారు. సమాజంలో మహిళల భద్రతను పెంపొందించటానికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖాముఖి నిర్వహించారు. సమావేశంలో డైరెక్టర్ ప్రొఫోసర్ కె.ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటి ప్రారంభం నుంచి సామాజిక బాధ్యతగా విద్యార్థులకు అవగాహన కల్పించుటకు దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులతో సంస్థలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని వివరించారు. సామాజిక స్పృహ బాధ్యతతో కూడిన వాతావరణాన్ని పెంపొందించటంలో నిబద్దతతో నిర్వహిస్తున్నామనటానికి ఇలాంటి కార్యక్రమాలేనిదర్శనం అన్నారు. నేటి సామాజిక రంగంలో బహుముఖ సవాళ్ళను పరిష్కరించటంలో ఐఐటి తమ వంతు భాధ్యతను అంకిత భావంతో నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రముఖుల ప్రసంగాలే కాకుండా చర్చలు, పరిష్కారాలకు అవకాశం వస్తుందన్నారు. నేడు సమాజంలో మహిళల హక్కులకు సంబంధించి అవగాహన కొరవడిందన్నారు. ఎన్నో అంశాలను నేటి సమావేశంలో చర్చకు రావటం విద్యార్థులకు దీనిపై అవగాహన కల్గటం గమనించదగ్గ విషయం అన్నారు. అతిధులుగా వచ్చిన వారు ఐఐటి సామాజిక కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులకు కేవలం విద్యే కాకుండా సమాజిక పరంగా విద్యార్థులకు అవగాహన కల్పించటం ప్రధాన లక్ష్యంగా డైరెక్టర్ వివరించారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రమాణస్వీకారం

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి యువత సామాజిక స్పృహ కలిగి ఉండటంతోపాటు ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాల్సిన అవసరం ఉందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ గా కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వేలాది మంది అభిమానుల మధ్య సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ మా తండ్రి కొమ్మారెడ్డి దుర్గా ప్రసాద్ క్రమశిక్షణతో నన్ను పెంచారన్నారు. చిన్నప్పటి నుంచే పుస్తక పఠనం, పత్రికలు చదవటం పై గురించే కాకుండా దేశ, విదేశాల్లో జరిగే వర్తమాన విషయాలు మాకు చెప్పేవారన్నారు. స్వర్గీయ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు పై అభిమానంతో కుటుంబంలో అందరం పనిచేసామన్నారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి పోలింగ్ ఏజెంట్ వరకు వివిధ స్థాయిల్లో నేను పనిచేసానన్నారు. నేటి యువతలో ఫైర్ అనేది లేకుండా పోతుందని, సమాజంలో జరిగే అన్యాయాలపై ప్రతి ఒక్కరూ ప్రశ్నించడంతోపాటు ఎదురొడ్డి పోరాడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2012 లో ప్రారంభించిన పాదయాత్ర తో నా రాజకీయ జీవితం ప్రారంభమైందన్నారు. గత ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టిన నెల నుంచే రాష్ట్రాన్ని లూటీ చేయడం ప్రారంభించిందని, ప్రజలను ఇబ్బందికి గురిచేయడంతో నా గళం వినిపించానన్నారు. నేను ఎప్పుడూ నిరాధారంగా, అసత్య ఆరోపణలతో మాట్లాడలేదని, వాస్తవాలను చూపిస్తూ ఘాటుగానే మాట్లాడానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాస్తవాలను మాట్లాడాలని ఎప్పుడూ చెపుతారన్నారు. ఆయన చూపిన మార్గదర్శకత్వంలోనే ముందుకు వెళ్లుతున్నామన్నారు. రాజకీయాల్లో ఎవరైనా రాణించగల్గుతారని, చదువుకున్న వారు కొద్దిమంది అయినా రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 12 సంవత్సరాల నుంచి నన్ను నేను నిరూపించుకునేందుకు కృషి చేస్తున్నానన్నారు. స్వయం కృషితో అందరి సహకారంతో ఈ స్థాయికి వచ్చానన్నారు. చెత్త నుంచి సంపద తయారీతోపాటు విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వారం రోజులపాటు ఏదైనా గ్రామంలో చెత్త తీయడం మానేస్తే ఆ గ్రామంలో ఉండలేమన్నారు. అలాంటి చెత్తపై పన్ను వేసారన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా కేంద్రం నుంచి నిధులు ఎక్కువ వచ్చేలా కృషి చేస్తానన్నారు. రాజకీయ క్రీడా మైదానంలో మొన్నటి వరకు చెత్తను క్లీన్ చేశానని, నేడు రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేసే బాధ్యత ముఖ్యమంత్రి నాకు అప్పగించారని, దానికి నా శాయశక్తులా కృషి చేస్తానన్నారు. వచ్చే అక్టోబర్ 2, గాంధీ జయంతి నాటికి దేశంలోనే రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రలో నెంబర్ 1 గా చేస్తానన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ఛైర్మన్ గా పట్టాభి పని చేయడం ఆనందంగా ఉందన్నారు.

## ఇమామ్‌లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం కొనసాగిస్తాం: మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్

**విజయవాడ నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇమామ్‌ల, మౌజమ్‌లకు గౌరవ వేతనం ఇవ్వడాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని ఏపీ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ తెలిపారు. శాసనమండలి ప్రశ్నోత్తరాల్లో ఈ మేరకు ఆయన వెల్లడించారు. పలువురు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం తెదేపా ప్రభుత్వమే ప్రారంభించిందని గుర్తుచేశారు. ముస్లింలు హజ్ యాత్రకు వెళ్తే ఇచ్చే ఆర్థిక సాయాన్ని కొనసాగిస్తామన్నారు. గతంలో యాత్రకు వెళ్లి వచ్చినవారికి ఇవ్వాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేస్తామని చెప్పారు. విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లేవారికే రూ.లక్ష అందజేస్తామని ఫరూక్ తెలిపారు.

# వ్యవసాయం కోసం వినియోగించే మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదు

## మండలి ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానం ఇచ్చిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రసక్తే లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మండలి ప్రశ్నోత్తరాల సమయంలో దీనిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్ రంగ సంస్థలపై సుమారు రూ. 1.29 లక్షల కోట్ల భారం పడిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పీపీఏ ల రద్దు అంశం చాలా వివాదాస్పదం అయినట్లు మంత్రి పేర్కొన్నారు. కేవలం పీపీఏ ల రద్దు కారణంగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయినట్లు పేర్కొన్నారు. నాడు జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సరైనది కాదని కేంద్ర ప్రభుత్వం స్వయంగా లేఖ రాసిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. ప్రతీ ఏడాది వినియోగదారుల సంఖ్య 5 నుంచి 6 శాతం పెరుగుతున్నా కానీ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో కొత్తగా ఒక్క మెగా వాట్ విద్యుత్ ను కూడా ఉత్పత్తి చేసిన పాపన పోలేదని విమర్శించారు. విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రీన్ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందు కోసం ఏకంగా రాష్ట్ర ప్రభుత్వం పాలసీ తీసుకొచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఏపీ తీసుకొచ్చిన పాలసీ కారణంగా రాష్ట్రానికి పెట్టుబడులు క్రమంగా వస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన చట్టం లోని లోపాలను సరిదిద్దే ప్రయత్నంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (రెండో సవరణ), 2024 బిల్లు తీసుకువస్తున్నాట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ సవరణ వల్ల వినియోగదారులపై కొత్తగా అదనపు భారం గానీ, విద్యుత్ సుంకం కానీ విధించడం లేదని స్పష్టం చేశారు.

# నాట్యంలో 10 ప్రపంచ రికార్డులు సాధించిన బెజవాడ సిస్టర్స్



**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడకు చెందిన ఇద్దరు చిన్నారులు నృత్యంలో అతి చిన్నతనంలో అత్యంత ప్రతిభను కన్పరుస్తున్నాయి. రాష్ట్రీయ,జాతీయ స్దాయిలో వీరు నృత్య ప్రదర్శనలు చేస్తూ ముఖ్యంగా కూచిపూడి నృత్యాభినంతో ప్రేక్షకులను తన్మయానికి లోను చేస్తున్నారు. నాట్యం సర్వజీవన వేదం. సమాజాన్ని,ప్రకృతిని తనలో అంతర్లీనంశాలుగా నర్తనం నిభికృతం చేస్తోంది. చిరు ప్రాయంలోనే నాట్యం. అందున కూచిపూడి,ఆంధ్ర నాట్యాలు సృజనకు పదను పెడతాయి. ఆ నాట్యాన్ని నమ్ముకున్న,ప్రేమిస్తున్నా ఇద్దరు చిన్నారులు హావభావాలతో అందర్ని తవ నృత్యంతో మంత్రముగ్దుల్ని చేస్తున్నారు హేమ వైష్ణవి, మహిమ. వీరు విజయవాడకు చెందిన రాంప్రసాద్‌కనకదుర్గ దంపతుల కుమార్తెలు. హేమ వైష్ణవి ఎనిమిదోవ తరగతి, మహిమ ఆరోవ తరగతి చదువుతున్నారు. కరోనా సమయంలో ఖాళీగా ఉండటం ఎందుకని కూచిపూడి నృత్యం నేర్చుకొవాలని భావించారు ఈ అక్కాచెల్లెళ్లు. ఈ విషయాన్ని తల్లికి చెప్పారు. పిల్లల ఇష్ట ప్రకారం ఆన్ లైన్ లో నృత్యంలో శిక్షణ ఇప్పించారు. అలా దాదాపు నాలుగు సంవత్సారాలుగా గురువురాలు అనూషానాయుడు దగ్గర తర్ఫీదు పొందుతున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో వందకు పైగా ప్రదర్శనలు చేశారు. హావభావాలు, మనసు దోచే నృత్య భంగిమలతో ఆహుతులను అలరించి ప్రముఖుల చేత ప్రశంసలు అందుకున్నారు.

# 30 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు డెలివరి

## మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ, నవంబర్ 18, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో దీపం 2 పథకం కింద ఇప్పటికే 30 లక్షల గ్యాస్‌సిలండర్లు పంపిణీ చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ స్పష్టం చేశారు. సోమవారం శాసనమండలి సమావేశాల్లో బొత్స సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ సూపర్‌సిక్స్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అక్టోబర్ 31న ప్రారంభించిన దీపం2 పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలండర్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు. నేటికి 40లక్షల మంది గ్యాస్ బుకింగ్ చేసుకున్నారని, వారిలో 30 లక్షల మందికి పంపిణీ చేశామన్నారు. లబ్దిదారుల జీవితాల్లో దీపం2 ద్వారా కూటమి ప్రభుత్వం వెలుగులు నింపాలని చూస్తున్నారన్నారు. కానీ, కొందరు అపోహాలు ద్వారా ప్రజల జీవితాల్లో అంధకారంలో మగ్గేలా చేసే విషప్రచారాలను నమ్మవద్దన్నారు. రాష్ట్రంలోని 55 లక్షల మంది కార్డుదారులకు అర్హత వుండేలా రూపొందించిన ఈ పథకం కోసం ప్రభుత్వం రు.2,684 కోట్లు కేటాయించగా ఇప్పటికే రు.894 కోట్లు పెట్రోలియం సంస్థలకందించామన్నారు. ఈ అక్టోబర్ 29 నుండి 2025 మార్చి 31 వరకు ఈ సిలిండర్‌కు ముందుగా డబ్బు చెల్లిస్తే పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరి ఇస్తున్నారన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం హోంగార్డులను ఎస్‌పికి సరెండర్

## సంస్కరణలు అమలు పరచని సిబ్బందిపై సస్పెన్షన్ కొరడా!

**శ్రీకాళహస్తి,నవంబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పారదర్శక పాలనకు అధికారులు, పాలకులు కొన్ని సంస్కరణలు చేపడుతున్నారు. గతంలో పని చేసిన ఆర్‌జెసి కొన్ని సంస్కరణలు అమలు చేసారు. ఆ విధానాలను అమలు చేయని వారిపై ప్రస్తుత ఇఓ టి.బాపిరెడ్డి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుత ఇఓ బాపిరెడ్డి ఆలయంలో దళారులను ఆటకట్టించుటకు సిబ్బందికి దళారుల మధ్య సమాచారాన్ని కట్ చేయటానికి ఆలయంలో సెల్ ఫోన్లను నిషేధించారు. సిబ్బంది, అర్చకులు,సెక్యూరిటి హోంగార్డులు ఆలయ అధికారుల నిర్ణయాన్ని తిరస్కరించారు. నిబంధనలను అమలు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్నారు. సెల్‌ఫోన్లను నిషేధించినా ఖాతరు చేయక సెల్ ఫోన్లు వాడుతున్న సెక్యూరిటి సిబ్బంది కె.సుబ్బయ్య, వి.సుబ్రమణ్యం, రాధా, టి.జికృష్ణమూర్తిలను ఇంటికి పంపారు. అలాగే అటెండర్ మునిరాజును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలను అధికారులు అమలు చేస్తుంటే కొందరు సిబ్బంది లెక్కలేని తనంతో వ్యవహారించటంతో ఇఓ ఆగ్రహానికి గురయ్యారు. దాంతో సోమవారం రద్దీ సమయంలో ఎలాంటి సమాచారం లేకుండా విధులకు దుమ్మా కొట్టారు. కార్తీక మాసం మూడో సోమవారం ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. అయితే బాధ్యతగా విధులు నిర్వహించాల్సిన హోంగార్డులు అధికారులకు సమాచారం ఇవ్వక అనధికారికంగా విధులకు దుమ్మా కొట్టారు. దాంతో బాధ్యతారాహిత్యంగా వ్యవహారించిన హోం గార్డులు మహేంద్ర, పెరుమాళ్, కుమార్‌లను వెంటనే ఎస్‌పి కార్యాలయానికి సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పారదర్శకత పాలన కోసం కొన్ని సంస్కరణలు అమలు చేస్తున్నామని ఇఓ బాపిరెడ్డి అన్నారు. అయితే సంస్కరణలకు సహాకరించని ఉద్యోగులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. ఇప్పటికే సెక్యూరిటి, హోంగార్డులపై చర్యలు తీసుకున్నామని ఉద్యోగులు ఎవరైనా దళారులతో మిలాఖత్ అయితే వేటు తప్పదని ఇఓ స్పష్టం చేసారు. ఆలయాలు నీతి నిజాయితికి నిలయాలుగా ఉండాలని అందుకు పలు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని వివరించారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు ఇంకొన్ని ప్రత్యేక రైళ్లు!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 18,ప్రభాతవార్త** శబరిమల అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల నుంచి ఇంకొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్–కొట్టాయం–హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు : హైదరాబాద్ నుంచి కొట్టయం వెళ్లే నంబరు 07135 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్(నేటి) ఈ నెల 19,26వ తేదీల్లో మంగళవారాల్లో మధ్యాహ్నం 12గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి బుధవారం సాయంత్రం 4.10గంటలకు కొట్టయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి హైదరాబాద్ వెళ్లే నంబరు 07136 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20,27వ తేదీల్లో బుధవారాల్లో సాయంత్రం 6.10గంటలకు కొట్టయాం నుంచి బయలుదేరి గురువారం రాత్రి 11.45గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైలుమార్గమద్యబేగంపేట, లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూరు, సేరం,యాద్గీర్,క్రిష్ణా,రాయచూరు,మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు,గుత్తి,ఎర్రగుంట్ల,కడప,రాజంపేట, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్,సేలం,ఈరోడ్,తిరుప్పూర్,కోయంబత్తూర్,పాల్ఘాట్,అలువ,ఎర్నాకులంలలో నిలుస్తాయి. మచిలీపట్నం నుంచి కొల్లం వెళ్లే నంబరు 07145 ప్రత్యేక రైలు ఈ నెల 25వ తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 3.15గంటలకు మచిలీపట్నం నుంచి బయలుదేరి మంగళవారం రాత్రి 9.20గంటలకు కొల్లం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లం నుంచి మచిలీపట్నం వెళ్లే నంబరు 07146 ప్రత్యేక రైలు ఈ నెల 20,27వ తేదీల్లో బుధవారాల్లో తెల్లవారుజామున 2.30గంటలకు కొల్లం నుంచి బయలుదేరి గురువారం ఉదయం 7గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమద్యలో పెదన,గుడివాడ,విజయవాడ,న్యూ గుంటూరు,తెనాలి,బాపట్ల,చీరాల,ఒంగోలు,సింగరాయకొండ,కావలి,నెల్లూరు,గూడూరు,రేణిగుంట,కాట్పాడి,జోలార్ పేట్,సేలం, ఈరోడ్,తిరుప్పూర్, కోయంబత్తూరు,పాల్ఘాట్,త్రిశూర్,అలువ,ఎర్నాకులం,ఎట్టుమనూర్,కొట్టయాం,చెంగనచేరి,తిరువళ్ల, చెంగనూరు,కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. కాచిగూడ–కొట్టయాం ప్రత్యేక రైళ్లు : కాచిగూడ నుంచి కొట్టయాం వెళ్లే నంబరు 07131 ప్రత్యేక రైలు ఈ నెల 24వ తేదీన ఆదివారం మద్యాహ్నం 12.30గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 6.30గంటలకు కొట్టయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07132ప్రత్యేక రైలు ఈ నెల 25వ తేదీన సోమవారం రాత్రి 8.50గంటలకు కొట్టయాం నుంచి బయలుదేరి బుధవారం తెల్లవారుజామున 1గంటకు కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైలు మార్గమద్యలో మాల్కాజ్‌గిరి,చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి,పిడుగురాళ్ల,సత్తెనపల్లి,గుంటూరు,తెనాలి,చీరాల,ఒంగోలు,నెల్లూరు,గూడూరు,రేణిగుంట, కాట్పాడి,జోలార్ పేట్,సేలం,ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు,పాల్ఘాట్,త్రిశూర్,అలువ,ఎర్నాకులం,ఎట్టుమనూర్ స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గమ్మసేవలో తెలంగాణ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 18, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారిని సోమవారం తెలంగాణ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య దర్శించుకున్నారు. అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసి, అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

– వేదోక్తంగా కార్తీకమాస పూజలు: దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా సోమవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. కార్తీకమాసం 3వ సోమవారం సందర్భంగా ప్రత్యేక బిల్వార్చనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీలలో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు. దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు. దుర్గమ్మకు అలంకరించడానికి 1300 గ్రాముల బరువైన వెండి కిరీటాన్ని సోమవారం దక్షారామంకు చెందిన కొమ్ముల స్వామి నాయుడు, కుటుంబసభ్యులతో కలిసి కానుకగా అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం, మెమొంటోలను అందించారు.





వెండికిరీటం అందించిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ

# మహారాష్ట్రలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంతో ఎన్డీఏ కూటమికి జోష్

**విజయవాడ,నవంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నుంచి ఎన్డీఏ కూటమి తరపున ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన జనసేన అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ క్రేజ్ బీజేపీ కూటమికి ఊపు నిచ్చింది ఆయన రెండ్రోజుల ఎన్నికల పర్యటన బీజేపీ కూటమికి భారీగా ప్రయోజనం చేకూర్చనున్నది. పవన్ కల్యాణ్ మహారాష్ట్ర ఎన్డీఏ అనుకూల ప్రచారంపై జనసేన ఏపీ కార్యాలయం విడుదల చేసిన సమాచార పత్రంలో ఈ విషయాన్ని స్పష్టం చేసింది..పవన్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంలో జనసేన ఈ సమాచారం వెల్లడించింది. బీజేపీని కలుపుకొని కూటమిగా ఏర్పడిన టీడీపీ, జనసేన.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టాప్ లేపిన సంగతి ఇప్పటికే అందరికీ తెలిసిందే. అద్భుతమైన మెజారిటీతో సర్కార్ ఏర్పాటు చేసింది. పొత్తులో ఉన్న పార్టీలుగా.. ఒకరికి ఒకరం సహకారం అందించుకోవాలి అన్నట్లుగా.. బీజేపీ పెద్దల అభ్యర్ధనను గౌరవించిన పవన్ కళ్యాణ్ మహారాష్ట్రలోని తెలుగు ప్రాంతాల్లో రెండ్రోజులపాటు ప్రచారం చేశారు. మరట్వాడా, విదర్భ, పశ్చిమ రీజియన్లలో జనసునామి..:మహారాష్ట్రలో రెండురోజుల పాటు.. 5 సభలు, 2 రోడ్‌షోలలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. మరట్వాడా, విదర్భ, పశ్చిమ మహారాష్ట్ర రీజియన్లలోఎన్డీఏ మహాయుతి అభ్యర్థుల తరపున ఆయన ప్రచారం చేశారు. 16న నాందేడ్ జిల్లా డెగ్లూర్ నియోజకవర్గం బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కళ్యాణ్.. తర్వాత అదే జిల్లాలోని భోకర్ నియోజకవర్గంలో.. ఆ తర్వాత లాతూర్‌లో జరిగే మరో బహిరంగ సభకు హాజరయ్యారు. అదే రోజు రాత్రి షోలాపూర్ సిటీలో రోడ్‌షోలో పాల్గొన్నారు. 17న విదర్భ ప్రాంతం, చంద్రపూర్ జిల్లాలోని బల్లార్‌పూర్‌లో బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. పుణె కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో రోడ్ షోలో.. అక్కడి నుంచి కస్బాపేట్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్నారు. మిన్నంటిన తెలుగు ప్రజల ఆదరణ: మహారాష్ట్రలో తెలుగు ప్రజలతో పాటు మరాఠీలు పవన్ కళ్యాణ్ పర్యటనకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహాయుతి కూటమి ఫ్లెక్సీల్లో ఆంధ్రా డిప్యూటీ సీఎం, జనసేనాని ఫోటోలకు ప్రాధాన్యతనిచ్చి వాడుకున్నారు. సభల్లో పవన్ ప్రసంగాన్ని ఆసాంతం శ్రద్ధగా ఆలకించారు. గతంలోనూ కర్ణాటకలో బీజేపీ కోసం పవన్ కళ్యాణ్ ప్రచారం చేశారు. వారు పర్యటించిన ప్రాంతాల్లో తెలుగు వాళ్లు ఎక్కువగా ఉన్నారు. పైగా పవన్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీంతో పవన్ సభలతో అక్కడ ఓట్లు మరింతగా పెరిగే అవకాశాలు తప్పకుండా ఉంటాయి. గతంలో తెలంగాణలోనూ ఎన్డీఏకు అనుకూలంగా పవన్ కళ్యాణ్ ప్రచారం చేశారు. ఆకట్టుకున్న ఖిపవన్‌ఖి ప్రసంగాలు:"నేను నా పిల్లలు ఇద్దరితో మరాఠీలో మాట్లాడుతాను. భాష మీద గౌరవంతో నేర్చుకున్నాను. విదేశీ భాషలు నేర్చుకునే మనం, మన సరిహద్దు రాష్ట్రాల భాషలు నేర్చుకోవాలి కదా. కనీసం 5 ప్రాంతీయ భాషలు నేర్చుకోవాలి. మన భాష, సంస్కృతిని నేర్చుకోవాలి" అని పవన్ కళ్యాణ్ చెప్పారు."నేను ఆంధ్రలో మార్పు తీసుకొచ్చి చూపించాను, వైసీపీని ఓడించలేరు అంటే ఓడించి చూపించాను. మీరు కూడా ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించడానికి సిద్ధం కావాలి.



19-11Pg5.qxd:19-11Pg5.qxd 1/1/02 5:54 AM Page 1



# కల్లోలిత మణిపూర్‌కు 50 కంపెనీల కేంద్ర బలగాలు

## రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు



**ఇంఫాల్, నవంబరు 18:** మణిపూర్‌లోని జిరిబాం జిల్లాలో నెలకొన్న తీవ్రస్థాయి ఉద్రిక్తతలను చల్లార్చేందుకు కేంద్రం 50 కంపెనీల కేంద్ర సాయుధదళాలను పంపించింది. ప్రస్తుతం ఈశాన్యరాష్ట్రంలో పరిస్థితి అల్లకల్లోలంగా మారడంతో ఇప్పటికే ఆరుపోలీస్ స్టేషన్ల పరిధిలో సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని మళ్లీ అమలుచేసింది. హింసాత్మక ప్రాంతాల్లో మంత్రిత్వశాఖ పంపించిన టీమ్ పరనయటిస్తుందని, పరిస్థితిని క్రోడీకరించి సమగ్ర నివేదిక ఇస్తుందని హోంశాఖ వెల్లడించింది. ముందురోజే కేంద్రహోంమంత్రి అమిత్‌షా తన ఎన్నికలప్రచారపర్యటనను రద్దుచేసుకుని రాజధానిలో ఉన్నతస్థాయి సమీక్షనిర్వహించారు. అదేవిధంగా మరో ఈశాన్యరాష్ట్రంలోని ప్రముఖ పార్టీ మేఘాలయ ముఖ్యమంత్రి నేతృత్వంలో నడుస్తున్న ఎన్పీపీ మణిపూర్‌లోని బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహారించుకుం టున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. హిం దూతెగకు చెందిన మైయిటీ జాతికి, క్రైస్తవులుగా ఉన్న కుకీ జాతిమధ్య నడుస్తున్న ఈవైరం గత ఏడాదినుంచే కొనసాగుతోంది. జాతుల ఆధా రంగా వారినిసైతం ఎస్టీలుగా పరిగణించేందుకు నిర్ణయించడంతోనే ఈ వివాదం లేచింది. తాజాగా వెల్లువెత్తిన హింస బిజెపి ఎమ్మెల్యేలు, మంత్రులే లక్ష్యంగా సాగింది. నలుగురు ఎమ్మెల్యేలు, ఆరోగ్యమంత్రి సపంరంజన్ ఇంటిపైనా మిలిటెంట్లు దాడులకు దిగారు. గతవారంలోనే ఆరుగురిని కిడ్నాప్‌చేసిన మిలిటెంట్లు చివరికి వారిని హతమార్చడంతో హింస మనరింతగా పెరిగింది. ఆరుగురులో ముగ్గురు మహిళలు, మరోముగ్గురుచిన్నారులు కూడా ఉన్నారు. వీరిని కుకీ మిలిటెంట్లే కిడ్నాప్‌చేసారని, జిర్‌బామ్ జిల్లానుంచి వీరిని తీసుకెళ్లినవారిని ఐదురోజుల తర్వాత పొరుగనే ఉన్న అస్సాంలో హత్యచేసి పడేసినట్లు మణిపూర్‌ప్రభుత్వం ప్రకటించింది. దీనితోమణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. రాష్ట్ర ప్రభుత్వం, నిరసనకారులమధ్య భీకర పోరు సాగుతోంది. ఆదివారం ఒక 21 ఏళ్ల ఒక నిరసనకారుడు కాల్పుల్లో చనిపోయాడు. అయితే ఎవరు ఆతడిపై కాల్పులుజరిపారన్నది తెలియరాలేదు. పోలీస్ కమాండోలు అల్లరిమూకలను చెదరగొట్టేందుకు గాలిలోకి కాల్పులు జరిపారు. ఇదే అదనుగా కొందరు ఆగంతకులు కాల్పులకు తెగబడ్డారని, ఆ కాల్పుల్లోనే 21 ఏళ్ల అతౌంబా చనిపోయినట్లు తెలుస్తోంది. మరో నిరసనకారుల గ్రూప్ సిఆర్‌పిఎఫ్‌తో తలపడింది. పదిమంది కుకీ మలిటెంట్లు ఈ కాల్పుల్లో చనిపోయారు.

ఈమిలిటెంట్లు శవాలు భద్రపరిచిన ఆసుపత్రిచుట్టూ కుకీ తెగ ప్రజలు చుట్టుముట్టి నిరసన తెలిపారు. రవాణాను స్తంభింపచేసారు. చనిపోయిన పదిమంది కూడా గ్రామ వలంటీర్లని వారిని చంపేసారని చెపుతున్నారు. ఇక రాజకీయాలపరంగాచూస్తే మేఘాలయ నేషనల్ పీపుల్స్ పార్టీ బిజెపికి మద్దతు ఉపసంహారించింది. ఈ సంక్షోభం నివారించడంలో పూర్తిగా విఫలం అయిందని అందువల్లనే తాము మద్దతు ఉపసంహారించుకుంటున్నట్లు తెలిపారు. ఎన్పీపికి 60 మంది సభ్యులున్న అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. బిజెపికి 32 మంది ఎన్నిక కావడంతో మద్దతు పెరిగింది.



# ఫాల్కన్-9 రాకెట్ ద్వారా జిశాట్-20ప్రయోగం

## స్పేస్ ఎక్స్‌తో ఇస్రో తొలి వాణిజ్య ఒప్పందం

### ఇక మారుమూల పల్లెలకు ఇంటర్నెట్ సేవలు

**శ్రీహరికోట (తడ), నవంబరు 18 ప్రభాత వార్త:** దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ సేవలు మరింత విస్తరించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ అతిపెద్ద ఉపగ్రహాన్ని రూపొందించింది. 4,700 కిలోల బరువు ఉన్న జిశాట్-20 ఉపగ్రహం మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి కాకుండా స్పేస్ ఎక్స్ వారి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడానికి అంతా సిద్ధం చేశారు. స్పేస్ ఎక్స్‌తో ఇస్రోకి వాణిజ్య ప్రయోగమిది. మన బాహుబలి రాకెట్ మార్క్3 నాలుగువేల కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోని భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం కలిగి ఉంది. అయితే ఇస్రో తాజాగా రూపొందించిన కమ్యూనికేషన్ శాటిలైట్ జిశాట్-20.. 4,700 కిలోల బరువు ఉండటంతో ఇతర దేశం ప్రైవేటు రాకెట్ ద్వారా ప్రయోగించాల్సి వచ్చింది. ఎలాన్ మస్క్ ప్రైవేటు రాకెట్లు ఇటీవల ప్రపంచంలో ఎన్నో సరికొత్త అంతరిక్ష ప్రయోగాలకు కేంద్రంగా నిలిచాయి. ఇప్పుడు ఆ సంస్థ వారి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా మన ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇస్రో ఇప్పటిదాకా భారీ సైజు ఉండే ఉపగ్రహాలను ఇతర రాకెట్ ప్రయోగ కేంద్రాల నుంచి ప్రయోగించినప్పటికీ స్పేస్ ఎక్స్‌తో ఇది తొలి ప్రయోగంకావడం విశేషం. అంతా సక్రమంగా జరిగితే మంగళవారం ఉదయానికల్లా మన ఉపగ్రహం అంతరిక్ష కక్ష్యకు చేరి తీపి కబురు అందిస్తుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

ఈ ఉపగ్రహంలోని శక్తివంతమైన ఉపకరణాలువిమానాలలో ఇంటర్నెట్ సేవలకు కూడా ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# రాజీనామా చేసిన మర్నాడే బిజెపిలో చేరిన ఆప్ మాజీ మంత్రి




**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఆప్ ఎమ్మెల్యే, ఢిల్లీ సర్కారులో రవాణా మంత్రిగా పనిచేసిన కైలాష్ గెహ్లోత్ పార్టీకి రాజీనామాచేసిన మరుసటిరోజే బిజెపిలో చేరిపోయారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని సీనియర్ అయిన నాయకుడు దారిమార్చుకుని కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్‌ఖట్టర్, హర్ష్ మల్హోత్రాల సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. సోమవారం అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమం రెండుపార్టీల్లోను ప్రకంపనలు రేపింది. పార్టీలోచేరిన తర్వాత కైలాష్ మాట్లాడుతూ తనకు ఈ మార్పు అంత సులువైనది కాదని, అన్నాహజారే ఉద్యమం సమయం నుంచి కూడా తాను ఆమ్ ఆద్మీపార్టీతో ఉన్నానని, ఢిల్లీ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగాను మంత్రిగా కూడా విరామం లేకుండా పనిచేసానని గెహ్లోత్ అన్నారు. కొందరు చెపుతున్నట్లు ఇదేమీ రాత్రికిరాత్రి తీసుకున్న నిర్ణయం కాదని, ఒత్తిడితో తీసు కోలేదని, అలాంటి నిర్ణయాలకు తాను దూరం అని అన్నారు. అలాగే దర్యాప్తు సంస్థలనుంచి కూడా తనకు ఎలాంటి ఒత్తిళ్లు లేవన్నారు. 2015నుంచి తాను ఆప్‌లో సభ్యుడినని, ఎమ్మెల్యే ఆ తర్వాత మంత్రిని అయ్యానన్నారు.

ఒత్తిడికి లొంగి తానేమీ ఎప్పుడూ ఏపనికూడా చేయలేదన్నారు. పార్టీ విలువల్లో ఆప్ రాజీ పడిపోయిందని కేజ్రీవాల్‌కు ప్రధాని కావాలన్న అభిలాష పెరిగిపోయిందని ఆయన ఎద్దేవా చేసారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పనిచేయడంలేదన్నారు. సిబిఐ, ఇడి వంటి దర్యాప్తు ఏజెన్సీలకు భయ పడి తాను పార్టీ మారినట్లుచేసిన ఆరోపణల్లో కూడా ఎంత మాత్రం వాస్తవంలేదన్నారు. అనేక అంశాలకు సంబంధించి ఆప్ తన ప్రతిష్టనున కోల్పోతున్నదన్నారు. అరవింద్‌కేజ్రీవాల్ మాత్రం ఈ రాజీనామాపై ఇప్పటివరకూ మౌనం గానే ఉన్నారు. ఆదివారం జరిగిన ఈ సంఘటనపట్ల ఆయన స్పందించలేదు. సీనియర్ నాయకుడు దుర్గేష్ పాఠక్‌కు మైక్ ఇచ్చేసారు.

పాథక్ మాట్లాడుతూ కొన్ని నెలలపాటు గెహ్లోత్‌పై దాడిచేసి ప్రశ్నలు వర్షం కురిపించారని, ఈ ఒత్తిడికి తట్టుకోలేకనే పార్టీ మారాడని స్పష్టంచేసారు. అసెంబ్లీ ఎన్నికలకు మూడునెలల గడువు మాత్రమే ఉన్న తరుణంలో గెహ్లోత్ రాజీనామా ఇపుడు ఆప్ రాజకీయాల్లో చర్చకు తావిచ్చింది. అదేవిధంగా బిజెపి నుంచి మాజీ ఎమ్మెల్యే మీనా కూడా రాజీ నామాచేసి ఆప్‌లో చేరడం కొంత ఊరటనిచ్చే అంశం.

# సీనియర్ల ర్యాగింగ్‌కు వైద్యవిద్యార్థి మృతి

## గుజరాత్‌లో దారుణఘటన



**న్యూఢిల్లీ, నవంబరు 18:** గుజరాత్‌కేంద్రంగా కొన సాగుతున్నవైద్యకళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థి రాగింగ్‌కు గురయి స్పృహతప్పి చికిత్స పొందుతూ చనిపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. అనిల్‌మెథానియా అనే విద్యార్థి ధర్పూర్‌పటాన్‌లోని వైద్యకళాశాలలో చేరాడు. జిఎంఇఆర్ఎస్ మెడికల్‌కళాశాలలో చేరినట్లు ఆతడి తల్లితండ్రులు తెలిపారు. మూడో సంవత్సరం విద్యార్థులు, హాస్టల్‌లో మూడు గంటల పాటు నిల్చుండబెట్టి వేధింపులకు గురిచేసినట్లు తేలింది. పరిచయం, లేదా ఇంట్రోపేరిట ఇటీవలికాలంలో రెసిడెన్షియల్ క్యాంపస్‌లలో సీనియర్లు ర్యాగింగ్ తీవ్ర అయిందని ఫ్రెసర్లను పదేపదే వేధిస్తున్నట్లు కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మూడు గంటలపాటు అలాగే నిలుచోవడంతో 18ఏళ్ల అనిల్ స్పృహ తప్పి పడిపోయాడు. ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు వాంగ్మూలమిస్తూ తనను మూడు గంటలపాటు నిల్చోబెట్టారని చెప్పాడు. వెనువెంటనే ఆసుపత్రిలోనే చనిపోయినట్లు తేలింది. మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం పంపించామని కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. అనిల్ సోదరుడు ధర్మేంద్ర మాట్లాడుతూ కుటుంబం గుజరాత్‌లోని సురేంద్రనగర్‌జిల్లాలో ఉంటున్నదని, పటాన్‌కు 150 కిలోమీటర్లదూరం అని కాలేజినుంచి ఫోన్‌కాల్ వచ్చినవెంటనే తాము అక్కడకు వెళ్లామని, మూడో సంవత్సరం సీనియర్లు ర్యాగింగ్ చేయడం వల్లనే ఇలా జరిగిందని వాపోయాడు. విద్యార్థి స్పృహతప్పినట్లు తెలియగానే తాము ఆతడిని ఆసుపత్రిలో చేర్చామని పరిస్థితి విషమించి చనిపోయినట్లు వైద్యులు తెలిపారన్నారు. పోలీసులకు వెంటనే సమాచారం ఇచ్చామని కఠిన చర్యలు మాత్రం తప్పవని హెచ్చరించారు. సీనియర్ పోలీస్ అధికారి కెకె పాండ్య మాట్లాడుతూ విద్యార్థి తండ్రి ఒక ఫిర్యాదుచేసారని ప్రమావశాత్తూ మృతికింద కేసు నమోదు చేసామన్నారు. పోస్టుమార్టం నివేదికరాగానే విచారణ వేగవంతంచేసి నివేదిక ఇస్తామన్నారు. పూర్తి వివరాలు అందగానే కఠిన చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. అలాగే కళాశాలనుంచి కూడా సమగ్ర సమాచారం రాబడుతున్నట్లు తెలిపారు. కాగా ర్యాగింగ్‌కు సంబంధించి 15 మంది విద్యార్థుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు పోలీసులు తెలిపారు. ఓపక్క యుజిసి, ఉన్నతవిద్యాశాఖలు కళాశాలల్లో ర్యాగింగ్‌ను నిషేధించినప్పటికీ అన్ని రెసిడెన్షియల్ క్యాంపస్‌లలో కొనసాగుతూనే ఉండటం గమనార్హం.

# పెళ్లికొడుకు కోసం 3 గంటలు నిలిచిన ఎక్స్‌ప్రెస్ ట్రైన్




**గువాహతి, నవంబరు 18:** పెళ్లికొడుకు కోసం బస్సులు ఆపిన సంఘటనలు కోకొల్లలుగా చూసాం.కానీ ఒక రైలును గంటలకొద్దీ నిలిపి ఉంచడం బహుశా దేశ చరిత్రలోనే ఇదే మొదటిసారి అని చెప్పాలి. పశ్చిమబెంగాల్‌లో ఈ అరుదైన సంఘటన జరిగింది. ముంబయికి చెందిన చంద్రశేఖర్ వాఘ్ అనే యువకుడి వివాహం అస్సాంలోని గువాహతి అమ్మాయితో నిశ్చయించారు. చంద్రశేఖర్ ఈనెల 14న 34 మంది కుటుంబసభ్యులతో కలిసిముంబలో బయలుదేరి 15న హౌరా చేరుకుని అక్కడినుంచి గువాహతి వెళ్లేందుకు రైలు టికెట్లు బుక్ చేసుకున్నారు. అక్కడివరకూ బాగానే ఉన్నా ఆ తర్వాతనే అసలు సమస్య మొదలైంది. వారు ఎక్కిన గీతాంజలి ఎక్స్‌ప్రెస్ మూడున్నర గంటలు ఆలశ్యం అయింది. ఇంత లేటుగా వెళితే హౌరాలో వారు ఎక్కాల్సిన సరైఘాట్ ఎక్స్‌ప్రెస్ అందుకోలేమని అదే జరిగితే సమయానికి గువాహతి చేరుకోలేమని భావించినచంద్రశేఖర్ వెంటనే అత్యవసర సాయం కోసం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వేశాఖను ట్యాగ్‌చేస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టాడు. చంద్రశేఖర్‌కు కలిగిన అసౌకర్యానికి స్పందించిన రైల్వేశాఖ గీతాంజలి ఎక్స్‌ప్రెస్ వచ్చేవరకూ హౌరాలో సరైఘాట్ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపి ఉంచాలని రైల్వేఅధికారులను ఆదేశించింది. చంద్రశేఖర్ బృందం హౌరా చేరుకున్నాక సరైఘాట్‌ఎక్స్‌ప్రెస్ కదిలింది. తన పెళ్లికి సమయానికిచేరుకునేలా సహకరించినందుకు రైల్వేశాఖకు, అధికారులకు చంద్రశేఖర్ థ్యాంక్స్ చెప్పాడు. అయితే 30 మందికోసం వందలమిదిని వేచిచూసేలా చేసిన రైల్వేపై ప్రయాణీకులు నెటిజన్లు మండిపడుతున్నారు. ఒకరైలు ఆలస్యమైందని ఇంకో రైలును ఎక్కువ గంటలు ఆలస్యంగా నడపడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గీతాంజలి ఎక్స్‌ప్రెస్ విషయంలో సమయపాలన పాటించడంలో విఫలం అయి ఈ రకంగా క్రెడిట్ తీసుకుంటున్నారంటూ నెటిజన్లు మండిపడ్డారు.

# రాజభవనంలో దొంగలు పడ్డారు!



## ప్రిన్స్‌చార్లెస్ దంపతుల విండ్సర్ ప్యాలెస్ నుంచి ట్రక్కు, బైక్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు

**లండన్, నవంబరు 18:** బ్రిటన్‌రాజు కింగ్ ఛార్లెస్ నివాసంలో దొంగలు పడ్డారు. ఒక ట్రక్కు, మరో క్వాడ్‌బైకు (నాలుగు చక్రాల బైకు)ను ఎత్తుకెళ్లారు. కట్టుదిట్టమైన భద్రత ఉండే ప్యాలెస్‌లో చోరీజరగడం కలకలం రేపింది. భద్రతా వైఫల్యంపై అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అక్టోబరులో జరిగిన ఈ చోరీకి సంబందించినవివరాలు తాజాగా బయటకు వచ్చాయి. అధికార వర్గాల సమాచారం ప్రకారం ప్రిన్స్ ఛార్లెస్ దంపతులు వారంలో రెండురోజులు విండ్సర్ ప్యాలెస్‌లో గడుపుతుంటారు. ఈ భవనానికిజస్ట్ ఐదు నిమిషాల నడకదూరంలోయువరాజు ప్రిన్స్ విలియమ్స్ దంపతుల నివాసం అడిలైడ్ కాటేజి ఉంది. ఈ క్రమంలోనే అక్టోబరు 13న విండ్సర్ క్యాజిల్‌లో దొంగతనం జరిగింది. అర్ధరాత్రి ప్రాంతంలో ఇద్దరు దొంగలు ఫెన్సింగ్‌దూకి విండ్సర్ క్యాజిల్ ఎస్టేట్‌లోకి ప్రవేశించారు. నేరుగా సెక్యూరిటీజోన్‌లోని ఓ ఫామ్ వద్దకు వెళ్లి అక్కడున్న ట్రక్కును, బైక్‌ను ఎత్తుకెళ్లారు. ట్రక్కుతోగేటును ఢీకొట్టి పారిపోయారు. ఆ సమయంలో రాజదంపతులు క్యాజిల్‌లో లేరని తెలుస్తోంది. అయినా కూడా తరచూ రాజ దంపతులు వచ్చిపోయే భవనం కావడంతో కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. రాత్రిపగలు తేడా లేకుండా సిబ్బంది పహారా కాస్తుంటారు. ఎస్టేట్‌లో సెక్యూరిటీ అలారం కూడా ఉంటుంది. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే అలారం మోగుతుంది. ఇంతభద్రత ఉన్నప్పటికీ దొంగతనం జరగడంపై అధికారుల్లో ఆశ్చర్యం వ్యక్తం అవుతోంది. దొంగలు ట్రక్కును తీసుకెళుతుంటే అలారం ఎందుకు మోగలేదు. దొంగలు ఫెన్సింగ్ దూకినా సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు గుర్తించలేకపోయారనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై భద్రతా సిబ్బంది విచారణ జరుపుతున్నట్లు సమాచారం.



# 110 మందిలో 99 మందిని తొలగించిన సిఇఒ

**వాషింగ్టన్, నవంబరు 18:** అమెరికాలోని ఒక కంపెనీ బాస్ తన ఉద్యోగుల్లో 99మందిని తొలగించాడు. తాను ఏర్పాటుచేసిన సమావేశానికి రాకపోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సిఇఒ ఏకంగా 99 మందికి తొలగింపు లేఖలు పంపించాడు. కంపెనీలో పనిచేస్తున్నదే 110 మంది కాగా అందులో 99 మందిని తొలగించడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఘటన గతనెల 13న చోటుచేసుకోగా అదే కంపెనీలో పనిచేస్తున్న ఓ తాత్కాలిక ఉద్యోగి సోషల్ మీడియాలో పోస్టుచేయడంతో తాజాగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోప్రముఖ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ రెడ్డిట్ పోస్టుప్రకారం ఓ మ్యూజిక్ కంపెనీ సిఇఒ బాల్డ్విన్ అక్టోబరు 13న తన ఉద్యోగులతో మీటింగ్‌పెట్టాడు. దీనిపై కంపెనీలోని మొత్తం 110 మంది ఉద్యోగులకు సమాచారం ఇచ్చాడు. అయితే మీటింగ్‌కు కేవలం 11 మంది మాత్రమే రావడంతో ఆగ్రహానికిగురైన బాల్డ్విన్ మీటింగ్‌కు రానివాళ్లందరినీ ఉద్యోగంలోనుంచి తీసేసాడు. ఉద్యోగులకు ఒక సందేశం ఇస్తూ ఈరోజు ఉదయం మీటింగ్‌కు రానివారిని ఉద్యోగంలోనుంచి తీసేస్తున్నానంటూ అధికారికంగా ప్రకటించాడు. మీటింగ్‌కు రాని 99 మంది ఉద్యోగులు వెంటనే తమ దగ్గర ఉన్న కంపెనీ వస్తువులను అప్పగించి అన్ని అకౌంట్లనుంచి లాగౌట్ కావాలనిచ ఎప్పాడు ఆ తర్వాత క్షణం కూడా ఆఫీసులో ఉండకూడదని వారంతా బయటకు వెళ్లిపోవాలని ఆదేశించాడు. సిఇఒ బాల్డ్విన్ పెట్టిన ఈ సందేశం ఓ తాత్కాలిక ఉద్యోగి స్క్రీన్‌షాట్ తీసి రెడ్డిట్‌లో పోస్టుసాడు. ఈ పోస్టకాస్తా వైరల్ కావడంతో సదరు కంపెనీ బాస్‌తీరు అమెరికాలో తీవ్ర విమర్శల పాలయింది.

# బిజెపి ఎంపి విందులో గందరగోళం..

## మటన్ వార్ అంటూ విమర్శించిన సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్

**లక్నో, నవంబరు 18:** ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఇటీవల బిజెపి ఎంపి ఇచ్చిన విందులో గందరగోళపరిస్థితులు చోటుచేసుకున్నాయి. మటన్ కూరలో ముక్కలు లేవని అతిథులు అసహనం వ్యక్తం చేయడమే అందుకు కారణమైంది. ఇది కాస్త రాజకీయంగా విమర్శలకు దారితీసింది. వివిధ రకాల యుద్ధాలను చూశానని, కానీ ఈ మటన్ యుద్ధం మాత్రం చరిత్రలో నిలిచిపోతుందని సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్ ఎద్దేవా చేశారు. మీర్జాపూర్ లోని తన ఆఫీస్‌లో బిజెపి ఎంపి వినోద్‌కుమార్ బింద్ ఇటీవల విందు ఇచ్చారు. మటన్ కూరలో ముక్కలు లేవని అతిథులు అసహనం వ్యక్తం చేయడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొందరైతే ఏకంగా వడ్డించేవారిపై చేయి కూడా చేసుకున్నారు. తర్వాత కొందరు బిజెపి నేతలు జోక్యంతో ఆ గొడవ సద్దుమణిగింది. దీనిపై ఎంపి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కానీ వినోద్ కుమార్ కార్యాలయానికి చెందిన వ్యక్తి ఒకరు మాట్లాడుతూ ఇదంతా మద్యం తాగిన కొందరు వ్యక్తులు చేసిన హంగామా అని అన్నారు. అయితే ఈ వ్యవహారం వెలుగులోకి



రావడంతో అఖిలేష్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. మీ నియోజకవర్గంలో ఎన్నో ఘటనలు వెలుగుచూశాయి. కానీ మటన్ వార్ కూడా జరిగిందని నాకు తెలియనేలేదు. నేను ఎన్నో యుద్ధాలను చూశానుకానీ ఈ యుద్ధం మాత్రం చరిత్రలో నిలిచిపోతుంది అని సెటైర్లు వేశారు. వినోద్‌కుమార్ ఎమ్మెల్యేగా రాజీనామా చేసి, సార్వత్రిక ఎన్నికల్లో ఎంపిగా విజయం సాధించడంతో మీర్జాపూర్‌లోని మజావాన్ అసెంబ్లీస్థానం ఖాళీ అయింది. దాంతో నవంబర్ 20న అక్కడ ఉప ఎన్నిక జరగనుంది. ఆ స్థానంలో విజయం కోసం సమాజ్‌వాది పార్టీ, బిజెపి మధ్య పోటీ నెలకొంది.

# అదానీ కోసమే మోడీ ఏక్‌హైతో సేఫ్‌హై..

## రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ప్రధాని నరేంద్రమోడీ ఏక్‌హైతో సేఫ్‌హై నినాదం కేవలం ఆయన వ్యాపారమిత్రుల కోసమేనని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ విమర్శలతో ధ్వజమెత్తారు. మహారాష్ట్రప్రయోజనాలకంటే ఆయన మిత్రుడు బిజినెస్ టైకూన్‌గౌతమ్ ఆదాని ప్రయోజనాలే ఆయనకు ముఖ్యమని అన్నారు. ఈనెల 20వ తేదీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎ న్నికల నేపథ్యంలో సోమవారం మీడియాతో మాట్లాడిన రాహుల్ తన వాదనకు బలం చేకూర్చే రెండు పోస్టర్లను ప్రదర్శించారు. మొదటి ఫోటోలో ప్రధానిమోడీ ఆదాని ఉన్నారు. దానిపై ఏక్‌హైతో సేఫ్ హై అనే క్యాప్షన్ ఉంది. ఒకరితో ఒకరు కలిసి ఉన్నంతవరకూ వారిద్దరూ సేఫ్‌గా ఉంటారని రాహుల్ ఈఫోటోపై వ్యాఖ్యలు చేసారు. రెండో ఫోటోలో ఆదాని గ్రూప్ వివాదాస్పద ధారావి రీడవలెప్‌మెంట్ ప్రాజెక్టుకు సంబంధించింది. సురక్షితంగా ఉండటం అంటే




ముంబై సంపదకు సంబంధించిన విషయమని బిజెపి సారథ్యంలోని ప్రభుత్వం మద్దతుతో ఆ సంపదను ఆదాని టార్గెట్ చేసుకున్నారని ఆరోపించారు. రాజకీయ యంత్రాంగం యావత్తు ధారావి రీడవలెప్‌మెంట్ ప్రాజెక్టుకు అసంబద్ధమైన రీతిలో ఒక వ్యక్తికే ప్రయోజనంచేకూర్చి పెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నమని టెండర్ల విధానంతో తాము ఏకీభవించడంలేదని దేశంలోని అన్ని నౌకాశ్రయాలు విమానాశ్రయలు దేశసంపద ఒకే వ్యక్తికి కట్టబడెతున్నారని రాహుల్ విమర్శించారు. ఎంవిఎ కూటమి అధికారంలోకి రాగానే ధారావి ప్రాజెక్టు టెండర్‌ను రద్దుచేస్తామని థాకరే చేసిన హామీకి కట్టుబడి ఉంటామన్నారు.

# మా తప్పులను కొందరు ఉపయోగించుకున్నారు

## కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

**ఒట్టావో, నవంబరు 18:** కెనడా వలసల నియంత్రణ విధానంలో సహేతుకతను ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో వెల్లడించారు. ఈ మేరకు 7 నిమిషాల విడియోను విడుదల చేశారు. కొందరు దుర్మార్గులు వ్యవస్థలోని లోపాలను వాడుకొని ప్రజలను దోచుకుంటున్నారని ట్రూడక్ష ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అమాయ కులైన వలసదారులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని, డిప్లొమాలు పూర్తి చేయిస్తామని, పౌరసత్వం తేలిగ్గా లభిస్తుందని ఆశలు చూపి మోసం చేస్తున్నార న్నారు. ఈ సమస్యలు పరిష్కరిం చడానికే సరికొత్త పాలసీని తీసుకొచ్చామన్నారు. దీనిలో భాగంగా రానున్న మూడేళ్లలో తాత్కాలిక, శాశ్వత నివాసాల కోసం వచ్చే వారి సంఖ్యను గణనీయంగా తగ్గిస్తామని చెప్పారు. కొవిడ్ తర్వాత ఉద్యోగుల కొరతను తగ్గించేందుకు వలస విధానంలో చేసిన మార్పులను ఫేక్ కాలేజీలు, భారీ కార్పొరేషన్లు తమ లాభాల కోసం దానిని దుర్వినియోగం చేశా యన్నారు. 'ఇక తాత్కాలిక ఉద్యోగులు కూడా మా శ్రామికశక్తిలో భాగమయ్యారు. దీంతో మేము ఇమ్మిగ్రేషన్‌ను ప్లాన్ చేసేవేళ వారిని చేర్చకపోవడం తప్పుతుంది. డిమాండ్ ఆధారం గానే మా వలస విధానం ఉంటుంది. ప్రస్తుత మౌలిక వసతులను దృష్టిలో పెట్టుకుని దీనిని సమతౌల్యంగా ఉండేట్లు చూసుకోవాలి. చాలా సంస్థలు, పరిశ్రమలు వలస కార్మికులను ఆహ్వానిస్తున్నాయి. కానీ, ఇక్కడి హౌసింగ్, ఆరోగ్య సౌకర్యాలు, సోషల్ సర్వీస్ అంతే వేగంగా విస్తరించడం లేదు. వలస



విధానంలో తాజా మార్పులతో ఇక్కడి కమ్యూనిటీలు లక్షలకొద్దీ ఇళ్లు నిర్మించి సిద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది' అని ట్రూడో వివరించారు.

# అత్యధికంగా అణ్వస్త్రాలను సిద్ధం చేయండి

## ఉత్తర కొరియా నియంత కిమ్ ఆదేశాలు

**ప్యాంగ్యాన్, నవంబరు 18:** అపరిమిత సంఖ్యలో అణ్వాయుధాలను తయారుచేయాలని ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మళ్లీ తన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమెరికాను అడ్డుకునేందుకు ఈ వ్యూహాన్ని అనుసరించాలని సూచించినట్లు తెలుస్తోంది. అమెరికాలో ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి కిమ్ మరింత దూకుడు పెంచారు. ఇటీవల తన అధికారులతో ఉత్తరకొరియా అధినేత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ కొరియాతో కలిసి అమెరికా అణ్వస్త్ర వ్యూహాలకు పదును పెట్టాడాన్ని ఖండించారు. జపాన్‌తో కలిసి ఆసినా నాటో ఏర్పాటు చేయాలన్న ఆలోచనలను ఆయన తప్పుపట్టారు.



మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో కీవ్‌కు వాషింగ్టన్ సహకరించాన్ని ఆయన విమర్శించారు. మాస్కోపై ఉక్రెయిన్‌ను పశ్చిమదేశాలు పావుగా వాడుకొంటున్నాయన్నారు. అమెరికా సైన్యం తన పలుకుబడిని పెంచుకోవడానికి ఈ యుద్ధాన్ని ఆయుధంగా మలుచుకొందని ఆరోపించారు. ఇటీవల కాలంలో కిమ్-పుతిన్ బంధం బలపడింది. సరికొత్త ప్రచ్ఛన్న యుద్ధానికి తెరతీసేలా ఈ యుద్ధంలో ఇరుదేశాల సేనలు ఉక్రెయిన్‌పై పోరాడుతున్నాయి. కాకపోతే రష్యాకు సహకారంపై ప్రత్యక్షంగా ఇప్పటివరకు కిమ్‌జోంగ్ ఉన్ బహిరంగంగా అంగీకరించలేదు. మరోవైపు దక్షిణ కొరియా, అమెరికాపై దాడి చేయడానికి అవసరమైన శక్తి సామర్థ్యాలను కిమ్ సేనలు వేగంగా పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాలు, ఖండాంతర క్షిపణులను వేగంగా తయారుచేస్తోంది. కిమ్ సాయానికి ప్రతిగా రష్యాకు చెందిన నిపుణులు ఉత్తర కొరియా అణ్వాయుధాల అభివృద్ధి, క్షిపణుల తయారీలో సాయం చేస్తున్నారని ఇటీవల అమెరికా ఎన్ఎస్ఎ జాక్‌సులీవాన్ వ్యాఖ్యానించారు. అంతేకాదు ఉత్తర కొరియా త్వరలోనే న్యూక్లియర్ పరీక్ష నిర్వహించవచ్చని దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సంస్థలు రెండు వారాల క్రితం నివేదికలు ఇచ్చాయి. దీనికి తగ్గట్లే తాజాగా కిమ్ ప్రకటన వెలువడంతో కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు మరింత రాజేసినట్టయింది.

vsp vaarttha edition 19.11.2024_vsp vaarttha edition 19.11.2024.qxd 11/18/2024 10:28 PM Page 1



## మద్యం (మాధవ) ధార - నువ్వే దిక్కు హర హర



మాధవదార, నవంబర్, 18, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలో 50వ వార్డు సాక్షతు మాధవస్వామి ఇలాకా గా ప్రజలు విశ్వసిస్తూ ఉంటారు.అటువంటి మాధవస్వామి ఇలాకాలో ప్రజలకు సరైన నాయకుడే కరువయ్యారని,50వ వార్డులో సమస్యలు తీర్చేందుకు ప్రజా ప్రతినిధి కావాలి అని మాధవధార గ్రామస్తులు ఎండా మాధవస్వామి కొరారు.మాధవధార,మురళి నగర్ ప్రాంతాల్లో ఇటివల వైన్ షాప్ లు,బార్ లు ఇష్టానుసారంగా పెరిగిపోయి ప్రజలకు ఎటువంటి సంస్కృతి దగ్గర అవుతుందో తెలియడం లేదు అని మాధవదార గ్రామస్తులు ఎండా మాధవస్వామి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ఇటీవల మాధవధార బస్ స్టాప్ వద్ద "ఎస్ వి ఆర్" వైన్స్ పేరుతో దేవాలయాలు,పాఠశాలకు అత్యంత సమీపంలో,నివాస గృహాల మధ్య మద్యం షాపులు తెరవడం గ్రామస్థులకు ఆందోళన చెందుతున్నారని అన్నారు.ప్రతిరోజూ పిల్లలు స్కూల్ కు వెళ్తున్న మార్గంలో మద్యం షాపులు ఉండడం వలన ఆడపిల్లల తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నారు.కార్తీక మాసంలో గుడికి ఆ మార్గంలో వెళ్ళాలి అంటే మహిళలూ బెంబేలు చెందుతున్నారని ఎండా మాధవస్వామి వాపోయారు.వృద్దులు అటువైపు హాస్పిటల్ కు వెళ్ళ లేక ఇంటికే పరిమితం అవుతున్నారు.విచ్చలవిడిగా మద్యం అమ్మడం వల్ల యువత మత్తులో పడి చిత్తు అవుతారు అని తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నారు. మద్యం మత్తులో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతాయి అనే భయం ప్రజల్లో నెలకుంటుంది. ప్రభుత్వ మద్యం విధానాన్ని అనుసరించి చట్ట భద్దంగా వైన్ షాప్ లు, బార్ లు ఏర్పాటు చేస్తున్న,ప్రజల మనోభావాలను గౌరవించి, మద్యం మత్తులో జరగబోయే అరాచకాలు,అసాంఘిక కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకొని,పాఠశాలలు, దేవాలయాలు,నివాస గృహాలు మధ్య మద్యం షాపులు,బార్ లు ఏర్పాటు చెయ్యడం వల్ల ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యామ్నాయ ప్రాంతాలకు తరలిస్తే కనీసం ప్రజలకు ఊరట లభిస్తుందని,అటువంటి నాయకులు ముందు రావాలని,ప్రముఖ పర్యాటక ప్రాంతం అయిన మాధవధార ప్రాంతంలో ఇంకా ముందు ముందు ఎన్ని వైపరీత్యాలు చూడాలో అని మాధవధార గ్రామస్తులు ఎండా మాధవ స్వామి అన్నారు.

## సెంటు స్థలం ఇళ్ల నిర్మాణాలపై డ్రోన్‌లతో తనిఖీ

### ప్రయోగాత్మకంగా గిడిజాల కాలనీలో పరిశీలన - దాని ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు



ఆనందపురం, నవంబర్, 18, ప్రభాతవార్త

గత ప్రభుత్వం హయామంలో నిరుపేదలందరికీ ఇళ్ళు పేరుతో సెంటు స్థలం పరిమాణంలో చేపట్టిన జగనన్న కాలనీ పై నిశితంగా పరిశీలన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మాన్యువల్ గా తనిఖీలు చేయడం వలన కాలయాపన జరుగుతోందని భావించిన ప్రభుత్వం డ్రోన్లతో సర్వే చేయించి తక్కువ సమయంలోనే పూర్తి వివరాలను సేకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆనందపురం మండలంలోని గిరిజాలలో ఇటీవల ప్రయోగాత్మకంగా డ్రోన్ ద్వారా తనిఖీలు చేసి లభ్యమైన సమాచారంతో రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులు నివేదికను అందజేశారు. ఈ తనిఖీలో ఖచ్చితమైన వాస్తవ ఫలితాలు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా భారీగా చేపట్టిన జగనన్న కాలనీ లేఔట్ లో ఇదేవిధంగా తనిఖీలు చేయించి తదుపరి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. లబ్ధిదారులకు సెంటు స్తలం, కాలనీ ఇల్లు మంజూరు చేసిన అప్పటి ప్రభుత్వం మూడవ ఎంపిక కింద కాంట్రాక్టర్ల ద్వారా కాలనీ ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఒక్కొక్క ఇంటికి రూ.2.15లక్షలను కేటాయించింది. ఆనందపురం మండలంలోని గిడిజాలలో 50 ఎకరాలలో రెండు వేల గృహాలు, తంగుడిబిల్లిలో ఏకంగా 519.70 ఎకరాలలో 12,250 గృహాలను సెంటు స్థలంలో నిర్మించడానికి 2022 సెప్టెంబర్ లో శంకుస్థాపన చేశారు. ఆ మేరకు పనులను కాంట్రాక్టర్లకు అప్పగించడంతో వారు ఎక్కడి కక్కడే యంత్రాలను, సామగ్రిని సమకూర్చుకొని పనులు ప్రారంభించారు. అయితే లబ్ధిదారులు ప్రమేయం లేకుండా పనులు తూ తూ మంత్రంగా సాగడంతో మొదట నుంచి వాటి నాణ్యత పై విమర్శలు వెల్లి వెత్తాయి. కాలనీ ఇల్లు కొండ ప్రాంతాలలో నిర్మించడం వలన తుఫానులు సంభవించినప్పుడు చాలా ఇళ్ళు పునాదులు కోతకు గురయ్యాయి. దీంతో కాలనీ పనులు అస్తవ్యస్తంగా మారాయి. పలు ఇళ్ళు పునాదులకే పరిమిత మయ్యాయి. లబ్ధిదారులు ఒక్కరూ కనిపించకపోయినా కాంట్రాక్టర్లు తమ పని తాము చేసుకుపోయారు. కాగా ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాంట్రాక్టర్లు ఎక్కడ పనులు అక్కడే విడిచిపెట్టి వెళ్లిపోయారు. ఏర్పాటు చేసుకున్న యంత్రాలు, సమకూర్చుకున్న సామగ్రి గుట్టలుగా పేరుకుపోయి ఉన్నాయి. వందల ఎకరాలలో నిర్మించ తలపెట్టిన కాలనీ ఇళ్ల కు కోట్లాది రూపాయలు వ్యయం చేసినా ఇంతవరకూ వినియోగంలోకి రాలేదు. దీంతో వాటిని పరిశీలించడానికి ప్రభుత్వం డ్రోన్ లను రంగంలోకి దించింది. వాటి ద్వారా స్థలం విస్తీర్ణం, ఇంటి ఎత్తు, స్లాబ్ పరిమాణం, ఏర్పాటు చేసిన రోడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాల వంటి అంశాలను సేకరిస్తారు. గిడిజాల కాలనీలో ప్రయోగాత్మకంగా చేపట్టిన తనిఖీల్లో ఇళ్ల నిర్మాణాలలో అవకతవకలు జరిగినట్టు బయటపడటంతో ఆ మేరకు ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు అధికారుల ద్వారా తెలిసింది. పెద్దగా ఏర్పాటు చేసిన కాలనీలలో తనిఖీలు చేయించి అసంపూర్తిగా ఉండిపోయిన కాలనీ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వడానికి నిర్ణయించినట్టు తెలుస్తోంది. ముందుకు రాకపోతే వారిపై కూడా చర్యలకు ఉపక్రమించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆమేరకు అంతవరకు వారు పొందిన బిల్లులను వసూలు చేసి పనులను వేరే వారికి అప్పగించడానికి కూటం ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. దీంతో మూలచేరిన పథకానికి పునర్జీవం కలగడమే కాకుండా పేదల కల నెరవేరే అవకాశం కనిపిస్తోంది.





## భీమిలి క్రాస్ రోడ్ వద్ద వాహనాల విస్తృత తనిఖీలు



ఆనందపురం, నవంబర్, 18, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని భీమిలి క్రాస్ రోడ్ వద్ద సోమవారం ఆర్టీవో అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రోడ్డు రవాణా శాఖ అధికారులు సుమన్, దుర్గాప్రసాద్, ట్రాఫిక్ అధికారి జోగారావులు తనిఖీలను చేపట్టారు. హెల్మెట్ల ధరించని ద్విచక్ర వాహనదారులపై, సీట్ బెల్ట్ ధరించని వారిపై కేసులు నమోదు చేశారు. అనుమానస్పద వాహనాలను తనిఖీ చేసి సీజ్ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల సీబుక్కులు లేకుండా ప్రయాణాలు సాగిస్తే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రోడ్డు రవాణా శాఖ అధికారులు తెలిపారు.

### విద్యార్థుల అపార్ కార్డుల నమోదు కష్టాలపై అధికారులు

## ప్రత్యేక దృష్టి సారించండి..

### ఏపి ఎస్సిపిసిఆర్ సభ్యులు సీతారాం

జగదాంబ, నవంబర్, 18, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒన్ నేషన్ - ఒన్ నేషన్ నినాదంతో దేశ వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆటోమేటెక్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్)పేరిట జారీ చేస్తున్న కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయ లోపం,ఆలస్యం తదితర కారణంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని,వాటి పరిష్కారానికి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపి ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం సూచించారు. సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డుల్లో విద్యార్థులు,వారి తల్లిదండ్రుల పేర్లు తప్పులు,స్కూల్ రికార్డులలో జన్మ దిన తేదీల మార్పులు,చిన్నపాటి అక్షర దోషాలు,గ్రామ,నగర పంచాయితీలు,పురపాలక సంఘాలు,నగర పాలక,మహా నగరపాలక సంస్థల్లో నమోదై ఉన్న జనన ధ్రువీకరణ పత్రాలలో విద్యార్థుల పూర్తి పేర్లు నమోదు కాకపోవడం,చిన్న,చిన్న అక్షర తప్పులు,తదితర సమస్యలు, సరిచేసేందుకు విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టు ఆయా జిల్లాల్లో ఆధార్ కేంద్రాలు అందుబాటులోకి లేక పోవడం వల్ల విద్యార్థులు,తల్లిదండ్రుల తీవ్ర అవస్థలు పడుతున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు నిత్యం ఫిర్యాదులు అందుతున్న దృష్ట్యా విశాఖ జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లాల విద్యాశాఖాధికారులు,ఇంటర్మీడియట్ ఆర్ఐఒ లు,మున్సిపల్ కమిషనర్లు,ఆధార్ సంభంధిత అధికారులకు తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారధ్యంలో వివిధ ఆదేశాలు జారీ చేసినట్టు సీతారాం తెలిపారు.

## మంచి సినిమాలను ప్రోత్సహించాలి



జగదాంబ, నవంబర్, 18, ప్రభాతవార్త

జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం విశాఖ పౌర గ్రంధాలయం హాలులో 35.చిన్న కథ కాదు తెలుగు సినిమా ప్రదర్శన మరియు చిత్ర దర్శకులు ఈమని నంద కిషోర్ మరియు సినిమా లో నటించిన బాల నటుడు అరుణ్ దేవ్ తో ముఖా ముఖి కార్య క్రమాన్ని నిర్వహించ్చారు బాలలు చదువులో ఎదుర్కొనే సమస్యలు .మానవాసంబంధాలు ఇ తి వృత్తంగా రూపొంది పలు అవార్డు లు పొంది 2024 గోవా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్.లో ప్రదర్శన కు ఎంపిక అయంది దర్శకులు నందకిషోర్ మాటలాడుతూ మంచి.సినిమాలను ఆధారించ్చా లని తక్కువ బడ్జెట్ తో రూపొం ది పలు అవార్డు లు పొందింద ని విశాఖ లో నే తను చదువు కు న్నానని ఆ విదంగా విశాఖ తో అనుబంధం ఉం ద ని అన్నారు .ఇటువంటి చిత్రాలు రావాలంటే ప్రభుత్వ సహకారం అవసరమని అన్నారు.తను తీయబోయే చిత్రాల్లో విశాఖ వాసులకు అవకాశంభిస్తానని అన్నారు. ఈసందర్బంగా దర్శకుడిని... బాల నటుడిని సన్మానించారు.తరువాత సబికుల ప్రశ్న లకు సమాధానం ఇచ్చారు.సమావేశానికి ఎ.కాశీ విశ్వస్వర రావు.అధ్యక్షత వహించ్చారు.సభ లో ఉపాధ్యక్షులు ఉషా రాణి.ఎగ్జిక్యూటివ్ కారదర్శి బి చిన్నారావు...హుస్సన్ .చాట్

## విద్యార్థులకు వివిధ రకాల పోటీలు



ఆనందపురం, నవంబర్, 18, ప్రభాతవార్త

ఆనందపురం శాఖా గ్రంథాలయంలో సోమవారం వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. చిత్రాలేఖనం, కథలు చెప్పడం, కథలు రాయడం, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. ఆ పోటీలకు న్యాయ నిర్ణేతగా ఉపాధ్యాయురాలు జయలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బి వి ఎస్ అప్పారావు పాల్గొన్నారు.

### మాజీ మంత్రులపై చర్యలు తీసుకోవాలని

## విల్లూరి ఫిర్యాదు



జగదాంబ, నవంబర్, 18, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లను వైసీపీ పాలనలో అప్పటి మంత్రులు అంబటి రాంబాబు, కొడాలి నాని , రోజా లు సంస్కార హీనంగా పత్రికల్లో రాయలేని విధంగా బూతులతో దుర్భాషలాడారని తెలుగుదేశం విశాఖపట్నం పార్లమెంటు ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ విల్లూరి తిరుమల దేవి మండి పడ్డారు. ఈ మేరకు సోమవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, కొడాలి నాని, రోజా లపై ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ వైసీపీ పాలనలో పోలీసులకు ఫిర్యాదు చేస్తే తీసుకోలేదన్నారు. అసభ్య పదజాలంతో సభ్యసమాజం తలదించుకునేలా ప్రవర్తించి మంత్రి పదవులకే కళంకం తెచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసభ్య పదజాలంతో రెచ్చిపోయిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు,కొడాలి నాని,రోజా పాటు సోషల్ మీడియాలో విచ్చల విడిగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై పోస్టులు పెట్టి వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వైసీపీ నాయకులు,కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపాలని చక్రవర్తి డిమాండు చేశారు.గత ఐదేళ్లలో సైకో పాలనలో సర్వనాశనమైన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతోందని, ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల పెట్టుబడితో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 33 వ వార్డు బూత్ ప్రెసిడెంట్లు పొట్లూరు మీనాక్షి ఎల్ కనకదుర్గ పాల్గొన్నారు

## 20 మెగా మ్యూజికల్ నైట్

### పోస్టర్ ఆవిష్కరించిన మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



జగదాంబ, నవంబర్, 18, ప్రభాతవార్త

ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20 న ముగ్గురు గాయనీ మణులతో వేణు గానమ్ము వినిపించెనే శీర్షిక న సినీ సంగీత విభావరి కి సంబంధించిన వాల్ పోస్టర్ ను విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆవిష్కరించారు. సోమవారం ఉదయం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోని మేయర్ చాంబర్ లో ఏర్పాటైన కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఈనెల 20 న సాయంత్రం 4 గంటల నుండి అక్కయ్య పాలెం దాలి రాజు సూపర్ మార్కెట్ పక్కన ఉన్న స్వరాలయ స్టూడియో లో నిర్వహించనున్న వేణు గానమ్ము వినిపించెనే శీర్షికన సినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయనీమణులు కోమలీ ప్రసాద్, సుజాత కంఠ, ఎం. మాధురి లతో కలిసి రమేష్ పట్నాయక్, వికె రాజు, మనోహర్, దేవరాజ్, సత్య, విశ్వ ప్రసాద్ పలు చిత్ర గీతాలు ఆలపించునున్నారన్నారు. సెంచూరియన్ చాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు బొమ్మిడి సత్యనారాయణ, గాయకులు కోమలి ప్రసాద్, విశ్వ ప్రసాద్, సుజాత కంఠ పాల్గొన్నారు.

## జడ్పీ సీఈవో ఆనందపురం ఎంపీడీవో కార్యాలయం సందర్శన



ఆనందపురం, నవంబర్, 18, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ సీఈఓ రాజ్ కుమార్ సోమవారం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఎంపీడీవో జానకి ఇతర సిబ్బందితో సమావేశమయ్యారు. మండలంలో అమలు జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులు, ప్రభుత్వం చేపడుతున్న సర్వేలు గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విరివిగా చేపట్టి, మంచినీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

### హరిహర పుత్ర శబరి పీఠం ఆధ్వర్యంలో

## వైభవంగా అయ్యప్ప స్వామి అంబలం పడిపూజ



గాజువాక, నవంబర్, 18, ప్రభాతవార్త

గాజువాక బీసీ రోడ్ లోని భద్రావతి భావనా రుషి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అంబలం పడిపూజ వైభవంగా జరిగింది. అయ్యప్ప భక్తి గీతాలు, నామస్మరణతో ఆలయమంతా మారు మ్రోగింది. హరిహర పుత్ర శబరిపీఠం ఆధ్వర్యంలో ప్రతి ఏటా మాదిరి అంబలం పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏడాది నవంబర్ 16న శబరిమలై లోని అయ్యప్ప స్వామి గుడిలో పడి వెలిగిస్తారు. అప్పటినుండి ప్రతిరోజు అయ్యప్పలు వారి వారి పీఠాలలో పడి పూజలు చేస్తారు. గురుస్వాములు రవి, శ్రీరాములు, శ్రీను, నాయుడు, చిరంజీవి నేతృత్వంలో అంబలం పడిపూజ వైభవంగా జరిగింది. పీఠం సభ్యులు శ్రీను, రవి,కుమార్, గిరి, లోహిత్, బాలు, సంతోష్, తేజ ఆనంద్ అధిక సంఖ్యలో కన్నెస్వాములు, అయ్యప్పలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణమంతా శరణు ఘోషతో దద్దరిల్లింది. దీపాల వెలుగులలో ఆలయం కాంతులీనింది.

## కృష్ణమహంతి చెరువు ఘాట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



గాజువాక, నవంబర్, 18, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డ్ నాతయ్యపాలేం గ్రామం కృష్ణమహంతి చెరువు అభివృద్ధికి, ఘాట్ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన విరాళ దాతలకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేసి భూమి పూజ శంకుస్థాపన చేసారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి జీవీఎంసీ 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసారు. అభివృద్ధి సంక్షేమం తెదేపా తోనే సాధ్యం అని అన్నారు. ఘాట్ రోడ్డు నిర్మాణం వలన స్థానికులకు ఏంతో ఉపయోగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు,యువత తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి పిల్లలకు పౌష్టికాహార కిట్లు పంపిణీ




గాజువాక, నవంబర్, 18, ప్రభాతవార్త

గాజువాక శ్రీనగర్ డిజైర్ సొసైటీ హాస్టల్ లో హెచ్.ఐవి బాధిత పిల్లలకు సోమవారం బొత్స ఉమ చారిటబుల్ ట్రస్ట్ అధినేత బొత్స దిలీప్ సౌజన్యంతో పౌష్టికాహార కిట్లను ముఖ్య అతిధిగా పాల్గొన్న గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి వరసింగరావు బొత్స దామోదర్ చేతులమీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ తన తల్లి బొత్స ఉమ జ్ఞాపకార్థం ప్రతి నెల పేద విధ్యార్దులకు,దివ్యాంగులకు,నిరాదార పిల్లలకు తనవంతు సహాయం చేస్తున్నానని అన్నారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ హెచ్.ఐవి బాధిత పిల్లలు ఎక్కువ మోతాదులో మందులు వేసుకుంటారు కాబట్టి బలమైన పౌష్టికాహారం తీసుకోవలసిన తరుణంలో బొత్స ఉమా ట్రస్ట్ తరపున దిలీప్ వంటి వారు ముందుకు వచ్చి అందించినందుకు వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పి నాగేశ్వరావు,రంగనాయకులు డిజైర్ సొసైటీ మేనేజర్ లక్ష్మణ్,రజని తదితరులు పాల్గొన్నారు.



వివరాలు 8లో..

బతికున్నా చంపేశారు..



వివరాలు 8లో..

21వ తేదీలోపు మత్స్యకార భరోసా అందజేయాలి




విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

26

వార్త

మంగళవారం 19 నవంబర్ 2024




# గ్రామాల్లో గుడుంబా జోరు..



- పుట్టా గొడుగులా పుట్టుకొస్తున్న అమ్మకం దారులు..
- ఆదాయమే ద్యేయంగా అమ్మకాలు..
- రవాణాలో పట్టుబడుతున్న ఆగని అమ్మకాలు...
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు..
- రోడ్డున పడుతున్న కుటుంబాలు...

ఎటపాక, నవంబర్, 18, ప్రభాతవార్త

గ్రామాల్లో నాటు సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నాటు సారా అమ్మకాలు జోరుగా నడుస్తున్నాయి. గ్రామాల్లో మూడు పువ్వులు ఆరు కాయలుగా దర్జాగా వర్ధిల్లుతుంది. దాడులు జరిగిన ఆగని గుడుంబా అమ్మకాల జోరు.గుడుంబా తయారీ కేంద్రాల నుండి వివిధ రకాలుగా మారుమూల గ్రామాలకు అర్థరాత్రి సమయంలో లో అలాగే పగటి పుటి అమ్మకం దారులకు సరఫరా చేస్తున్నారు. అమ్మకాలు జరపడం లేదు అంటూనే జోరుగా సరఫరా చేస్తున్నారు తయారీదారులు. లేదు అని షాప్ నిర్వాహకులు దాడులు జరిగిన కేసులు పెట్టిన ఎందుకు విచ్చల విడిగా వ్యాపారం సాగిస్తున్నారు అన్నది ప్రశ్నగా మిగిలిపోయింది. విమర్శిస్తున్నారు.ఈ అక్రమ వ్యాపారం వల్లన మందు బాబులు మద్యానికి బానిసలు గా మారి వారి జీవితాలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అధికారులు ముడుపులు మత్తులో ఉన్నారా అన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు నాటు సారా అమ్మకాలు పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# 16 అంతస్థులతో.. జిసిసీ కొత్త కార్యాలయం

## అన్ని నగరాల్లో అరకు కాఫీ
## జీసిసీ కొత్త ఛైర్మన్ శ్రావణ్‌కుమార్

విశాఖపట్నం, పాడేరు నవంబర్, 18, ప్రభాతవార్త



గిరిజన రైతులు సంక్షేమమే ద్యేయంగా పని చేస్తాం అని గిరిజన సహకార సంస్థ (జీ సి సీ) చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఆయన ఈస్ట్ పాయింట్ కాలనీ లో గల జీ సీ సి కార్యాలయంలో సోమవారం చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు ఈ పదవి ఇచ్చిన తండ్రి నారా చంద్రబాబునాయుడు కి ధన్య వాదాలు తెలిపారు. గిరిజనులకు దక్కిన గౌరవం. అనివార్య కారణాల వల్ల మంత్రి రాలేకపోయారు. విశాఖ మన్యం అభివృద్ధికి జీ సీ సి తోడ్పాటు అందిస్తుంది అన్నారు. నిజాయితీ, నిబద్ధతతో కట్టు బడి వున్నాం. సిఎం విజన్ అరకు కాఫీ ప్రపంచ దేశాలకు విస్తరణ. గిరిజన రైతులకు దళారులు లేకుండా వారు సంక్షేమం కోసం కృషి చేస్తాం. గిరిజనుల విద్య లో కూడా కృషి చేస్తాం అన్నారు. పాత వాహనాలను మరమత్తులు, కొత్తవి కొనుగోలు, ఉద్యోగ కల్పన . పంట నష్టం లేకుండా చూస్తాం. సీతమ్మ పేట, కొమరాడ ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తాం. 22 సెక్యూరిటీ గార్డులకు పెండింగ్ వేతనాలు క్లియర్ చేస్తాం అని స్పష్టం చేశారు. ప్రస్తుత జీ సీ సీ ఆఫీసు స్థానంలో 16 అంతస్తులతో కొత్త భవనం నిర్మిస్తాం అన్నారు. అరకు కాఫీ అందరి అభిమానం పొందింది. దేశంలోని అన్ని ప్రముఖ నగరాల్లో అరకు కాఫీ లభించేలా చూస్తాం అన్నారు. గోడౌన్లు వర్షాలకు కారి పోతున్నాయి అని ప్రశ్నించగా, మరమ్మతులు చేయిస్తాం అన్నారు. టీటీడీ కి జీ సీ సి సరకులు సరఫరా కొనసాగిస్తామన్నారు. రేషన్ వాహనాలు ద్వారా జీ సీ సీ ఉత్పత్తులు విక్రయించే విషయం గురించి పౌర సరఫరాల శాఖ మంత్రితో చర్చిస్తాం అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సంస్థ ఎం.డి. కల్పన కుమారీ మాట్లాడుతూ, లిక్విడ్ కాఫీ కూడా అందిస్తాం. ఐటీ రాయితీ కోసం ప్రయత్నాలు చేస్తున్నాం అని తెలిపారు. వెబ్ సైట్ అప్గ్రేడ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జడ్పీ మాజీ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ, జీ సి సి వైస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారీ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# జిసిసి నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, నవంబర్, 18, ప్రభాతవార్త

గిరిజన సహకార సంస్థ జి సి సి నూతన చైర్మన్ గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భాధ్యతలు స్వీకరించారు. జిసిసి నూతన చైర్మన్ విశాఖ జి సి సి ప్రధాన కార్యాలయంలో అట్టహాసంగా చైర్మన్ గా కిడారి శ్రావణ్ కుమార్ భాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అరకు,పాడేరు నియోజక వర్గాల నుంచి టిడిపి నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై నూతన చైర్మన్ కు పులాబొక్లను,శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అలాగే చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన కిడారి శ్రావణ్ కుమార్ కు పాడేరు,చింతపల్లి జి సి సి డి ఏం లు,బ్రాంచ్ మేనేజర్లు పూల బొకెలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్వతీ పరమేశ్వరుల సేవలో
# నిత్య ధైవారిదికుడు

విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త



తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాల - 18-11-2024 - సోమ వారం పవిత్ర కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా అవంతి ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో వేద పండితులు మంత్రోచ్చారణ మద్య నియోజకవర్గం లో అందరూ సుఖసం తోషాలుతో సుభిక్షంగా ఉండాలని పార్వతి పరమేశ్వరుల పూజా లింగాష్ట అబిషేక కార్యక్రమం మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారి భక్తి శ్రద్ధలతో నిర్వహించి పార్వతి పరమేశ్వరుల మెండైన ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది

## ఎలమంచిలి సమస్యలు
# అసెంబ్లీ దృష్టికి..

**వైసీపీ పాలనలో పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యం -ఆస్పత్రుల పరిస్థితి మరింత ఘోరం..**

**కొత్త జిల్లాలపై దృష్టి సారించాలని వినతి..**

ఎలమంచిలి, నవంబర్, 18, ప్రభాతవార్త





ఎలమంచిలి నియోజకవర్గ సమస్యలతో పాటు జిల్లా సమస్యలను కూడా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రపంచంలోనే రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి పంచాయతీరాజ్ శాఖ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఎలమంచిలి నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. 2019-24 వరకు వైసిపి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వేరమైపోయిందని అన్నారు. గుంతలు లేకుండా ఏపీ ని తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించడం ద్వారా గర్వంగా ఉందని అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ పరిధిలో 139 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రోడ్లు ఉన్నాయని, అద్వానంగా 39 రహదారులు ఉన్నాయని తెలిపారు. సంక్రాంతి లోపు ఏపీలో గుంతల లేని రోడ్లు ఉండాలని ప్రభుత్వం సంకల్పం చాలా అద్భుతమన్నారు. ఆసుపత్రి అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిని 11 పడకల ఆసుపత్రిగా దిగజార్చిందన్నారు. కొత్త ఆసుపత్రి పేరుతో 30 పడకల విస్తీర్ణంలో ఆసుపత్రి భవనాలను 36వేల చదరపు అడుగులు నిర్మించాల్సి ఉండగా కేవలం ఎనిమిది వేల అడుగులు మాత్రమే నిర్మించి చేతులు దులుపుకుందన్నారు. ఈ కారణంగా ఆసుపత్రిలో రోగులు కు సేవల అందడం లేదన్నారు. పాత ఆసుపత్రితో పోలిస్తే ఈ కొత్త ఆసుపత్రి బాగా చిన్నదిగా ఉందని అన్నారు. రోగులకు ఇబ్బందులు లేకుండా ఈ ఆసుపత్రి చక్కదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అనకాపల్లి జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా వైద్య విధాన పరిషత్ లో ముఖ్య అధికారులంతా ఇన్చార్జిలతో నడుస్తుందన్నారు. వీటికి పూర్తిస్థాయి అధికారులు నిర్మించాలని కోరారు. సంక్రాంతి కల్లా గుంతలు లేని రోడ్లు నిర్మించాలన్నది మంచి పథకాన్ని పంచాయతీరాజ్ రోడ్లకు కూడా విస్తరించే లా చేయాలన్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలో 138 కిలోమీటర్ల పంచాయతీరాజ్ రహదారులు ఉండగా వీటిలో 38 కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా దెబ్బతింది అన్నారు. రోడ్లు భవనాల శాఖ రోడ్లతో పాటు పంచాయతీరాజ్ ఆధీనంలో ఉన్న రోడ్లు కూడా గుంతలు కూర్చే కార్యక్రమాన్ని చేయాలని ఎమ్మెల్యే కోరారు. సంబంధిత శాఖా మంత్రులు ఈ అంశాలపై దృష్టి సారించి నియోజవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు..

# గీతంలో గాయని సునీత సందడి

విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం ప్రముఖ సినీ నేపధ్యం గాయిని సునీత తన స్వరాలతో సందడి చేశారు. గీతం హ్యూమానిటీస్ , సోషల్ సైన్సెస్ విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సునీత పాల్గొన్నారు. యువత చదవుతో పాటు సంగీతం నృత్యం చిత్రకళలలో ఏదో ఒక దానిలో ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గీతంలో ప్రవేశం పొందే విద్యార్థులకు సంగీతంతో సహా ఇతర భారతీయ కళలపై శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యార్థులు వత్తిడులను దూరం చేసుకోవడానికి ఇవి ఉపయెఅగపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా వివిద చిత్రాలలో తాను నేపధ్యగాన ంఅందించిన పాటలను పాడి అలరించారు. కార్యక్రమంలో గీతం ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ గౌతమ్‌రావు పాల్గొని గాయిన సునీతను సన్మానించారు. గీతం హ్యూమానిటీస్ , సోషల్ సైన్సెస్ ఫ్యాకల్టీ సభ్యులు సుస్మారాజు,డాక్టర్ పి ఆశ తదితరులు పాల్గొన్నారు.



vsp vaarttha edition 19.11.2024_vsp vaarttha edition 19.11.2024.qxd 11/18/2024 10:28 PM Page 3



# బతికున్నా చంపేశారు...

## ఫేక్ డాక్యుమెంట్‌లతో ఏడెకరాలు కబ్జాకు యత్నం
## గ్రీవెన్స్‌లో జేసీకి ఫిర్యాదు చేసిన బాధితురాలు గంటా సత్యవతి

విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త

ఆస్తుల కోసం బతికున్న వృద్ధురాలుని చనిపోయినట్లు సృష్టించారు . అది వారసత్వంగా వచ్చే ఆస్తి కోసం ఇలా చేసారని అనుకుంటున్నారేమో.. అలా అనుకుంటే పప్పులో కాలేసినట్టే.... వాస్తవానికి ఆ భూమికి వాళ్లకి ఎటువంటి సంబంధం లేదు, బతికున్న భూ యజమానురాలని చనిపోయినట్లు సృష్టించి .. ఆమెకున్న 16 ఎకరాలలో ఏడు ఎకరాలకు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, తమ వశం చేసుకోవాలని ప్రయత్నించిన భూ కబ్జాదారుల వ్యవహారం పై, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు బాధితురాలు గంటా సత్యవతి ఫిర్యాదు చేశారు. పెందుర్తి మండలం, చీమలాపల్లి గ్రామం పట్టా నెంబర్ 75లో సర్వేనెంబర్ 24/3డి2లో 15 ఎకరాల 96 సెంట్లు భూమిని 1970 లో ఆరి అప్పలస్వామి అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేసి, గంట సత్యవతి ( ఏలూరిసత్యవతి ) రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అయితే ఈ భూమిని, ప్రభుత్వం 2012లో 22 ఏ లో పెట్టడంతో, ఈ విషయం పై కోర్టులో పోరాటం జరుగుతుండగా, కడప జిల్లాకు చెందిన వల్లూరు సోమశేఖర్, గంట సత్యవతి దగ్గర్నుంచి 7. 20 ఎకరాలు కొనుగోలు చేసినట్లు 1998 సెప్టెంబర్ 17న, తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి, భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించాడు. తప్పుడు డాక్యుమెంట్లను సృష్టించిన ఈ భూమిని 2022 సంవత్సరంలో గుంటూరు జిల్లాకు చెందిన పటాన్ మతిన్ ఖాన్ అనే వ్యక్తికి, జిపిఏ ఇచ్చేశాడు. జీపీఏ ఆధారంగా, డిసెంబర్ 28, 2022లో సీసీఎల్ఏ కి వెళ్లి, సెట్ 2 (1)/180/2023 తీసుకొచ్చి దీని ద్వారా, రైతు వారి పట్టా పొందడానికి ప్రయత్నించాడు. దీనిపై, నేను, నా జిపిఏ హోల్డర్ ఆయన ఎస్ కిషోర్ కవి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి, జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు గంట సత్యవతి తెలిపారు. జెసి సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వివరించారు.

## జిమ్‌సర్‌లో యాంటీ మైక్రోబియల్ అవగాహన వారోత్సవం




విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ&మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) ఆధ్వర్యంలో సోమవారం యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎమ్ఆర్) అవగాహన వారోత్సవాలను ఆసుపత్రి మెడికల్ సూపరెంటెండెంట్ డాక్టర్ వసంత కుమార్ ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 70లక్షల మందికి పైగా జనాభ ఎఎమ్ఆర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని అయన తెలిపారు. యాంటీబయాటిక్స్ ను అవసరానికి మించి వినియెఆగించడం వల్ల ఎఎమ్ఆర్ మహమారి విజృంభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా యాంటిబయాటిక్స్‌నుభాద్యతగా ఉపయెఆగించాల్సి ఉందన్నారు. ఎఎమ్ఆర్ సమస్యపై ప్రజలను ఆరోగ్య కార్యకర్తలకు చ్కెతన్యం కలిగించడానికి అవగాహన వారోత్సవాలు ఉపయెఆగపడతాయన్నారు. ఈకార్యక్రమం జిమ్‌సర్ ఫార్మకాలజీ విభాగం అధిపతి డాక్టర్ టి తులసి మాదురి, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి చ్కెతన్య వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది బ్కెపా అరుణ్‌కుమార్‌కు 'ఆంధ్రరత్న పురస్కారం'



జగదాంబ, నవంబర్, 18, ప్రభాతవార్త

అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య 24వ వార్షికోత్సవం సందర్భంగా ఆత్మీయ పురస్కారాల ప్రధానోత్సవం ఎపియుడబ్ల్యుజె ప్రెస్‌క్లబ్ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 'ఆంధ్రరత్న అవార్డు'ల పురస్కారాన్ని తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లోని వేర్వేరు రంగాల్లోని కొంతమంది ప్రముఖులను ఆంధ్రరత్న పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా కోర్టు న్యాయవాది, ఎపి బార్‌కౌన్సిల్ సభ్యుడు బ్కెపాఅరుణ్‌కుమార్‌ను ఆంధ్రరత్న పురస్కారంతో సత్కరించారు. ఆయన 1969 నుండి నేటి వరకు పలు సామాజిక సేవారంగాల్లోను, న్యాయవాద వృత్తిద్వారా ప్రజలకు సేవలందించిన నాయకుడు. సోషల్ యాక్టివిస్ట్, దళిత వర్గాల నాయకుడు బ్కెపా అరుణ్‌కుమార్ సేవలను గుర్తిస్తు ఈ అవార్డును అఖిల భారత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు,కన్వీనర్ డా.గణగళ్ళ విజయకుమార్ చేతుల మీదుగా మెమెంటో, జ్ఞాపిక,మెడల్,శాలువ అందచేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్కెపా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డుకు తనను ఎంపికచేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ తన జీవితాంతం వరకు సమాజానికి సేవలందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీగీతాప్రచార సమితి 2024 సంవత్సర గీతా మౌఖిక పోటీలు

విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త

పాఠ్యప్రణాళిక పద్నాలుగవ అధ్యాయం, గుణత్రయ విభాగయెగము అప్లికేషన్ నమెదు కేంద్రం శ్రీగీతాభవనం, రాజప్పనాయుడువీధి వన్‌టౌన్‌గాంధీబొమ్మ ఎదురుగా విశాఖ1, పరీక్షా కేంద్రం శ్రీగీతాభవనం విశాఖపట్నం 530001,పరీక్షా తేదీ డిసెంబర్ 1 2024 ఆదివారం ప్రిలిమనరీ రౌండ్ 8.12.2024 ఆదివారం ఫైనల్స్, ఉదయం 9.30 నుండి 1,2,3,4వ వర్గముల వారు. పరీక్ష పద్ధతి: పోటీలో పాల్గొనదలచిన వారుగీతాభవనంలో ఈనెల 25వ తేదీ లోగా 25 రూపాయలు చెల్లించి, తమ పేరును అడ్రస్‌తోసహా దరఖాస్తును నింపి నమెఆదు చేసుకుని ప్రవేశికను తీసుకోవాలన్నారు. ప్రిలిమనరీ రౌండ్: డిసెంబర్ 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు జరుగుతుంది. ప్రతి వర్గంలో మార్కుల ప్రాతిపదికన బెస్ట్ 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఫైనల్స్‌కు పంపబడుతుంది. ఫైనల్ రౌండ్ ప్రిలిమనరీ రౌండ్‌లో ఎంపిక అయిన విద్యార్థులకు 8%-%12.'24నాడు ఉదయం 9.30 గంటలు పరీక్ష నిర్వహించబడుతుంది. ప్రధమ వర్గం 5%-%8 సంవతవయస్సు వరకు కంఠస్థం చేయాల్సిన శ్లోక సంఖ్య 1 నుండి 10 శ్లోకాల వరకు, ద్వితీయ వర్గం 9%-%12 వయస్సు వరకు1 నుండి 20 శ్లోకాల వరకు,తృతీయ వర్గం 13%-%20 సంవత్సరాల వరకు1 నుండి 27 శో&ఆలు, 9,20,26,27 శ్లోకములలో ఏవైనా రెండు శ్లోకములుకు తాత్పర్యములుచెప్పవలెను పదునాలుగవ అధ్యాయం సారాంశంపై 5నిమిషాలు మాట్లాడాలి. పోటీల్లో ప్రత్యక్షంగా పాల్గొనలేనివారు, వేరే ఊరిలో ఉన్నవారు 8%-%15 సం.ల వయస్సు గలవారు ఆన్‌లైన్‌లో పాల్గొనవచ్చు.. వివరాలకు ఎం.వనజదేవి 70328622344,సౌజన్య9891784084 గార్లను సంప్రదించగలరు. గీతా భవనం ప్రతిరోజు ఉదయం 9.30 నుండి 12 గం వరకు, సాయంత్రం 5 నుండి 8గంటల వరకు తెలిరిచు ఉంటుందని తెలిపారు. ప్రతి వర్గంలో 3 బహుమతులుంటాయని ప్రధమ రూ.1500,ద్వితీయ రూ.1000,తృతీయ బహుమతి రూ.500 ఇవి కాకుండా ప్రోత్సాహక బహుమతులు కూడా ఉన్నాయని తెలిపారు.

## 21వ తేదీలోపు మత్స్యకార భరోసా అందజేయాలి

విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త

ఈరోజు శాసనసభలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ మత్స్యకార సమస్యలపై ప్రస్తావించారు మత్స్యకార సమస్యలపై ,జీవన విధానంపై అసెంబ్లీలో ప్రస్తావన ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఈ నెల 21 వ తేది లోపు మత్స్యకార భరోసా అందజేయాలి విశాఖ హార్బర్ లో సబ్సిడీ బకాయిలు విడుదల చేయాలి డీజిల్ సబ్సిడీ 9 రూపాయల నుంచి 15 రూపాయలు పెంచాలి ఎన్నికల హామీ లో భాగంగా మత్స్యకార భరోసా 10,000 నుంచి 20,000కు పెంచాలని కోరారు. మత్స్యకారులు వేటకి వెళ్ళి తిరిగి వచ్చేవరకు వారి కుటుంబాల ఆందోళన వర్ణనాతీతం అని, ఏప్రిల్ 15 నుంచి జూన్ 15 వరకు వేట నిషేధ సమయంలో మత్స్యకార భరోసా అందజేయాలని, గత ప్రభుత్వం భరోసా 10,000 ఇవ్వగా మన ప్రభుత్వం అధికారంలో వస్తే 20,000 అందజేస్తామని హామీ ఇచ్చామని సభలో ప్రస్తావించారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఈ నెల 21 లోగా మత్స్యకార భరోసా విడుదల చేయాలనీ, మత్స్యకారులకు 3000 లీటర్లు వరకు 9 రూపాయలు ఇచ్చే సబ్సిడీని, 15 రూపాయలకు పెంచాలని కోరారు. జూన్ 2019 నుంచి నవంబర్ 2019 మధ్యకాలంలో విశాఖ హార్బర్ లో డీజిల్ సబ్సిడీ 3 కోట్ల 87 లక్షల బకాయిలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. జీపీఎస్ కొనుగోలుకు సబ్సిడీ రిలీజు చేయాలని , ఇటీవల విశాఖ హార్బర్ లో 8 బోట్లు కాలిపోయాయని, నష్టపరిహారం త్వరితగతిన అందజేసి, వారికి బాసటగా నిలవాలని వంశీకృష్ణ శ్రీనివాస్ గారు కోరారు.

## అయ్యప్ప అన్నసమారాధనలో పాల్గొన్న కె.కె.రాజు





విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త

రేసపువాని పాలెం శ్రీశాంతి స్వరూపిణి దుర్గాదేవి ఆలయం వద్ద కెఎన్ఎన్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కర్రి మురళీకృష్ణ క్రిష్ణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్ప దీక్ష స్వాములకు అన్నప్రసాదం (భిక్ష) కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ ఉత్తర నియెఆజకవర్గం సమన్వయకర్త కె కె రాజు సోమవారం పాల్గొని మాలధరించిన స్వాములకు అన్నప్రసాదం వడ్డించారు. ముందుగా శ్రీశాంతి స్వరూపిణి దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి , 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, రాజం రాజు, సాడి కేశవ్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 20కి పైగా జిల్లాల్లో యూజర్లకు వీఐ మెరుగైన నెట్‌వర్క్

విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త

ఏపీ తెలంగాణలోని 20కి పైగా జిల్లాల్లో తమ నెట్‌వర్క్‌ను గణనీయంగా మెరుగుపరచినట్లు దిగ్గజ టెలికాం ఆపరేటర్ వీఐ ప్రకటించింది. హైదరాబాద్ విజయవాడ, విశాఖ, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం , కర్నూలు అనంతపురం, కడప, ఏలూరు, ఒంగోలు నంద్యాల, ప్రొద్దుటూరు భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట ఆదోని, తాడిపత్రి , హిందూపురం గుంతకల్లు గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజిగిరి రంగారెడ్డి, మెఉదల్కెన కీలక ప్రాంతాల్లో 3,450 కి పైగా సైట్లలో సమర్ధవంతమైన 900ఎం హెచ్ జెడ్ స్పెక్ట్రంను విజయవంతంగా వినియెఆగంలోకి తెచ్చిందని ఆసంస్థ ప్రతినిధి వెల్లడిరచారు. ఈసాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో కి రావడం వల& లవీఐ వినియెఆగదారులు ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు అలాగే జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని వారు మెరుగైన ఇండోర్ నెట్‌వర్క్ అనుభావన్ని పొందగలుగుతారన్నారు. దీనితో పాటు వీఐ గిగానెట్ ద్వారా యూజర్లకు వేగవంతమైన డేటా స్పీడ్ ను అందించేలా ఈరాష్ట్రాలవ్యాప్తంగా ఐదువేలకు పైగా సైట్లలో 2500ఎం హెచ్ జెడ్ బ్యాండ్‌లో నెట్‌వర్క సామార్థ్యన్ని రెట్టింపు చేసుకునే దిశగా వీఐ తమ స్పెక్ట్రంను 10ఎంహెచ్‌జెడ్ నుంచి 20ఎంహెచ్‌జెడ్‌కి పెంచుకుందన్నారు. మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసుకోవడం తమ వినియెఆగదారులకు వీఐ అత్యుత్తమ నెట్ వర్క్ అనుభూతిని అందించడం అనే వీఐ విస్తృత వ్యూహంలో భాగంగా ఈ విస్తరణ చేపట్టబడిరదన్నారు.

## 19, 20 తేదీల్లో రామ్‌నగర్‌లో కేరళ ఆయుర్వేద శిబిరం

విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త

విశాఖలోని రాంనగర్ కేంద్రంగా యున్న వైద్యరాజ్ ఔషధాలయ లో ఈనెల 19, 20 తేదీలలో కేరళ ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్లు దినూప్ తెలిపారు. ఆయుర్వేద రంగంలో నిష్ణాతుల్కెన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్ 2రోజులపాటు విశాఖలో అందుబాటులో ఉంటారని తెలిపారు. దీర్ఘకాల రోగాలకు పంచకర్మ విధానం ద్వారా కేరళ ఆయుర్వేదాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. చర్మ వ్యాధులు ఆర్థరైటిస్, సైనసైటిస్, సోరియాసిస్ వత్తిడి ఈఎన్‌టి సమస్యలు హైపర్‌టెన్షన్ (అందోళన) ఆర్థరైటీస్, నడుం నోప్పి స్పాడిల్కెటిస్ మానిసక వత్తిడి నిద్రలేమి రుమాటిజం వంటి సమస్యలతో బాదపడే వారికి డాక్టర్ నాయర్ సేవలు అందిస్తారని సంప్రదించాలను కునేవారు 9133106060 నెంబర్‌లో సంప్రదించవచ్చునన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీపైడిమాంబ అమ్మవారి
# విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

మధురవాడ, నవంబర్, 18, ప్రభాతవార్త



శ్రీపైడిమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం కనుల పండుగగా నిర్వహించారు. విశాఖ మధురవాడలోని డాక్‌యార్డు కోలనీలో నిర్మించిన శ్రీపైడిమాంబ అమ్మవారి దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్టను శతాదికా ప్రతిష్టాచార్యులు అదికార్ల కాళిదాసు బృందం ఆద్వర్యలంలో ఉదయం మంత్రపూజలు ఆదివాస హెూమం నవ దుర్గా హెూమం జరిపారు. ఉదయం 11.11నిమిషాలకు అమ్మవారి ప్రతిష్టాపన మహెూత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి బలిహరణం, దృష్టకుంభం వంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో భాగంగా మెఉదటి రోజు మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షా బంధనము, బుత్విక్కరణము యాగశాల ప్రవేశం కలశాహ్వానము, అగ్ని ప్రతిష్ట ఆధివాస హెూమం, వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అదేరోజు సాయంత్రం గణపతి హెూమం, మూర్తి హెూమం, లక్ష్మీగణపతి హెూమం దుర్గా హెూమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకటరావు, బంగారు అశోక్‌కుమార్, నక్కాన శ్రీధర్, చిన్నం నాయుడు, వివిద గ్రామల ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటి వి నాగమ్మ, ఎస్ పాపమ్మ ఆర్ నారాయణమ్మ, యం బుద్దమ్మ, అలయ కమిటీ అధ్యక్షులు వై ఎర్రన్న, ఉపాధ్యక్షులు ఆర్ లోకేష్, కోశాధికారి ఎస్ సాయి, సెక్రటరీ యు లోకేష్, జాయంట్ సెక్రటరీ ఎస్ పవన్ సభ్యులు డి సింహాచలం, జి ఈశ్వరరావు, డి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో
# పిల్లలందరికీ బాలస్వాస్థ కార్యక్రమం



మధురవాడ, నవంబర్, 18, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కుటుంబ సంక్షేమం వారి అదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలంతరికీ రాష్ట్రీయ బాలస్వాస్థ కార్యక్రమం లో భాగంగా 6నెంల నుంచి 18సంవత్సరాలు వారికి ఎఎన్‌ఎం/ఎంఎల్‌హెచ్‌పి , మెడికల్ ఆఫీసేర్స్ చేత జరపబడుతుంది, ఈనెల 15వ తేదీన ఆరోగ్య మంత్రి చేతులమీదుగా ప్రారంభోత్సవం జరిగింది. విశాఖ జిల్లాకు గాను జిల్లా కలెక్టర్ సంబందిత అన్ని డిపార్ట్మెంట్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు జిల్లా ఆర్‌బిఎస్‌కె కార్యక్రమం అధికారి డా ఎన్ వి సమత అన్నీ ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ సిబ్బంది పాఠశాల సిబ్బంది, ఆరోగ్య శాఖతో సమన్వయపరచుకొని ప్రతి విద్యార్ధికి హెల్త్ కార్డ్ నందు ఆరోగ్య ప్రొఫైల్ నమెఆదు చేయవలెను ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె జిల్లా సమన్వయకర్త డా. పూర్ణేంద్రబాబు డిఎఎల్‌టిఓ ల్కెన్ డిపార్ట్మెంట్స్ పాల్గొన్నారు.

## శ్రీ విశ్వేశ్వరస్వామి దేవాస్థానంలో మూడో సోమవారం విశేష పూజలు

విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త



కార్తీక మాసం మూడో సోమవారం రోజున జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానంలో లో భక్తులతో రద్దీగా ఉంది సోమవారం సాయంత్రం ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపాన్ని అర్చకులు వెలిగించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరహర మహాదేవ శంభో శంకర అంటూ పరమశివుని ప్రార్ధించారు ఆలయ ఫిస్టివల్ ఆఫీసర్ ప్రసన్న లక్ష్మీ మేనేజర్ అడపా దేవుళ్ళ సిబ్బంది సోమవారం ఉదయం నుంచి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్న ఏర్పాట్లు చేశారు.

## పరహితమే జగద్గురు పీఠం లక్ష్యం



మాధవదార, నవంబర్, 18, ప్రభాతవార్త

దేశ,విదేశాలలో ది వరల్డ్ టీచర్ ట్రస్టు జగద్గురుపీఠం గత అయుదున్నర శతాబ్దాలుగా అందిస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవలు ఎంతో విలువైనవని, తద్వారా వేలాదిమంది సంస్కరింబడడం జరిగిందని సెంచూరియన్ విశ్వ విద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. యస్. యన్. రాజు పేర్కొన్నారు. తాటిచెట్లపాలెం లో మాస్టర్ ఇ కె.సంస్కృతి సదన్ లో సోమవారం జగద్గురుపీఠం సోదరబృందం వైభవోపేతంగా నిర్వహించిన ట్రస్ట్ 54వ వ్యవస్థాకక దినోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ సభలో ప్రొఫెసర్ జి. యస్. యన్. రాజు ట్రస్ట్‌ను నెలకొల్పిన మాస్టరు ఇ. కె రచనలు , ఆయన చేసిన నిరంతర ప్రబోధం, త్యాగనిరతి, ఆయన రచనలు ఆచరణాత్మక మైనవని ఆయన అన్నారు. అలాగే మాస్టర్ పార్వతీకుమార్ దశాబ్దాలపాటు చేసిన కృషి విశేషమైనవని ఆయన అన్నారు. గతంతో ఆయన సేవలను గుర్తించి ఆంధ్ర విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసిందన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ ఆఫ్ సర్వీస్‌కి చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ ట్రస్ట్ కార్య నిర్వాహక బృందం,సలహా సంఘ సభ్యులు, వివిధ కేంద్రాల గణపతులు వివిధ రంగాల ద్వారా సమర్పణ బుద్ధితో సేవల నందిస్తున్నారని ఆయన వివరించారు. సత్కర్మాచరణను తాము పూజా విధానంగా భావిస్తామన్నారు. ట్రస్ట్ భౌగోళిక అధ్యక్షుడు కె.గురుప్రసాద్ మాట్లాడుతూ స్వధర్మాచరణం, స్వాధ్యయనం,తపస్సు, పరహిత జీవనమనేవి ట్రస్టు ప్రధాన సూత్రాలని చెప్పారు. విదేశాలలో ట్రస్ట్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను ఆయన తెలిపారు. సభలో ప్రముఖ వైద్యులు ధర్మారావు,రామేశ్వర్,అజ్జరపు సుబ్బలక్ష్మి,ఎక్కిరాల అనంత్, శ్రీనివాసరావులను ఘనంగా సన్మానించారు. జన శిక్షణ సంస్థాన్, జగద్గురుపీఠం మూడు నెలలపాటు మాస్టర్ ఇ. కె. సంస్కృతి సదన్ లో బ్యూటీషియన్ కోర్సులో ఉత్తీర్ణులైన 40 మంది మహిళలకు కేంద్రప్రభుత్వ సర్టిఫికేట్లను సంస్థాన్ ఛైర్మన్ సి. ఏ. రామరాజు అందించారు. సంస్కృతి సదన్ లో సేవల నందిస్తున్న వైద్యబృందాన్ని, కార్యకర్తలను అతిథులు సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బి.ఉషారాణి,దాట్ల కృష్ణ వర్మ , యస్.వి.సత్యనారాయణ , డి.నాగమణి పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా కరాటే విజేతగా గాజువాక క్రీడాకాకారులు



గాజువాక, నవంబర్, 18, ప్రభాతవార్త

గాజువాక అమరావతి పార్కులో కరాటే మాస్టర్ కరణం సన్నీ,ఆనంద్ ఆధ్వర్యంలో సోమవారం అభినందన సభ జరిగింది. ముఖ్య అతిధులుగా 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీను గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబరు నెల 16 నుండి 17వ తేదీ వరకు విశాఖపట్నం ఎండాడలో జరిగిన సౌత్ ఇండియా కరాటే పోటీల్లో గాజవాకకు చెందిన 38 క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. వివిధ విభాగాల్లో 11 బంగారు,26 వెండి, 19 కాంష్య పథకాలు సాదించారని అన్నారు. ఓవరాల్ చాంపియన్ గా నిలిచి సౌత్ ఇండియా టైటిల్ ని ట్రోఫీని సాదించారని అన్నారు. విజేతలకు ట్రోఫీ,మెడల్సు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. క్రీడల ద్వారా ఆత్మస్థైర్యంతో పాటు మానిసిక ఉల్లాసం పెంపొందించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారావు,రమేష్,మహాలక్ష్మీనాయుడు , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కుల రక్షణకు యువత ఉద్యమించాలి



గాజువాక, నవంబర్, 18, ప్రభాతవార్త

రాజ్యాంగంలో ఇచ్చిన హక్కుల రక్షణకు యువత ఉద్యమించాలని పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం భారత రాజ్యాంగంపై ఆయన ప్రసంగిస్తూ- ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. మన రాజ్యాంగంలో 395 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్ ఉన్నాయని, ఇందులో 5,6 షెడ్యూల్స్ ప్రత్యేకంగా గిరిజనుల కోసం రాయబడ్డాయని అన్నారు. రాజ్యాంగం ప్రకారం అంటరానితనం నిషేధించబడిందని, ప్రజలందరికీ జీవించే హక్కు ఉందని అన్నారు. భారతదేశంలో ఆదేశ సూత్రాలకు అనుకూలంగా ప్రతి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి - రాజ్యాంగ పరిషత్ గురించి, ప్రాథమిక హక్కులు మరియు ఆదేశ సూత్రాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి కె.సత్తిరాజు, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ మాట్లాడారు. అనంతరం భారత రాజ్యాంగంపై విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు ముగింపు సమావేశంలో బహుమతులను అందజేస్తారు. అంతకుముందు గ్రంథాలయ సభ్యత్వాన్ని అంతా తీసుకోవాలని తెలియజేస్తూ స్థానికంగా ర్యాలీని నిర్వహించారు. కొత్త సభ్యులకు సభ్యత్వాన్ని అందజేశారు.

## జిల్లా వైద్య అధికారి, నోడల్ అధికారి ఆధ్వర్యంలో
# డిపిఎంఓలకు శిక్షణ

మధురవాడ, నవంబర్, 18, ప్రభాతవార్త



ఎన్‌క్యూఏఎస్ (నేషనల్ క్వాలిటీ ఎస్యురెన్స్ స్టాండర్డ్) రాష్ట్ర నోడల్ అధికారి డా.రమాదేవి రాష్ట్ర క్వాలిటీ కన్సల్టెంట్ సురేష్ పల్లా, రాష్ట్ర కన్సల్టెంట్ డా.రవీంద్ర విశాఖ జిల్లాలో గల వైద్యాధికారులు ఎంఎల్‌హెచ్‌పి ఎస్ కు శిక్షణ నిమిత్తం డా.పి జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సమక్షంలో జిల్లా నోడల్ అధికారి డా. బి ఉమాపతి, డిపిఎంఓ హాజరై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జరిగింది. ఈ శిక్షణ లో స్టేట్ నుంచి వచ్చిన నోడల్ అధికారులు ఆసుపత్రులలో గల క్వాలిటీ స్టాండర్స్ ఏ విధంగా పాటించాలని తెలిపారు. డా.పి జగదీశ్వరావు మాట్లాడుతూ విశాఖ జిల్లా పరిధిలో గల అన్ని ఆరోగ్య కేంద్రాలలోను నేషనల్ క్వాలిటీ ఎస్చురెన్స్ స్టాండర్స్ మైంఎట్కెన్ చేయాలని దానికి తగ్గ జాగ్రత్తలు తీసుకుని అనుసరించాలని వైద్యాధికారులను ఆరోగ్య సిబ్బందిన ఆదేశించారు. ఈసమావేశంలో డా. బి ఉమాపతి, డిపిఎంఓ జిల్లాలో గల ఎన్‌క్యూఏఎస్ సిబ్బంది వైద్యాధికారులు ఎంఎల్‌హెచ్‌పిఎస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మానవుని జీవనశైలికి క్రమశిక్షణకు యోగా ఉన్నత సాధనం

విశాఖపట్నం, నవంబర్, 18, ప్రభాతవార్త



యోగా మానవుని జీవనశ్కెలికి క్రమశిక్షణకు ఉన్నత సాధనము అని మిజోరాం రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు అన్నారు. యెఆగాలో గ్లోబల్ వరల్డ్ రికార్డు సాధించిన యెఆగా శిక్షకుల ను ఘనంగా సన్మానించిన గవర్నర్ హరిబాబు ఈనెల 10వ తేదీన నెచర్ క్యూర్ హాస్పిటల్ ఆవరణలో యెఆగా వరల్డ్ రికార్డు ను సాదించిన విశాఖ వాసులు శిష్టా, శ్రీలక్ష్మి ప్రకృతి చికిత్సలయం మహారాణిపేట నిర్వాహకురాలు ఎం దుర్గామాధవి, వరలక్ష్మీ, కృష్ణకుమారి, జి రమణమూర్తి మెఉదలగువారిని సన్మానించారు ఈ సందర్భంగా వారు ప్రసంటిస్తూ యెఆగా భారతీయ జీవన విధానానికి ఆరోగ్య సంరక్షణకు ఋషులు ఆచరించారని అన్నారు ప్రకృతి ప్రసాదించిన వరం ప్రకృతి చికిత్స అన్నారు. జూన్ 21వ తేదీన ప్రపంచంలోని 153దేశాలుపైగా ప్రధాన మెడీ పిలుపు మేరకు యెఆగా ఆచరిస్తున్నారని అన్నారు. జీవన ప్రమాణాలు పెరుగుదలకు యెఆగ ఒక సాధానము అని అన్నారు. ప్రతినిత్యం ప్రతి వ్యక్తి యెఆగా సాధనం చేయాని కోరారు.

## అధికారులు, సిబ్బందికి వైద్య పరీక్షలు



అనకాపల్లి, నవంబరు 18, ప్రభాతవార్త

ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం ఎన్‌సిడి 3.0 సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ లో భాగంగా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశాలమేరకు జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కొరకు ప్రత్యేక క్యాంపు నిర్వహించినట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డా. ఎం.ఎస్.వి.కె. బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 148 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సాధారణ ఎన్‌సిడిల నివారణ, నియంత్రణ మరియు స్క్రీనింగ్, జనాభా ఆధారిత స్క్రీనింగ్ ప్రోగ్రామ్ అంటే మధుమేహం, అధిక రక్తపోటు మరియు సాధారణ క్యాన్సర్లు (ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లు) స్క్రీనింగ్ సర్వే చేసినట్లు తెలిపారు. ఈ రోజు స్కీనింగు చేసిన 148 మందిలో 30 మందిలో రక్తపోటు, 28 మందిలో మధుమేహం ఉన్నట్లు గుర్తించి వారికి చికిత్స సూచించినట్లు తెలిపారు. 28 మంది మహిళలకు బ్రెస్ట్ స్కీనింగు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్.సి.డి. ప్రోగ్రాం అధికారి డా. జె. ప్రశాంతి, ఎన్ సి డి3.0 సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1355051 మందికి 572457 గృహ సందర్శనలు చేసి సర్వే ద్వారా తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఇంతవరకు 19501 మందికి తనిఖీలు నిర్వహించామన్నారు. 18 సంవత్సరాలు దాటిన అందరికీ పరీక్షలు నిర్వహించెదరని, 30 సంవత్సరాలు వయస్సు పురుషులు, మహిళలకు నోటి క్యాన్సర్, 30 సంవత్సరాలు వయస్సు దాటికి మహిళలకు రొమ్ము గర్భాశయ క్యాన్సర్ల స్కీనింగు చేయడం జరుగుతుందని, అసాధారణ కేసులను వైద్య అధికారులు పరీక్షించి అనుమానితులను ఫాస్ట్ ట్రాక్ ఛానెల్ ద్వారా వైద్య సదుపాయం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి పౌరులు ఈ యొక్క అవకాశంను వినియోగించికోవాలని అలాగే ప్రతి ఒక్కరూ కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడంతో కాన్సర్ మహమ్మరిని ముందుగా గుర్తించి కాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యంను కాపాడుకోవాలసినదిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు డా. ఈశ్వర్ రాణి, డా. తిరుపతిరావు, డా. ధనంజయ్, డా. పావని, డా. జయదీప్, ఎన్ సి డి సిబ్బంది మోహన్, రేవతి, శ్యామల, చైతన్న, ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, నవంబరు 18, ప్రభాతవార్త



మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరుకావాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, కె.కె. ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, హౌసింగు ప్రోజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన అర్జీల గూర్చి సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో పరిష్కారం కావలసిన సమస్యల గూర్చి కూడా ప్రజలు జిల్లా కార్యాలయానికి వస్తున్నారని, అందువలన ప్రజలకు డబ్బు, సమయం వృదా అవుతున్నాయన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో గల తహశీల్దార్ మరియు ఎమ్.పి.డి.ఒ కార్యాలయంల వద్ద ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించబడుతున్నదనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని, గ్రామ స్థాయిలో ప్రచారం చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. మండల కార్యాలయంలో అందజేసిన ప్రతి ధరఖాస్తుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తీసుకున్న చర్యలను సమీక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. కావున అచ్చట కూడా ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చునని తెలిపారు. మండల, మున్సిపాలిటీ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయిలో సమర్పించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అందుకుగాను వచ్చిన ప్రతీ అర్జీని అవగాహన చేసుకోవడం, అర్జీదారుని వద్దకు వెళ్లి సమస్య గూర్చి మాట్లాడడం, సమస్య సంబంధిత శాఖ పరిధిలోనిది కాకపోతే తెలియజేయడం, అందుకు గల కారణాలను వివరించడం, తదుపరి కార్యాచరణ పై అర్జీదారునికి అవగాహన కల్పించడం వంటి పంచ సూత్రాలను పాటించాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

అనకాపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త



ఆశా వర్కర్లతో గత ప్రభుత్వంతో జరిగిన చర్చల జి ఓ లను విడుదల చేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు.ఆశాలకు గ్రాడ్యూటి అమలు చేయాలని,రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, పనిభారం తగ్గించాలని, పాడైన సెల్ ఫోన్ల స్థానం లో కొత్త 5 జి సెల్ ఫోన్లు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని, వేతనం తో కూడిన మెటర్నిటీ లీవులు, మెడికల్ లీవులు, నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని. ఎ ఎన్ ఎం నియకమలలో ఆశలకు వేయిటేజీ మార్కులు ఇవ్వాలనే డిమాండ్ లతో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో ఆశా కార్యకర్తలు స్థానికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సబ్ సెంటర్, జిల్లా ఆసుపత్రి ఏరియా ఆసుపత్రిలో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, ఆశా వర్కర్లని తమకు సంబంధం లేని డ్యూటీలు వేస్తున్నారని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఆర్. శంకరరావు ఆరోపించారు. కావున జిల్లా ఆసుపత్రిలో ఏరియా ఆసుపత్రిలో ఆశా వర్కర్లకి విశ్రాంతి గది ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారానికి అన్ని జిల్లాల్లో యూనియన్ ప్రతినిధులకు ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఉమ్మడి సమావేశం వేసి చర్చించారని, అనకాపల్లి జిల్లాలో ఉమ్మడి సమావేశం నేటి వరకు ఏర్పాటు చేయలేదని. సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ పార్వతీ, కె.శాంతి, రాష్ట్ర కార్యదర్శి వి.సత్యవతి,జిల్లా కార్యదర్శి కె.వరలక్ష్మీ,బి. రామలక్మి, అరుణా, కె.లక్మి, చిట్టెమ్మ, కనకమహాలక్ష్మి, సీఐటీయూ జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది.

## జిల్లా ఎస్పీ కార్యాలయానికి 40 ఫిర్యాదులు : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదుదారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 40 ఫిర్యాదులు వచ్చాయని, వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ ఫిర్యాదులు ఉన్నాయని అన్నారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఎస్బీ వెంకన్న పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ సభ్యత్వం.. కుటుంబానికి భరోసా

అనకాపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త



తెలుగు దేశం పార్టీ సభ్యత్వంతో కుటుంబానికి భరోసా లభిస్తుందని జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పాత 15వ వార్డు బోయనవారి వీదిలో జరిగింది. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని కాపాడేది కార్యకర్తలేనని, అటువంటి పార్టీలో కుటుంబ సభ్యులందరూ తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. 100 రూపాయలకే సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు చంద్రబాబు నాయుడు ఇన్సూరెన్స్ పథకం ప్రవేశపెట్టారని, కుటుంబ యజమాని తో పాటు కుటుంబ సభ్యులంతా తెలుగుదేశం పార్టీలో చేరాలని కోరారు. సభ్యత్వం తీసుకున్న వారిలో చందనాల వరప్రసాద్, మహాదాసు లోవరాజు, గేదెల వెంకటరావు, బొలిశెట్టి భాస్కరరావు, కల్లూరి శ్రీనివాసరావు, రీసు అప్పలాచారి, మురమళ్ళ కుమార్, ముందూరు ఉదయ్ కుమార్, బలిరెడ్డి ఈశ్వరరావు, దేగల కొండబాబు, చల్లపల్లి సత్యనారాయణ, తిమ్మాపాత్రుని గణేష్, బొలిశెట్టి గౌరీకిషోర్, చింతలపూడి సూర్యనారాయణ, పి. పద్మనాభం, బొలిశెట్టి చంద్రకళ, బలిరెడ్డి లక్ష్మి, చింతలపూడి దేవుడమ్మ, విజ్జి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి బోరు ప్రారంభం

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త

ఎలమంచిలికి చెందిన న్యూ లైఫ్ సంస్థ డైరెక్టర్ రాజా కులపతి యలమంచిలి ఆధ్వర్యంలో మండలంలోని చిన్న దొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోర్ ఏర్పాటు చేశారు. ఈ బోరును సోమవారం ప్రారంభించారు అమెరికాకు డైరెక్టర్ చెందిన వైజర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెలగ ఈశ్వరరావు, తోట సత్తిబాబు, శ్రీను, ప్రధాన ఉపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అన్ రాక్ కంపెనీలో అన్యాక్రాంతమైన భూములను గుర్తించాలి



మాకవరపాలెం నవంబర్ 18 ప్రభాతవార్త

అన్ రాక్ అల్యూమినియం ఫ్యాక్టరీకి ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వం కేటాయించిన భూములు కంటే అదనంగా కంపెనీ యాజమాన్యం ఆక్రమించారని టిడిపి సీనియర్ నాయకులు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు అన్నారు. ఈ మేరకు సోమవారం మాకవర పాలెం తాసిల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ రాక్ కంపెనీకి కంపెనీకి ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా భూములు కేటాయించింది అన్నారు. కంపెనీకి కేటాయించగా మిగిలిన భూములను కంపెనీ యాజమాన్యమే అన్యాక్రాంతం చేసుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించి కంపెనీకి కేటాయించిన భూములపై సర్వే నిర్వహించి సరిహద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు పై కంపెనీ యాజమాన్యం పెత్తనం ఏమిటని నాయుడు ప్రశ్నించారు. దీనిపై వెంటనే స్పందించి రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి, కంపెనీ యాజమాన్య చేతిలో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నాయుడు డిమాండ్ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో రి సర్వే డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తికి వినతిపత్రం అందజేశారు. భీమ బోయిన పాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యర్రంశెట్టి వెంకటరమణ రుత్తల జోగిపాత్రుడు గిరిబాబు పాల్గొన్నారు.

## సూక్ష్మ చిత్రకారుడు చేతిలో దివంగత ఇందిరాగాంధీ చిత్రం

మాకవరపాలెం నవంబర్ 18 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం తూటిపాల గ్రామానికి చెందిన సూక్ష్మ చిత్రకళాకారుడు బి.రవికుమార్ ఆవగింజలతో ఇందిరా గాంధీ చిత్రపటాన్ని రూపొందించారు. ఈ మేరకు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చిత్రపటాన్ని 13 గంటల పాటు శ్రమించి రూపొందించినట్లు తెలిపారు. నవంబర్ 19 దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చిత్రాన్ని రూపొందించి నట్లు రవికుమార్ తెలిపారు. 1160 ఆవగింజలతో 13 గంటలు నిరంతరాయంగా శ్రమించి ఆవగింజలతో చిత్రాన్ని రూపొందిం చినట్లు తెలిపారు.



## ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

అనకాపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త

ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పట్టణ ప్రముఖ వైద్యులు కెకెవీఎస్ నారాయణరావు అన్నారు. సత్యసాయి జయంతిని పురస్కరించుకుని గవరపాలెం లో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని మెడికోవర్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ రావు మాట్లాడుతూ క్షణం తీరిక లేకుండా పరుగులు తీస్తున్న వారు ఆరోగ్యంపై దృష్టి సారించకపోవడం వలన చిన్న వయసులోనే రోగాలబారిన పడుతున్నారని, కాస్త సమయం వ్యాయామం, వాకింగ్ కు కేటాయించి ఆరోగ్యంను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం పుష్పగిరి ఆసుపత్రి వారు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు లక్ష్మీ, ప్రోగ్రాం చైర్మన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిత్రలేఖనం పోటీలు..



నక్కపల్లి,నవంబర్ 18, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఉత్సాహన్ని కలిగిస్తున్నాయి.సోమవారం అయిదవరోజులో భాగంగా స్థానిక హైస్కూల్ విద్యార్ధినీ విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలను గ్రంధాలయ అధికారి జనార్ధన్ నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో నచ్చిన దేశనాయకుడి గురించి, అదేవిధంగా సీనియర్స్ విభాగంలో, సెల్ ఫోన్ వాడకంలాభనష్టాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.అనంతరం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో మన జాతీయ పక్షి నెమలి,సీనియర్స్ విభాగంలో పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై పోటీలను నిర్వహించారు. స్థానిక హైస్కూల్ గజిటెడ్ హెచ్.ఎమ్. బి.కవిత, సమగ్రశిక్షా ఉద్యోగులు నానాజీ, శ్రీనివాస రావు, సిబ్బంది లక్ష్మి పాల్గొన్నారు. 50 మంది విద్యార్ధులు హాజరయ్యారు. నక్కపల్లి శాఖాగ్రంధాలయంలో గోవిందేశ్వరరావు ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్ధులకు క్విజ్ నిర్వహించారు.

## సర్వే నెంబర్ 850లో సాగుదారులకు హక్కు కల్పించాలని తాహాశీల్దార్‌కు ఫిర్యాదు



గొలుగొండ, నవంబర్ 18, ప్రభాతవార్త

పాత మల్లంపేట రెవెన్యూ సర్వేనెంబర్ 850లో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములపై హక్కు కల్పించాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో తహశీల్దార్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆదివాసీలు పాల్గొని తమ సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంఘం గౌరవ సలహాదారు పి ఎస్ అజయ్ కుమార్ పాల్గొని రెవెన్యూ అధికారులకు సమస్యలను వివరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని పాత మల్లంపేట రెవెన్యూలో సర్వేనెంబర్ 850 లో 30 ఎకరాల భూమిలో సాగులో ఉన్న ఆదివాసీల సాగు అనుభవంపై గతంలో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించారన్నారు. మరొక 30 ఎకరాలలో ఎంజాయ్మెంట్ సర్వే జరుపవలసి ఉందని ఆయన అన్నారు. సాగులో ఉన్న ఆదివాసీల వివరాలను సాగుబడి రికార్డులో నమోదు చేయాలని అజయ్ కుమార్ కోరారు. గబపాలెం గిరిజనులు పాల్గొన్నారు.

## వైభవంగా శూలాల మహోత్సవం..

ఎలమంచిలి నవంబర్ 18 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలోనే ప్రఖ్యాతిగాంచిన మునగపాక మండలం, నాగులాపల్లి గ్రామంలో కార్తీక మాసం మూడవ సోమవారం నిర్వహించే సాంబమూర్తిల శూలాల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు వీరిని సాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం 6 గంటల నుండి ఆలయ ప్రాంగణం వద్ద భక్తులు మొక్కుబడి శూలాల ధరించి తమ భక్తిని చాటుకున్నారు. గ్రామంలో పలు ప్రధాన కూడలి వద్ద రాత్రి 8 గంటల నుండి పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాడి ముసిలి నాయుడు, వేగి మురళీ, శరగడం సత్యనారాయణ, దొడ్డి శివ, పాలమరరశెట్టి నూకేష్, మైలపల్లి పోతురాజు, మూరారమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలు వద్ద అన్న సమారాధన



నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త

కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా మండలంలోని అమలాపురం శివారు పాటిమీద మండలంలోని గొడిచర్ల శివాలయాలు వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున శివాలయాన్ని చేరుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ సర్పంచ్ నల్లల ఈశ్వరరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, చందనాథ సర్పంచ్ తల్లా భార్గవ్ తదితరులు ఉన్నారు.

## గృహ నిర్మాణ పథకానికి ఐదు లక్షలు ఇవ్వాలి

గొలుగొండ నవంబర్ 18, ప్రభాతవార్త




పాత కృష్ణాదేవిపేట గ్రామ సచివాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున ఇవ్వాలని ఆర్జీలు అందజేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వంలో ఆనాడే చెప్పినప్పటికీ పట్టించుకోకుండా మొండిగా వ్యవహరించారు అన్నారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల మక్కువ చూపలేదు అన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 తో సరిపెట్టారన్నారు. దీంతో వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టాలు నిరుపయోగంగా మారాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆలోచన చేసి గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లు గురు బాబు, మండల కార్యదర్శి మేకా భాస్కరరావు, శాఖ కార్యదర్శి సాపిరెడ్డి బాబ్జి, అర్జీదారులు పాల్గొన్నారు




## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు...

ఎలమంచిలి నవంబర్ 18 ప్రభాతవార్త



57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం ఎలమంచిలి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో వివిధ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంధాలయ అధికారి ఆనంద్ ఆధ్వర్యంలో ఎలమంచిలి ప్రభుత్వ పాఠశాల ,స్టేషన్ రోడ్డు పాఠశాల, కొక్కిరాపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు వ్యాసరచన చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వనం నాగేశ్వరరావు పిట్ట వరలక్ష్మి, కె మాయాదేవి ,మాణిక్యం విద్యార్థులు పాల్గొన్నారు

## జోగుంపేట హైస్కూల్లో బిర్సాముండా జయంతి వేడుకలు

గొలుగొండ నవంబర్ 18, ప్రభాతవార్త



స్వతంత్ర పోరాటంలో ఆదిమ గిరిజన తెగలకు నాయకత్వం వహించిన బిర్సా ముండా 150 వ జయంతి ఉత్సవాలను జోగంపేట జెడ్పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి సరోజినీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరైన గొలుగొండ మండల విద్యాశాఖ అధికారి ఓ.సత్యనారాయణ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలను ఏసీ నివాళులర్పించారు. బిర్సా ముండా గొప్పతనమును తెలియజేశారు. అలాగే ప్రధానోపాధ్యాలు వి.సరోజిని బిర్సా ముండా అతిపిన్న వయసులో గిరిజనులకు ఆరాధ్య దైవముగా మారి వారిలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడడానికి చైతన్యం కలిగించిన గొప్ప నాయకుడని కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని గిరిజన తెగలు స్వతంత్ర పోరాటంలో పాల్గొనడానికి ధైర్య సాహసాలు కలిగించిన వ్యక్తి అని కొనియాడారు. ఆదిమ తెగలకు ధైర్య సాహసాలను నూరిపోసిన బిర్సా ముండా పూర్వకాలంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి అమాయక ప్రజలు మోసపోకుండా బ్రిటిష్ కాలంలో వారికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. గిరిజన జాతిలో చైతన్యం కలిగించిన బిర్సా ముండా నేటి తరానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఉపాధ్యాయులు బి.అప్పారావు, ఎంపీ శ్రీనివాసరావు, బి సుబ్బారావు, బి లోవరాజు, జి రవీంద్ర, కే సత్యనారాయణ, మహిళా ఉపాధ్యాయులు మహాలక్ష్మి, ఉషా ప్రభ, భ్రమరాంబిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలో బోర్లు ఏర్పాటు



నక్కపల్లి,నవంబర్ 18, ప్రభాతవార్త

న్యూ లైఫ్ చిల్డ్రన్ హోమ్ వెల్ ఫర్ లైఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం నక్కపల్లి కస్తూరిబా పాఠశాల, చిన్న దొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చేతు బోరులు ఏర్పాటు చేయడం జరిగింది. న్యూ లైఫ్ డైరెక్టర్ రాజా, కొలపాటి వెల్ఫర్ డైరెక్టర్ మైకివైజర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నీటి సమస్యలు లేకుండా సంస్థ ద్వారా చేతి బోర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండలంలో ఇంకా ఎక్కడైనా పాఠ శాలల్లో నీటి ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ సంస్థ ద్వారా బోర్లు ఏర్పాటు చేయడం ఆనందాయకమని కొనియాడారు ఈ పాఠశాలలో ఏర్పాటుచేసిన బోర్లను సోమవారం ప్రారంభించడం జరిగింది. వైస్ ఎంపీపీ వెలగ ఈశ్వరరావు మాట్లాడుతూ మా పాఠశాలలో నీటిఎద్దడి గుర్తించి బోర్లు ఏర్పాటు చేసినందుకు సమస్త డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## గొలుగొండలో వాహన తనిఖీలు

గొలుగొండ నవంబర్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రం గొలుగొండలో ఎస్ఐ పి.రామారావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలు నిలుపుదల చేసి వివరాలను సేకరించారు. సంబంధిత రికార్డులు దగ్గర ఉంచుకోవాలని లైసెన్స్, సి బుక్, ఇన్సూరెన్స్ తప్పక వెంట తెచ్చుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని దురుసుగా ప్రవర్తించవద్దని సూచించారు. ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో పర్యాటక ప్రాంతాలకు, దేవాలయాలకు భక్తులు అధిక శాతంలో వస్తుండడంతో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని ప్రమాదాల సమయంలో రక్షణ కల్పిస్తుంది అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో క్విజ్ కాంపిటీషన్..



గొలుగొండ నవంబర్ 18, ప్రభాతవార్త

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల్లో భాగంగా గొలుగొండ శాఖ గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. విశ్రాంతి గ్రంథాలయ అధికారి మురళీకృష్ణ పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై విశదీకరించారు. ప్రభుత్వ పాఠశాలలో చోద్యం, జోగంపేట, కస్తూరిబా, గురుకుల పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొని గ్రూప్ డిస్కషన్ నిర్వహించారు. ఉపాధ్యాయులు చిరంజీవి, వర ప్రసాద్,రమణమ్మ ఆధ్వర్యంలో క్విజ్ కాంపిటేషన్ గ్రంథాలయ అధికారి రాజ బాబు విద్యార్థులచే నిర్వహించారు. ఈ నెల 20 వరకు నిర్వహించే వారోత్సవాల్లో మరికొన్ని పోటీలు నిర్వహించి 20న విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేస్తామని రాజబాబు తెలిపారు.

## మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్స్ సమావేశం..

ఎలమంచిలి,నవంబర్ 18, ప్రభాతవార్త



పట్టణంలోని ధర్మవారం పరిసరాలకు చెందిన స్ట్రీట్ వెండర్స్‌తో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజినీ సమావేశమయ్యారు ఈ సందర్భంగా స్వానిధిబి, స్వాభిమానం బి, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సరోజినీ మాట్లాడుతూ స్వాభిమానంతో కూడిన స్వానిది పొందాలంటే వారికి సంబంధించిన ఎనిమిది స్కీముల్లో వారు నమోదు పొందాలని వాటి ద్వారా వారి వ్యాపారాలకు, కుటుంబానికి సెక్యూరిటీ ఉంటుందని తెలియజేశారు డిజిటల్ ట్రాన్సిషన్స్, క్యూఆర్ కోడ్ స్కానర్ల వలన ఉపయోగాలు డిజిటల్ ట్రాన్సాక్షన్స్, వలన వారికి ఇంట్రెస్ట్ సబ్సిడీ వస్తుందని తెలియజేశారు. ప్రధానంగా సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ ద్వారా, పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవనజ్యోతి భీమా యోజన, పీఎం జన్ ధన్ యోజన, వన్ నేషన్ వన రేషన్ కార్డ్, పీఎం జన సురక్ష యోజన, రిజిస్ట్రేషన్ బిఓసిడబ్ల్యూ, పీఎం మాతృ వందన యోజన, ఆయుష్మాన్ భారత్, పిఎంజె వై మొదలగు వాటి గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధికారులు స్వానిది స్కీం గురించి పూర్తిగా వివరించారు. అందరూ పై తెలిపిన స్కీముల్లో నమోదు చేయించుకోవాల్సిందిగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎంఎం పద్మావతి, ఐబి వరలక్ష్మి, సిఓఎస్, సిఎల్ఆర్పిఎస్, సచివాలయం వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయం

ఎలమంచిలి నవంబర్ 18 ప్రభాతవార్త



రాంబిల్లి మండలం పంచదారల గ్రామంలో దారపాలెం లో ఎంతో ప్రఖ్యాతిగాంచిన శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం మూడో సోమవారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున నుండే భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని అభిషేకాలు కోసం క్యూలైన్లో బార్లు తీరారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఆలయ అధికారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. దర్శనం అనంతరం భక్తులకు ప్రసాదాలను పంచారు. ఆలయ అధికారి ఈవో సాంబశివరావు ఉదయం నుండి ఆలయం వద్ద ఉండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# కౌమార బాలబాలికల సాధికారతకు కిషోర వికాసం..

## గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి.ఎస్.కుమార్

పాడేరు,నవంబర్18, ప్రభాతవార్త




కౌమార బాలబాలికల సాధికారతకు కిషోర వికాసం దోహద పడుతుద్నిని గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి.ఎస్.కుమార్ అన్నారు. సోమవారం స్థానిక కాఫీ హౌసులో నిర్వహించిన కిషోర వికాసం శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గున్నారు. మిషన్ వాత్సల్య లో అయన కిషోర వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయన మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమశాఖతో పాటు వైద్య ఆరోగ్య, విద్యా, సెర్ప్, పంచాయతీరాజ్ తదితర ప్రభుత్వ శాఖలతో పాటు, స్వచ్ఛంధ సంస్థలు కౌమార బాలబాలికల వికాసానికి కృషి చేయాలని కోరారు. గ్రామస్థాయిలో మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ వర్కర్లు, ఉపాధ్యాయులు కౌమార బాలికలకు ఆరోగ్యం, విద్య, రుతుక్రమం లో పరిశుభ్రత, పౌష్టికాహారం, ఉపాది కల్పన, బాల్యవివాహాల నిరోధంపై అవగాహన కల్పించాలని కోరారు. యువత సమాజానికి ఆదర్శంగా ఉండాలని చెప్పారు. సైబర్ నేరాలు వలన కలిగే నష్టాలను యువతకు అవగాహన కలిపించాలిని అన్నారు. డిఐఓ డా. సాధన మాట్లాడుతూ ఆహారం తీసుకునే ముందు తరువాత ప్రతీ ఒక్కరు చేతులు సుబ్రపరచు కోవాలన్నారు అందుకు ప్రతీ ఒక్కరిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ బాలిక రక్త హీనతకి గురికాకుండా బలమైన (న్యూట్రిషన్) ఆహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు ఐరన్ పోలిక్ ఆసిడ్ మాత్రలు సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. బాలికలు సక్రమంగా వినియోగించేలా చెర్యలు తెసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో దుంబ్రిగుడ ఎంపిడిఓ ప్రేమ సాగర్, హుకుంపేట ఎంపిడిఓ రామా దేవి, పాడేరు డివిజన్ సి డి పి ఓ లు మరియు సూపర్వైజర్ లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, విద్య శాఖా సిబ్బంది, ఎన్ జి ఒ లు, పంచాయితి రాజ్ సిబ్బంది మరియు సర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

# తాజాతో మాజీ...చూపరులకు భలే క్రేజీ..!

## కిడారి శ్రావణ్ కుమార్‌ను అభినందించిన ఎంవివి ప్రసాద్

కొయ్యూరు నవంబర్ 18 ప్రభాతవార్త



తాజా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌తో మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి ప్రసాద్ భేటీ అయిన సన్నివేశం చూపరులకు భలే క్రేజీని మిగిల్చింది. రాష్ట్ర జిసిసి చైర్మన్గా నియమింపబడిన టిడిపి అరుకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సోమవారం విశాఖపట్నంలోని జీసీసీ ప్రధానకార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అయితే జిసిసి చైర్మన్ పదవిపై ఆశపెట్టుకొని, అనూహ్య రీతిలో భంగపడిన టిడిపి నేత, జీసీసీమాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై, నూతన చైర్మన్ శ్రవణ్ కుమార్ ను ప్రత్యే కంగా అభినందించారు. ఈ దృశ్యం చూపరులను, ముఖ్యంగా టిడిపి అభిమానులను, కార్యకర్తలను ఆసక్తికి గురిచేసింది. కార్యక్రమంలో టిడిపి నేత ఉండా నాగేశ్వరరావు, చక్రి తదితరులు పాల్గొన్నారు.

### జీసిసి చైర్మన్ ప్రమాణ స్వీకారానికి మండల జిసిసి బిఎం, సిబ్బంది

ఇదిలా ఉండగా సోమవారం విశాఖపట్నంలో జరిగిన జిసిసి నూతన చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కొయ్యూరు జిపిసిఎం సొసైటీ మేనేజర్ ఎస్.విజయ్ కుమార్, అకౌంటెంట్ జి.మల్లేశ్వర రావు, డిఇఓ పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్‌ని కలిసిన టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి లక్ష్మణరావు

చింతపల్లి,నవంబర్ 18, ప్రభాతవార్త



గిరిజన సహకార సంస్థ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కిడారి శ్రావణ్ కుమార్‌ని టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు మర్యాద పూర్వ కంగా కలిశారు. సోమవారం జిసిసి ప్రధాన కార్యాల యంలో కిడారి శ్రావణ్ కుమార్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రావణ్ కుమార్‌ని లక్ష్మణరావు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిసిసి పురోగతికి ప్రత్యేక కృషి చేయాలని లక్ష్మణరావు కోరారు.

# జీసీసీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన విజయభాస్కర్

రంపచోడవరం.నవంబర్ 18 ప్రభాతవార్త



జీసీసీ చైర్మన్‌గా ప్రమాణం స్వీకారం చేసిన కిడారి శ్రావణ్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రంప చోడవరం తెలుగు యువత అధ్యక్షుడు విజయ భాస్క ర్. సోమవారం జిసిసి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా విశాఖపట్నం జీ.సి.సి కార్యాలయంలో కిడారి శ్రావణ్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటు నియో జక వర్గ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం

రంపచోడవరం, నవంబర్ 18,ప్రభాతవార్త



వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులన్నీ వేగవంతంగా పనులు పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం సంబంధిత ఇంజనీర్లను ఆదేశిం చారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో గిరిజన సంక్షేమ శాఖ, పంచాయితీరాజ్ శాఖ, గృహ నిర్మాణ శాఖ, ఏపీ ఈపీడీసీఎల్, రోడ్లు భవనాల శాఖ, గ్రామీణ త్రాగునీటి శాఖ, పిఐ యు ఇంజనీర్లతో మంజూరై ప్రారంభమైన పనులు వేగవంతంగా పనులు పూర్తి చేసే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏడు మండలాల్లో కరెంట్ సౌకర్యం కొరకు కరెంట్ మీటర్ లేని గృహాలను గుర్తించి నివేదిక సమర్పించాలని సంబంధిత ఇంజనీర్లను ఆయన ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా గృహాలకు సోలార్ రూఫ్ టాప్ విద్యుత్తు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ రాయితీతో ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ కు సంబంధించిన ఇంజనీర్లు ఎంతమంది ఉన్నది సిబ్బంది ఎంతమంది ఉన్నది డేటా తయారు చేసి సమర్పించాలని ఆయన అన్నారు. ఎవరైనా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అభివృద్ధి పనుల పై అలసత్వం వహించిన ఎడల శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన అభివృద్ధి పనులు నిబంధనల ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని వివిధ ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన ఇంజనీర్లను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాస రావు, రవికుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య, గౌతమి, శ్రీనివాసరావు, మల్లికార్జున రావు, దివాకర్, సాయి సతీష్, శివ, ఏఈలు సత్యనారాయణ, నాగరాజు, దొరబాబు, పి. వెంకటరమణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పి.హెచ్.సిల ద్వారా సేవలు నిర్వహించాలి

## 104 ఎం.ఎం.యు ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

కొయ్యూరు నవంబర్ 18 ప్రభాతవార్త



104 సర్వీసులను ప్రభుత్వం గతంలోలాగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మె చేస్తున్న 104 ఎంఎంయూ సిబ్బంది యూనియన్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందించి, తమ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ఇందులో భాగంగా రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలంనకు మెమొరాండాన్ని అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రతి నెల సక్రమంగా వేతనాలు చెల్లించాలని, 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఈఓలకు ఉద్యోగ భధ్రత కల్పించాలని, జీవో నెంబర్ 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మూడు సంవత్సరాలుగా యాజమాన్య నిర్లక్ష్యంతో నిలిచిపోయిన ఇంక్రిమెంట్లను, ఏరియర్స్ రూపంలో అందించాలని, వాహనాలకు ఫిట్నెస్ ఇన్సూరెన్స్ లు వెంటనే చేయించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లను వెలియబుచ్చారు. కాగా సిబ్బంది చెప్పిన సమస్యలను తమవంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని సర్పంచ్ పీతా సింహాచలం వారికి హామీ ఇచ్చారు.

# ఏజెన్సీ పరిధిలో 28 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రంపచోడవరం, నవంబర్ 18: ప్రభాతవార్త



ఏజెన్సీలోని గిరిజన రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారుల దగ్గర మోస పోకుండా అన్ని మండలాల్లో ధాన్యం కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిం దని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్‌తో, ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారితో, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లతో, మండల వ్యవసాయ శాఖ అధికారులతో గిరిజన రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎక్కడికక్కడ కొనుగోలు చేసే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహా చలం మాట్లాడుతూ ఏజెన్సీలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారుల దగ్గర మోసపోకుండా దేవిపట్నంలోని ధాన్యం కొలుగోలు కేంద్రం ఈనెల 19వ తారీకు మంగళవారం నుండి ప్రారంభమవు తుందని ఆయన తెలిపారు. అడ్డతీగల మండలంలోని మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, దేవిపట్నం మండలంలోని నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గంగవరం మండలంలోని నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మారేడుమిల్లి మండలంలోని ఒక ధాన్యం కొనుగోలు కేంద్రం, రాజవొమ్మంగి మం డలంలోని ఆరు ధాన్య కొనుగోలు కేంద్రాలు, రంపచోడవరం మండలంలోని ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వై.రామవరం మండలం లోని నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొత్తం రంపచోడవరం ఏజెన్సీలో 28 ధాన్యం కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలో రైతులు పండించిన పంటలన్నీ కోతులు పాడు చేయుచున్నాయని అదేవిధంగా కోతురు నివారణ కొరకు సూచనలు సలహాలు వ్యవసాయ శాఖ అధికారులను, ఉద్యానవన శాఖ అధికారులను, పశు సంవర్ధక శాఖ అధికా రులను అడిగి తెలుసుకున్నారు. కోతులు నివారణ కొరకు పైలెట్ ప్రాజెక్టుగా సోలార్ పెంచింగ్ ఏర్పా టు కొరకు ఒక గ్రామాన్ని ప్రతిపాదించాలని ఆయన అన్నారు. పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ప్రాజెక్ట్ ఉద్యానవన శాఖ అధికారి కె. చిట్టిబాబు, ఏ ఎస్ ఓ విజయ భాస్కర్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు కె.సావిత్రి, సిహెచ్ కెవి చౌదరి, మండల వ్యవసాయ శాఖ అధికారులు కె. లక్ష్మణ్, ఉషారాణి, వెంకటేశ్వర్లు, స్రవంతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో వణికిస్తున్న చలి

చింతపల్లి,నవంబర్ 18, ప్రభాతవార్త



చింతపల్లిలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నా యి. సోమవారం చింతపల్లిలో 14. 5 కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు స్థానిక ప్రాంతీయ వ్యవసాయ ప్రాంతీయ వ్యవసాయ స్థానం ఏడిఆర్ వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. గిరిజన ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రతల నమోదు అవుతుండడంతో చలి తీవ్రత పెరిగింది. ఉదయం రాత్రి మంచు అధికంగా కురుస్తుంది. ఉదయం 9 గంటల వరకు మంచు గ్రామాలను విడడం లేదు.

# అరకు ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి భ్రమ్మాజిరావు సూచించారు. సోమవారం ఆయన అరకు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నా భోజన పథకం పరిశీలించారు.10 వ తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పరచాలని, వారానికి ఒకసారి అసెస్మెంట్స్ నిర్వహించి పరిశీలించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. అలాగే పాఠశాల రిజిష్టర్లు తనిఖీ చేశారు. అపార్ ప్రోగ్రాస్ ఎంతవరకు పూర్తి చేసారని ప్రధానోపాధ్యాయులు ఎం. జాన్ ని అడిగి తెలుసుకున్నారు. ఒకేషనల్ విద్య, ఐటి మరియు అగ్రికల్చర్ రికార్డ్స్ చూసి అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఇక సింగవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

కొయ్యూరు నవంబర్ 18 ప్రభాతవార్త



మండలంలో ఇంతవరకు ఉన్న చింతలపూడి, శరభన్నపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు నూతనంగా మండలంలోని చీడిపాలెం పంచాయితీ, సింగవరంలో నూతనంగా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్టు మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సింగవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై గత ఏడాది ప్రతిపాదనలు పంపడం జరిగిందని వివరించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలని ఏవో ఉమాదేవి కోరారు. కాగా మండలంలోని గంగవరం, కొయ్యూరులలో మంగళవారం ఖిపోలం పిలుస్తుందిఖి కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతులు విధిగా పాల్గొని వారి వ్యవసాయ సాగు సమస్యలను చేయవచ్చునని ఆమె కోరారు.

# జిసిసి రాష్ట్ర చైర్మన్‌కు అభినందనలు తెలిపిన పాంగి రాజారావు

డుంబ్రిగుడ, నవంబర్ ప్రభాతవార్త



రాష్ట్ర జిసిసి చైర్మన్ నియమితులైన కిడారి. శ్రావణ్ కుమార్ కు అల్లూరి జిల్లా భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షుడు పాంగి. రాజారావు పుష్పగుచాలందిస్తూ అభినందించారు. పాంగి రాజారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మన్య ప్రాంతంలోని ప్రజాసేవకు అంకితం అవుతూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో గిరి పుత్రుడు కిడారి. శ్రావణ్ కుమార్ కు కూటమి ప్రభుత్వం రాష్ట్ర జీసిసి చైర్మన్గా నియమించడం ఎంతో శుభ పరిమాణం అని రాజారావు కొనియాడారు. ముఖ్యంగా గిరిజన సహకార సంస్థలోని గిరిజనులు పండించే అనేక రకాల అపరాల విక్రయాల్లోని దళారుల ముసుగులో పడి గిరిజనులు కష్టాన్ని నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గిరి పుత్రుల కష్టానికి తగ్గ ఫలితాన్ని అందించే విధంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఆకాంక్షించారు. కూటమి నాయకులు బిసాయి. మూర్తి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కొర్ర గాసి పాండురంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శాఖ గ్రంధాల్లో మ్యూజికల్ చైర్స్ పోటీలు

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 18ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న శాఖ గ్రంధాలయంలో లైబ్రరీ అధికారిని శెట్టి సునీత ఆధ్వర్యంలో సోమ వారం చైర్స్ మ్యూజికల్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారి శెట్టి సునీత మాట్లాడుతూ ఈ శాఖ గ్రంధాల వారోసుల సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని అని అన్నారు.

# చికిలింతలో హైందవ శంకారావం సభ

రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త



చికిలింత గ్రామంలో హైందవ శంకారావం సభ సోమవారం జరిగింది. ఈసందర్భంగా వనవాసీ ధర్మ రక్ష సమితి పెద్దలు చిలుకూరి రాధాకృష్ణ, పద్మావతి, మిత్ర బృందం హాజరైనారు. రాధాకృష్ణ మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5 తేదీన విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభకు అందరమూ పాల్గొనదామని పిలుపు నిచ్చారు. మన దేవాలయాలను మనమే కాపాడు కొందామని పద్మావతి అన్నారు. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించేలా, దేవాలయా ల్లో నిర్వ హణలో సంస్కరణలు మార్పు కొరకు ప్రతీ గ్రామాల్లో ఉన్న హిందువు బంధువులు అందరూ కదలాలని రాధాకృష్ణ అన్నారు. వచ్చే నెల ఒకటో తేదీన అన్ని మండలాల్లో హిందూ సమ్మేళన కార్యక్రమాలను చేయాలన్నారు. గ్రామ పెద్దలు కాకర. శంకురమయ్య చికిలింత సర్పంచ్ కె.సూరిబాబు, వంచంగి మాజీ సర్పంచ్ తమదాల సత్యనారాయణ లోదొడ్డికి చెందిన కోటంశెట్టి సత్యనారాయణ, కొప్పిలి శ్రీనివాస్ రెడ్డిలతో కరపత్రాలు అవిష్కరణ చేయడం జరిగింది. సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ చోడి శివకృష్ణ డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాధరెడ్డి పాల్గొన్నారు

# విద్యార్థినులకు జుత్తు కత్తిరించడంపై నివేదిక కోరిన ఏపి ఎస్సిపిసిఆర్

పాడేరు,నవంబర్18, ప్రభాతవార్త

జిల్లాలోని జి.మాడు గుల కేజీబివి పాఠశాల పాఠశాల ప్రిన్సిపల్ ఇటీవల విద్యార్థినులకు జుత్తు కత్తిరించడం వ్యవహారం వివిధ పత్రికల్లో వార్తలు ప్రచురితం కావడంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సీరియస్ అయింది,దీనికి సంభందిత వివరాలు నివేదికను త్వరితగతిన తమ కమిషన్ కు అందించాలని సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్టు కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు గొండు సీతారాం తెలిపారు. ఈ సందర్భంగా వీరిరువురూ మాట్లాడుతూ విద్యార్థినులపై ఇటువంటి క్రమ శిక్షణా చర్యలు పేరిట మానసిక వేధింపులు తగవని అన్నారు,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్,జిల్లా అధికార అధికార యంత్రాంగం సమర్పించే నివేదిక ఆధారంగా సంభందిత వ్యక్తులపై క్రమ శిక్షణా చర్యలుతో పాటు వివిధ క్రిమినల్ చర్యలకు సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు.




# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

డుంబ్రిగుడ,రూరల్ నవంబర్ 18, ప్రభాతవార్త



విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి భ్రమ్మాజిరావు సూచించారు. సోమవారం ఆయన అరకు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నా భోజన పథకం పరిశీలించారు. 10 వ తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పరచాలని, వారానికి ఒకసారి అసెస్మెంట్స్ నిర్వహించి పరిశీలించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. అలాగే పాఠశాల రిజిష్టర్లు తనిఖీ చేశారు. అపార్ ప్రోగ్రాస్ ఎంతవరకు పూర్తి చేసారని ప్రధానోపాధ్యాయులు ఎం. జాన్ ని అడిగి తెలుసుకున్నారు. ఒకేషనల్ విద్య, ఐటి మరియు అగ్రికల్చర్ రికార్డ్స్ చూసి అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాశాఖాధికారి భ్రమ్మాజిరావు సూచించారు. సోమవారం ఆయన అరకు ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నా భోజన పథకం పరిశీలించారు.10 వ తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పరచాలని, వారానికి ఒకసారి అసెస్మెంట్స్ నిర్వహించి పరిశీలించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. అలాగే పాఠశాల రిజిష్టర్లు తనిఖీ చేశారు. అపార్ ప్రోగ్రాస్ ఎంతవరకు పూర్తి చేసారని ప్రధానోపాధ్యాయులు ఎం. జాన్ ని అడిగి తెలుసుకున్నారు. ఒకేషనల్ విద్య, ఐటి మరియు అగ్రికల్చర్ రికార్డ్స్ చూసి అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# బీహార్‌లో ప్రధాని మోడీతో మాట్లాడిన గిరిజన గంగమ్మ దంపతులకు ఘన సన్మానం

అరకులోయ, నవంబర్ 18, ప్రభాతవార్త



బీహార్‌లో ఈనెల 15 వ తేదీన జరిగిన భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమం లో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో నేరుగా మాట్లాడి, గిరిజన సమస్యలపై ప్రస్తావించిన మండలంలోని కొత్త భళ్ళు గుడ పంచాయతీకి చెందిన స్వామి గంగమ్మ దంపతులను సోమవారం గ్రామస్తులు, పంచాయితీకి చెందిన పెద్దలు ఘనంగా సత్కరించారు. స్వాభి గంగమ్మ మాట్లా డుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో నేరుగా మాట్లాడడం ఎంతో ఆనందంగా చెప్పారు. ముఖ్యం గా గిరిజన ప్రాంత ఉత్పత్తులు, అభివృద్ధి, సమస్యలపై ప్రధానికి గిరిజనుల తరపున తెలియజేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. గత సంవత్సరం భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా, అల్లూరి జిల్లా కొత్త బళ్ళుగూడ గ్రామంలో జరిగిన పీఎం జన్మన్ ప్రోగ్రాంలో వర్చువల్‌గా ప్రధానితో గిరిజనుల అభివృద్ధి కోసం మాట్లాడటం జరిగిందని, నాడు ప్రధాని ఎంతగానో మెచ్చుకున్నారన్నారు. అలాగే గత నెల ఝార్ఖండ్లో మరియు ఈనెల 15 వ తారీకున బీహార్ లో జరిగిన బిర్సా ముండా జయంతి కార్యక్రమంలో ప్రధానితో నేరుగా మాట్లాదే అవకాశం వచ్చిందని చెప్పారు. కాగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా గిరిజన ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. మోటో, ట్రై ఫెడ్ సంస్థల ఆధ్వర్యంలో పాడేరు ప్రాజెక్టు అధికారి అభిషేక్ ప్రత్యేక శ్రద్ధతో గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. గిరిజన ప్రాంత పివిటిజి గ్రామాలకు అన్ని సౌకర్యాలు కలిగించేలా చర్యలు జరుగుతున్నా యని, గిరిజన ప్రాంత ఉత్పత్తులైన కాఫీ, మిరియాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చి మంచి గిట్టు బాటు ధర వచ్చేలా ఇటువంటి సభల దోహద పడతాయన్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ కిమరియు మోట, ట్రైఫెడ్ సంస్థలకు స్వాభి గంగమ్మ గిరిజన పి విటిజి లతరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

# జాతీయ రహదారి పనుల్లో నష్టపరిహారం అందరికీ అందేలా కృషి : సబ్ కలెక్టర్ కల్పశ్రీ

రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త



జాతీయ రహదారి 516 ఈ నిర్మాణ పనుల్లో అందరికీ పరిహారం అందేలా కృషి చేస్తున్నట్లు రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ అన్నారు. 2022 సం. లో చేసిన సర్వేలో ఇంకా పరిహారం రాని వారికోసం రీసర్వే చేయించామని సబ్ కలెక్టర్ వెల్లడించారు. సోమవారం రాజవొమ్మంగి తహ సీల్దారు కార్యాలయంలో జాతీయ రహదారి పనుల్లో పరిహారం అందని వారి కోసం ప్రజావాణిని నిర్వహిం చారు. పరిహారం అందలేదని ఆందోళన చెందవద్దని సూచించారు. రీసర్వే లో గుర్తించిన వాటి పరిహారం కోసం ప్రతిపాదనలను పంపామన్నారు. దేవాలయాలకు కూడా ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. మండలంలో పరిహారం అందాలంటూ 10 మంది అర్జీలను సబ్ కలెక్టర్ కు అందించారు. ఈకార్యక్రమంలో సబ్ కలెక్టర్ కల్పశ్రీ, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దారు కరీముల్లా , సబ్ కలెక్టర్ కార్యాలయ డి.టి శ్రీధర్, ఆర్.ఐ చెల్లయ్యమ్మ, విఆర్వో లు నాగేశ్వరరావు, నానాజీ, భారతి, సూర్యాకాంతం, రామదాసు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్ట్ భర్తీకి నేడు ఇంటర్వ్యూ

చింతపల్లి,నవంబర్ 18: ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ అతిథి అధ్యాపక పోస్టుకి నేడు(మంగళవారం) ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.విజయభారతి తెలిపారు. ఎంఎస్సీలో 55శాతం మార్కు లతో పాస్ అయిన వారు అర్హులు అని చెప్పారు.నెట్,స్లెట్, పీహెచ్డీ చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

అరకులోయ, నవంబర్ 18, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా సోమవారం కళాశాలలో విద్యార్థినీలకు జీకే, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మూర్తి ముఖ్య అతిధి గా పాల్గొని విద్యార్థులకు భవిష్యత్ గురుంచి దిశానిర్దేశం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతి రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు గ్రంథాల యాలను సద్వినియోగం చేసుకొని, విజ్ఞానం పెంచుకోవాలని కోరారు. మొబైల్ ఫోన్ లను పరిమితం చేసి, గ్రంథాలను అపరిమితంగా చదివి గొప్పవారుగా నిలిచి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని, కన్న తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె.బాలరాజు, డాక్టర్ సుభాన్, విద్యార్థులు పాల్గొన్నారు

# పీఎం జన్‌మాన్ గృహాలకు ఐదు లక్షలు వరకు పెంచాలి

## ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన గిరిజన సంఘం నాయకులు

గూడెంకొత్తవీధి నవంబర్ 18 ప్రభాతవార్త




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పీవీటీజీలకు మంజూరు చేస్తున్న పిఎం జన్ మాన్ గృహాలకు ఐదు లక్షల వరకు పెంచాలని గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జీకేవీది మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత మార్కెట్లో గృహ నిర్మాణ పరికరాల రేట్లు అధికంగా ఉండడంతో ప్రభుత్వం అందిస్తున్న నిధులు గృహాల నిర్మాణానికి సరిపోవడంలేదని దీంతో గృహాల లబ్ధిదారులు అప్పులు చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గృహాలు మంజూరైన లబ్ధిదారులకు ముందుగానే నిధులు మంజూరు చేస్తే గృహాల నిర్మాణాలు వేగవంతంగా సులభంగా అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.గృహాలు మంజూరైన లబ్ధిదారులకు కనీసం బేస్మెంట్ నిర్మించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని దీంతో చాలామంది లబ్ధిదారులు గృహాలు మంజూరైనప్పటికీ నిర్మించుకోలేని పరిస్థితి ఉందన్నారు. అర్హులైన పివిటిజలకు అంత్యోదయ కార్డులను మంజూరు చేయాలన్నారు. మారుమూల గ్రామాలలో రహదారుల నిర్మాణానికి అటవీశాఖ అధికారుల అడ్డంకులు లేకుండా రహదారుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే అధికారులు స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు.గిరిజన సంఘం నాయకులు,మర్రి కామయ్య ఆదిమ జాతి సేవా సంఘం నాయకులు,ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను వేటాడటం మానవ ప్రాణాలకు ముప్పే : ఎస్.ఐ చిన్నబాబు



రాజవొమ్మంగి, నవంబరు 18, ప్రభాతవార్త

పొలాల్లో విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను వేటాడటం వలన మానవ ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అన్నారు. సోమవారం చికిలింత పంచాయితీ వెంకటనగరం గ్రామంలో పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం నేరమని అన్నారు. యువత మద్యం, మత్తు పదార్ధాలు జోలికి వెళ్లి ఉజ్వలమైన భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. సారా, గంజాయి సమాచారాన్ని తెలిపే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ. చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, గ్రామస్తులు, పోలీసులు పాల్గొన్నారు.

## అగ్రిసెట్లో సత్తాచాటిన వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థినులు

చింతపల్లి, నవంబరు 18 : ప్రభాతవార్త:



స్థానిక ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రికల్చర్ ఆర్గానిక్ పాలిటెక్నిక్ కళాశాల విద్యా ర్థునులు ఆగ్రిసెట్లో సత్తాచాటారు. ఉత్తమ ర్యాంక్లు సాధించిన ముగ్గురు విద్యార్థినులు ఏజీబీ ఎస్సీ సీట్లు సాధించినట్టు స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఆర్గానిక్ పాలిటెక్నిక్ కళాశాలలో 202324 విద్యాసం వత్సరంలో ఆగ్రికల్చర్ డిప్లొమా పూర్తి చేసుకున్న విద్యార్థినీలు అగ్రిసెట్ రాశారనీ, ఈమేరకు అగ్రిసెట్ లో విజయనగరం జిల్లా ఉనుకూరు గ్రామానికి చెందిన మెరుగుల శ్రావణి ద్వితీయ ర్యాంక్, పార్వతీపురం మన్యం జిల్లా కొరసరవానివలస గ్రామానికి చెందిన చల్ల కీర్తి ఏడవ ర్యాంక్, అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతపల్లి గ్రామ పంచాయతీకి చెందిన గెద్దం ఉమాలక్ష్మి ఎనిమిదోవ ర్యాంక్ సాధించార న్నారు. ఈ ముగ్గురు విద్యార్థులకు నైరా,బాపట్ల అగ్రికల్చర్ కళాశాలల్లో కేజీబీఎస్సీ ప్రవేశాలకు సీట్లు వచ్చాయన్నారు. తమకళాశాలకు చెందిన విద్యార్థినులు ఆగ్రిసెట్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి, ఏజీబీఎస్సీ సీట్లు సాదించడం సంతోషకరమని, విద్యార్థినులు, అధ్యాపకులను అభినందిస్తున్నామని తెలిపారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేధో సంపత్తి హక్కులపై ఆన్ లైన్లో అవగాహన సదస్సు

చింతూరు, నవంబర్ 18 ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం, వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నాగపూర్ లోని రాజీవ్ గాంధీ జాతీయ మేధో సంపత్తి నిర్వహణ సంస్థ సహకారంతో "మేధో సంపత్తి హక్కులు, పేటెంట్లు మరియు డిజైన్ ఫైలింగ్" అనే అంశంపై ఆన్ లైన్ లో అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం తెలియజేశారు. నాగపూర్ నుంచి రిసోర్స్ పర్సన్0గా పేటెంట్స్ మరియు డిజైన్ అసిస్టెంట్ కంట్రోలర్ డా. భరత్ ఎన్ సూర్యవంశీ,మేధో సంపత్తి హక్కులు(శిళి ) పేటెంట్లు మరియు డిజైన్ ఫైలింగ్ పై ఆన్లైన్ లో అధ్యాపకులకు,విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి మేధో సంపత్తి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, స్టార్టప్ ,ఎంట్రీ ప్రెన్యూర్ షిప్ అభివృద్ధికి నవ కల్పనలకు పేటెంట్స్ , రచనలకు కాపీ రైట్స్ అవసరమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన భౌతిక శాస్త్ర అధ్యాపకులు ముల్లి శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేక కళాశాలల నుండి సుమారు 200 మందికి పైగా అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు ఆన్ లైన్ వెబినార్ లో పాల్గొన్నారని తెలియజేశారు. అనంతరం అధ్యాపకుల విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి జి. హారతి వందన సమర్పణ చేశారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

వి.ఆర్.పురం, నవంబర్ 28, ప్రభాతవార్త



బాల్యం ఎంతో విలువైనదని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువులను కొనసాగించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వి.ఆర్.పురం ఎస్ ఐ సంతోష్ కుమార్ ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని సున్నంవారిగూడెం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో, మత్తు, మాదక ద్రవ్యాలు వాటి దుష్పరిణామాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నానాటికి పెరిగిపోతున్న మత్తు, మాదకద్రవ్యాల పట్ల ఎస్ఐ ఆందోళన వ్యక్తం చేశారు. యువత మత్తు, మాదక ద్రవ్యాలతో నేటి తరంతోపాటు భావి తరాలకు ఉన్న ప్రమాదాన్ని తెలుసుకొని, వాటి నిర్మూలనలో భాగస్వాములు కావాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. తద్వారా డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఇది పౌరులుగా మీ బాధ్యతని ఎస్ఐ గుర్తు చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంప్లు సద్వినియోగం చేసుకోండి : గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా అధికారి పీఎస్ కుమార్

పాడేరు,నవంబర్18, ప్రభాతవార్త

గ్రామ/వార్డు సచివాలయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి 22 వ తేదీ వరకూ(4 రోజులు) 26వ తేదీ నుండి 29వ తేదీ వరకూ(4 రోజులు) ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంప్లు సద్విని యోగం చేసుకోవాలని గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి శి.శీ.కుమార్ కోరారు. ఈ విడతలో గిరిజన సంక్షేమ శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు అనాధ శరణాలయాలకు ప్రాధాన్యత ఇచ్చి, ఆధార్ కార్డు లేని వారికి నమోదు చేయించడానికి కృషి చేయాలన్నారు. అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆధార్ కార్డు లేని 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా ఆధార్ కార్డు నిమిత్తం నమోదు చేయించాలని సూచించారు. ఆధార్ కార్డు లేని పిల్లల జాబితాలను మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ నమోదుతో పాటు, బయోమెట్రిక్ అప్డేట్స్, డాక్యుమెంట్స్ అప్డేట్ చేయించుకోవచ్చని తెలియచేసారు.

## పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష



గూడెంకొత్తవీధి నవంబర్ 18 ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు జమయ్యే ఖాతాలను పథకాల లబ్ధిదారులందరూ అప్డేట్ చేసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సూచించారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమీక్షించారు. గ్రామాలలో పథకాల లబ్ధిదారులకు అవగాహన కల్పించే బాధ్యతను కార్యదర్శులు చేపట్టాలని సూచించారు. మండలంలో మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టేలా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం 19వ తారీఖు నుండి వచ్చే నెల పదవ తారీకు వరకు నిర్వహించాలని ఆదేశించారు.పరిసరాల పరిశుభ్రతపై గ్రామాలలో అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలన్నారు.జనన ధ్రువకర పత్రాలను నియమ నిబంధనలకనుగుణంగా చేయాలన్నారు.పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో యువకుడి దారుణ హత్య

నర్సీపట్నం, నవంబర్ 18,ప్రభాతవార్త:

నర్సీపట్నం మున్సిపాలిటీ కొత్తవీధిలో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికంగా నివాసం ఉంటున్న సర్వసిద్ధి నాగేశ్వరరావు(నారు) అనే యువకుడు హత్య చేయబడ్డాడు. రౌడీ షీటర్ బండారు. సంతోష్ కొత్తవిది తెలుగుదేశం పార్టీకి చెందిన యువ నాయకుడు కొండబాబు ఈ హత్యకు పాల్పడ్డారని, వీరిపై కేసు నమోదు చేశామని నర్సీపట్నం డిఎస్పి మోహన్ వెల్లడించారు. సంఘటనా స్థలంలోనే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగిన మైకంలో గొడవ పడ్డారని తెలిపారు. హత్యకు గురైన నాగేశ్వరరావు మరో ఇద్దరు స్నేహితులను తన ఇంటికి భోజనానికి పిలిచాడని చెప్పారు. వీరు గురందరపాలెం రోడ్డులో మద్యం సేవించి నర్సీపట్నం కొత్తవీధిలో ఉన్న నాగేశ్వరరావు ఇంటికి వచ్చారన్నారు. నాగేశ్వరరావు ఇంటికి వెళ్లే మార్గంలో సంతోష్, కొండబాబు కూడా మద్యం సేవిస్తూ ఉన్నారని తెలిపారు. సమయంలో అక్కడ వీరి మధ్య గొడవ జరిగిందన్నారు. వెంట వచ్చిన స్నేహితులు నచ్చజెప్పి, నాగేశ్వరరావుని తీసుకొని ఇంటికి వెళ్లిపోయారు. తిరిగి వస్తున్న సమయంలో నాగేశ్వరావు స్నేహితులను బండి ఆపి, మళ్లీ ఎందుకు వస్తున్నారని రౌడీ షిటర్ బండారు సంతోష్ మెడపై సిగరెట్లో కాల్చాడు. అక్కడి మంది నాగేశ్వరావు ఇంటికి వెళ్లి సంతోష్, కొండబాబులు, తమను బండి ఆపి సిగరెట్ కాల్చారని చెప్పారు. ఆవేశంతో నాగేశ్వరావు వారి వద్దకు వచ్చి గొడవ పడ్డాడు. ఈ గొడవలో నాగేశ్వరరావు హత్యకు గురయ్యాడని డీఎస్పీ మోహన్ వివరించారు. నాలుగు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి హంతకుల కోసం గాలిస్తున్నామన్నారు. వీరిని అరెస్ట్ చేస్తామని చెప్పారు. ప్రజలు అపోహ పడవద్దని పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నామని చెప్పారు. అనుమానితులు, రౌడీ షీటర్లపై నిఘా పెంచుతామని అన్నారు. రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హత్య సంఘటన జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే నర్సీపట్నం డిఎస్పీ మోహన్ రావు, సీఐ గోవిందరావు సంఘటన స్థలానికి వెళ్లారు. సోమవారం ఉదయం నర్సీపట్నం టౌన్ సీఐ గోవిందరావు క్లూస్ టీం తీసుకొని మరోసారి హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. నాగు నర్సీపట్నంలో ప్రైవేట్ ఎలక్ట్రిషియ పని చేసుకుంటున్నాడు. నాగేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. జరిగిన హత్య ఘటనతో సోమవారం ఉదయం నర్సీపట్నంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద మృతుని బంధువులు, స్థానిక ప్రజలు జైతాయించారు. ఏరియా ఆసుపత్రి ముందు. కూడా జైరాయించి నినాదాలు చేశారు. తి దీంతో పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. టౌన్ సీఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతమ్మ వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మృతుని బంధువులతో చర్చలు జరిపారు. చాలాసేపు నచ్చ చెప్పడానికి ప్రయత్నించారు. హంతకులను అరెస్ట్ చేస్తామని పోలీసులు స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## సాంబమూర్తి, వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి క్రరి సాయికృష్ణ



విశాఖపట్నం , నవంబరు 18, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ సాంబమూర్తి స్వామి శూలముల మహోత్సవం సందర్భంగా దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, నాగులపల్లిలో సాంబమూర్తి స్వామివారిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి క్రరి సాయికృష్ణ. అలాగే మూడో సోమవారం సందర్భంగా టి. సిరసపల్లి వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. వీరితోపాటు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, దొరమ్మ నాయుడు, మహేష్,మోహన్,గణేష్, శ్రీరామ్ మూర్తి,దేవత నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరు పార్కుకు నిలిచిన విద్యుత్ సరఫరా..

గొలుగొండ నవంబర్ 18, ప్రభాతవార్త

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పార్కుకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో పార్కు లో తాగునీరు అందకపోగా రాత్రి సమయాల్లో చీకట్లో కమ్ముకుంటున్నాయి. విద్యుత్ సరఫరా లో తలెత్తిన సమస్యలు పరిష్కరించి విద్యుత్ సరఫరా మెరుగుపరచాలని కోరుతున్నారు. కార్తీక్ మాసం కావడంతో అధిక మొత్తంలో పర్యాటకులు వస్తున్నారని మెమోరియల్ హాల్లో లైట్లు లేకపోవడం, సాయంత్రం వేళలో పార్క్ మొత్తం చీకటమైయంగా ఉంటుందని అక్కడ పనిచేస్తున్న పరిచారుకులు తెలిపారు.

## వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్పై అవగాహన కార్యక్రమం

ఎలమంచిలి నవంబర్ 18 ప్రభాతవార్త



ఎలమంచిలి జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ ద్విచక్ర వాహనదారులు, వాహన డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, వాహనానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని, ముఖ్యంగా ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు అధిక స్పీడ్తో వాహనాన్ని నడపరాద ని తెలియజేశారు. జాతీయ రహదారిపై వాహన డ్రైవర్లకు వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేయరాదని నిర్దేశించిన ప్రదేశాల్లోనే వాహనాలు నిలవాలని తెలిపారు. ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

## గ్రంధాలయంలో వక్తృత్వ పోటీలు



నర్సీపట్నం, నవంబర్ 18,ప్రభాతవార్త:

నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయాధికారి పి.దమయంతి ఆధ్వర్యంలో సోమవారం ఆకస్మికంగా సంభవించే విపత్తులు ఎదుర్కోవడం ఎలా అన్న విషయంపై ఇంటర్ విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించారు. ఈ పోటీలకు ప్రభుత్వ బాలురు, బాలికల జూనియర్ కళాశాల, రిషి కళాశాలల నుంచి 20 మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థిని సాయిదీపిక మాట్లాడుతు ఆకస్మికంగా సంభవించిన వివిధ వరదలు, తుఫాన్లు వాటిని ప్రభుత్వం ఎలా ఎదురుకున్నదో వివరిస్తూ రాబోవు విపత్తులకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. మరో విద్యార్థి కిరణ్ మానవుడి వలన జరుగు వివత్తులు, వాటిని నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించాడు. మధు ప్రియాంక పర్యావరణం పట్ల ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు తద్వారా విపత్తులు నివారణ వివరించారు. ఈ కార్యక్రమంనకు న్యాయ నిర్ణేతలుగా సివి.కనకరాజు (ఎస్ఎ, ఈఎజి, బుచ్చంపేట), రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సి.ప్రభాకర్లు వ్యవహరించారు. గ్రంథాలయాధికారి మాట్లాడుతూ విజేతలకు ఈ నెల 20న వారోత్సవాల ముగింపు సమావేశంలో బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.

## ట్రస్ట్ అస్యూరెన్స్ రిపోర్ట్ ఆవిష్కరించిన మీషో

ఆరిలోవ, నవరంబర్ 18, ప్రభాతవార్త

ఇ-కామర్స్ మార్కెట్ప్లేస్ అయిన మీషో తన ట్రస్ట్ అస్యూరెన్స్ రిపోర్ట్ రెండవ ఎడిషన్ను ఆవిష్కరించిందని మీషో యొక్క చురుకైన చర్యలు, భద్రత, వినియోదారు విశ్వాసాన్ని పెంపొందించడానికి నిరంతర ప్రయత్నాలను నివేదిక పరిశీలిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు. సాంకేతిక ఆవిష్కరణలు, పరిశ్రమ నిపుణులతో సహకారం, పటిష్టమైన భద్రతా చర్యలను అమలు చేయడం ద్వారా మీషో తన వినియోగ దారులకు సురక్షితమైన విశ్వసనీయమైన ఇ-కామర్స్ ప్లాట్ఫారమ్గా పేరు తెచ్చుకుందన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ సౌరభ్ పాండే మాట్లాడుతూ మీషో యొక్క వ్యూహంలో కీలకమైన భాగం ప్రాజెక్ట్ విశ్వాస్ ఇది కస్టమర్లు, విక్రేతల భద్రతకు మీ నిబద్ధతను ప్రదర్శించడానికి వివిధ పద్ధతులను కలిగి ఉన్న విస్తృత చొరవ. అధునాతన సాంకేతికతలను ఉపయోగించుకోవడం ద్వారా ప్రత్యేక ఏజెన్సీలు, కన్సల్టెంట్లతో సహకరించడంతో పాటు కఠినమైన ఆన్-గ్రౌండ్ ఆడిట్లను నిర్వహించడం ద్వారా మేము మోసాల నివారణలో వక్రరేఖ కంటే ముందు ఉండేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

## అపోలోలో ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే

ఆరిలోవ, నవంబర్ 18, ప్రభాతవార్త



ఆరిలోవ అపోలో హాస్పటల్స్లో ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలోలో నియోనాటాలజిస్టులు, పీడియాట్రిస్టులు, నర్సింగ్ సిబ్బంది, ప్రీమెచ్యూర్ బేబీల సంరక్షణ, మాతృక పంపెకం, ఆరోగ్య సంబంధిత విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.అపోలో వైద్యనిపుణులు మాట్లాడుతూ ప్రేమ, సహాయం, శ్రద్ధతో ప్రీమెచ్యూర్ బేబీలకు కావల్సిన ప్రత్యేక సంరక్షణ అందించడం ఎంతో అవసరమని, సమాజంలో అవగాహన పెంచి, చిన్న పిల్లల ఆరోగ్య పరిస్థితులను మెరుగు పరచడానికి కట్టుబడి ఉన్నామన్నారు. అపోలో వైద్యులతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిఐడి ఆధ్వర్యంలో ఎస్.టి.,ఎస్.సి.చట్టాలపై అవగాహన సదస్సు

### ముఖ్య అతిధిగా ఐటిడిఎ పివో - ఓయస్డి



చింతూరు నవంబర్ 15 ప్రభాతవార్త

సిఐడి ఆధ్వర్యంలో సోమవారం చింతూరు ఐటిడిఎలో యస్.టి.యస్.సి చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతూరు ముఖ్య అతిథిగా చింతూరు ఐటిడిఎ పివో అపూర్వభరత్ ,చింతూరు ఓయస్డి పంకజ్కుమార్ మీనా అడిషనల్ యస్.పి.సి.ఐ.డి.అస్మఫర్వీన్లు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ముఖ్య అతిధులు నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరాజ్యాంగం నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ ఎన్నో ఒడిదుడుగులను ఎదుర్కొని,బలుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో చట్టాలను పొందుపరిచారని,వాటి ఫలితాలు నేడు సమాజంలో కనిపిస్తున్నాయని వారు అన్నారు.అనరతం యస్.టి,యస్.సి.చట్టాలు వాటిని ఎలా ఉపయోగించుకోవాలి,ఈ తెగలకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు,చట్టాలు,వాటివల్ల కలిగే ప్రయోజనాలు వంటి అంశాలను పి.రవికుమార్ పిపి రంపచోడవరం,టి.రవీంద్రా పిపి,తదితరులు అవగాహన కల్పించారు.యస్.సి.,యస్.టి.తెగలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎలా స్పందించాలి,ఆ సమస్య పరిష్కారానికి ఎవరిని సంప్రదించాలి,ప్రభుత్వం,రాజ్యాంగ బద్దంగా వారికి కల్పించిన హక్కులు,ఆ హక్కులను వారు ఎలా వినియోగించుకోవాలి,ఆర్థిక సంబంధమైన అంశాల నుంచి ఎలా బయట పడాలి వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాలకు చెందిన యువతి,యువకులు,చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్దిని విద్యార్థులు,ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్ధిని విద్యార్థులు చింతూరు జెడ్పిటిసి చిచ్చడి మురళి,సర్పంచ్ కన్నారావు,చింతూరు డిగ్రీ కళాశాల ప్రదానా చార్యులు రత్నమాణిక్యం ,వివిధ శాఖల అధికారులు,రాజమండ్రి సిఐడి సర్కిల్కు చెందిన సిఐలు,యస్.ఐ.లు వారి సిబ్బంది,చింతూరు యస్.ఐ.రమేష్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కూనవరం నవజాతి శిశువు కేంద్రంలో బరువు తక్కువ శిశువుకు మెరుగైన వైద్యసేవలు

### 10 రోజుల్లోనే కోలుకున్న శిశువు -మెరుగైన వైద్య సేవలందించిన వైద్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు



కూనవరం, నవంబర్ 18, ప్రభాతవార్త:

కూనవరం నవజాతి శిశువు కేంద్రంలో బరువు తక్కువతో జన్మించిన శిశువుకు స్థానిక వైద్యులు మెరుగైన వైద్య సేవలను అందించి ఆ శిశువును ప్రాణాపాయం నుండి కాపాడిన సంఘటన ఇది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చింతూరు మండలం లక్కవరం గ్రామానికి చెందిన పూసం ధనలక్ష్మి సెప్టెంబర్ 3న మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది. పుట్టిన ఆ శిశువు కేవలం 2.800 కిలో మాత్రమే ఉండటం మరియు రోజులు గడుస్తు్న్న కొద్ది ఇంకా బరువు తగ్గడంతో పాటు ఆరోగ్యం క్షీణించడం జరిగింది. 66 రోజులైనా ఆ శిశువు ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో తల్లిదండ్రులు కూనవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో నున్న నవజాతి శిశు కేంద్రంలో ఈనెల 9వ తేదీన చేర్చడం జరిగింది. ఆ శిశువును కేంద్రంలో చేర్పించే సమయంలో కేవలం 2 కిలోల 30 గ్రాములతో ప్రాణాపాయ స్థితిలో ఉంది. దీంతో ఇక్కడి వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కేవలం 10 రోజుల్లోనే 3 కేజీల 100 గ్రాములు బరువు పెరగడంతో పాటు, ఆరోగ్యవంతంగా ఆ శిశువుకు మెరుగైన వైద్యాన్ని అందించి సోమవారం రోజున డిశ్చార్జి చేయడం జరిగింది. తమ బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతంగా చేసి పునర్జన్మ ప్రసాదించిన వైద్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్బాబు, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ప్రజ్వల, పిడియాక్రిషన్ డాక్టర్ కార్తీక్, గైనకాలజిస్ట్ డాక్టర్ పి.శ్వేత, డాక్టర్ తేజ, ఎస్ఎన్సియు స్టేట్ జోనల్ మేనేజర్ అమీర్ అహ్మద్, ఎస్ఎన్సియు సిబ్బంది కె.ఇందు, సాయమ్మ, దుర్గమ్మ, శ్రీవల్లి, మౌనిక, సత్యపావని, బద్రకాళి తదితరులు పాల్గొన్నారు. ఈ శిశువు ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పుల్లయ్య వివరాలు తెలుసుకుని పలు సూచనలు అందించారు.

## పార్టీకోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తి వేగి గోపి

కశింకోట, నవంబర్ 18, ప్రభాతవార్త



తెలుగు దేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తి వేగి గోపి అని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రాంకీ పేర్కొన్నారు.మండల మాజీ వైస్ ఎంపీపీ, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు వేగి గోపి జన్మదిన సందర్భంగా సోమవారం జరిగిన జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. గోపీ చేత కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించారు. సాలువతో, పూలదండలతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ గోపి వ్యక్తిగతంగా పార్టీ నుండి ఏది కోరడం నేను చూడలేదని ఎప్పుడు మండలానికి కావలసిన అభివృద్ధి పనులు కోసం మాత్రమే శాసన సభ్యులు రామకృష్ణ, కూటమి పెద్దలను కలవడం చూశానని తెలిపారు. ఇలా తన కోసం కాకుండా ప్రజలకోసం పనిచేసే నాయకుడు గోపి అన్నారు.ఎన్నికల సమయంలో కొణతాల గెలుపుకు కూటమి విజయం కోసం గోపి పని చేసిన తీరు అభినందనీయం అన్నారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళీ ధర్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు ఉగ్గిన రమణ మూర్తి,నయణంశెట్టి రమణ రావు, సిదిరెడ్డి శ్రీనివాసరావు, కాండ్రేగుల సతీష్ కుమార్, క్రరీ వెంకట సత్యనారాయణ, బాబర్, జనసేన నాయకులు దూలం గోపి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ హరి ఈశ్వరరావు మాట్లాడుతూ గోపి సార్వత్రిక ఎన్నికల్లో చేసిన సేవలు అభినందనీయం అన్నారు. ఇలాంటి వ్యక్తికి ఉన్నత పదవులు రావాలని కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం కూటమి నాయకులు, మిత్రులు, గోపీకి జన్మదిన శుభాకాంక్షలు అందజేసి పూలమాలలతో, శాలువాలతో సత్కరించారు. వచ్చిన అతిథులకు స్వీట్స్ పంపిణీ చేశారు. టిడిపి మహిళా నాయకురాలు పెద్దపాటి కళ్యాణి,కలగా సోమేశ్వర రావు, కూటమి పెద్దలు, కార్యకర్తలు, స్నేహితులు గోపి అభిమానులు పాల్గొన్నారు.

## పోటెత్తిన భక్తులు శివాలయం వద్ద అన్న సమారాధన



నక్కపల్లి,నవంబర్ 18 ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా మూడవ సోమవారం మండలంలోని ఉపమాక శివాలయానికి అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయం చేరుకొని పూజ నిర్వహించారు దీపాలు వెలిగించి ప్రదక్షిణ నిర్వహించారు. అధిక సంఖ్యలో వస్త్రారన్న నేపథ్యంలో ఆలయ కమిటీ గ్రామస్తులు పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఈ అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం యువజన అధ్యక్షునిగా తేజ



అనకాపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త

విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామస్వామి, రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు అనకాపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘ యువజన అధ్యక్షుడిగా కోటిపల్లి తేజ నియమితులయ్యారు. అలాగే కోశాధికారి, అడ్వైజర్ కొంతమందిని కార్యవర్గ సభ్యులుగా సోమవారం ఎంపిక చేయబడింది. ఈ సమావేశంలో విశ్వ బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు మాట్లాడ్డం జరిగినది. అదేవిధంగా మండల యువత అధ్యక్షులు కోటిపల్లి తేజ మాట్లాడుతూ తనకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన పెద్దలకు, సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మపాల కంచర వీధి, అక్కిరెడ్డిపాలెం, మారేడుపూడి కాలనీ, సత్యనారాయణపురం, కసింకోట, పరవాడపాలెం, నుంచి విశ్వబ్రాహ్మణ యువత పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మలోజి బ్రహ్మజీ, కోటిపల్లి హేమంత్, రామోజీ హరి, కనితి భాను , కోటపల్లి దిలీప్, కోసూరు సంతోష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

చింతపల్లి, నవంబరు 18 :ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ భారతి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ క నబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఊరేగించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలో బిఎస్సీ కంప్యూటర్ సైన్ రెండో సంవత్సరం విద్యార్థి చదల మహేశ్ 63కేజీల విభాగంలో, బిఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పొంగి రమేశ్ 61కిలో, వంతల రమేశ్ 57 కిలోల విభాగాల్లో అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గం డిగ్రీ కళాశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎనిమిదోవ బాలూర, బాలి కల రెజ్లింగ్ పోటీల్లో పాల్గొన్నారన్నారు చదల మహేశ్ స్వర్గం, పొంగి రమేశ్ రజితం. వంతల రమేశ్ స్వర్గం మెడల్స్ సాధించారన్నారు. ఈముగ్గురు విద్యార్థులు డిసెంబరు 15తేదీల్లో బెంగుళూరులో జరిగే జాతీయ పోటీల కు పాల్గొనేందుకు అర్హత సాధించారన్నారు. తను కళాశాల విద్యార్థులు రెజ్లింగ్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో సంతోషంగా ఉందని, విద్యార్థులు, పీడీ కె. శివరామకృష్ణ. కోచ్ అంబడి నూకరాజును అభినందిస్తున్నామన్నారు.

## జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్కు అభినందనలు వెల్లువ



పాడేరు,నవంబర్18, ప్రభాతవార్త

గిరిజన సహకార సంస్థ నూతన చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కు అభినందనలతో టిడిపి శ్రేణులు,ప్రజాప్రతినిధులు నూతన చైర్మన్ శ్రావణ్ కుమార్ ముంచెత్తారు.చైర్మన్గా భాద్యతలు చేపట్టిన శ్రావణ్ కుమార్ ఏజెన్సీకి చెందిన సర్పంచులు,ఎంపీపీ, మాజీ సర్పంచులు,తెలుగు దేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు చైర్మన్కు పూల బొకెలను అందజేసి ఘనంగా సత్కరుస్తు శుభాకాంక్షలు తెలిపారు.జి సి సి చైర్మన్ గా శ్రావణ్ కుమార్ భాద్యతలు చేపట్టిన విశాఖ జి సి సి ప్రధాన కార్యాలయం పార్టీ శ్రేణులు,జి సి సి అధికారులు,ఉద్యోగులలో కిక్కిరిసి పోయింది.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

SME సెంటర్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం జిల్లా - 530002, ఫోన్: 0891-2500458

**స్వాధీనతా ప్రకటన సెక్షన్ 13(4) ప్రకారం**

(Rule 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్, విశాఖపట్నం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత(లు): మెస్సర్స్ శివ రామకృష్ణ ట్రాఫ్ సర్వీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ వీరిని నరసింగరావు మరియు శ్రీమతి వీరిని రాజా గౌరి, షాప్ నెం.11, ప్రహ్లాద ప్రార్థన మందిరం, షాపింగ్ కాంప్లెక్స్, దొండు బజారు, విశాఖపట్నం జిల్లా - 530002. పార్టనర్స్ & వ్యక్తిగత హామీదారులు: 1. శ్రీ వీరిని నరసింగరావు, తండ్రి: శ్రీ వి. వెంకట స్వామి, డి.నెం.1-43-13, ఆదర్శ నగర్, పెదవాల్తేరు, ఉషోదయ జంక్షన్, ఎమ్వీపి కాలనీ, విశాఖపట్నం జిల్లా - 530017, 2. శ్రీమతి వీరిని రాజా గౌరి, భర్త: శ్రీ వీరిని నరసింగరావు, డి.నెం.1-43-13, ఆదర్శ నగర్, పెదవాల్తేరు, ఉషోదయ జంక్షన్, ఎమ్వీపి కాలనీ, విశాఖపట్నం జిల్లా - 530017 (MSME-CC-USUAL CREDIT A/C NO:33997935967, GECL A/C NO:39506781059, GECL A/C NO:40621225206, AB-MIGR PER MORTGAGE A/C NO:62428751100) వారు తేది.04.04.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.55,69,970/- (అక్షరాల యాభై ఐదు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై రూపాయలు మాత్రమే) + తేది: 05.04.2024 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.04-04-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది. 13-11-2024న లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.04.04.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.55,69,970/- (అక్షరాల యాభై ఐదు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై రూపాయలు మాత్రమే) + తేది.05.04.2024 నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్, విశాఖపట్నం జిల్లా వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఆదర్శ నగర్, పెద వాల్తేరు ఏరియా, వాల్తేరు వార్డు టి.ఎస్.నెం.63 ద్వారా గల ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్స్తో, వాటర్ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.38649, అసెస్మెంట్ నెం.36835, ఫ్లాట్ నెం.హెచ్-17 లోని 60 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలో ఆర్సిసి & ఎసిసి ఇంటి గ్రౌండ్ అంతస్తు నందు 500 చ॥అ॥ల ప్లింత్ ఏరియా ఆర్సిసి, మొదటి అంతస్తు నందు 500 చ॥అ॥ల ప్లింత్ ఏరియా ఆర్సిసి మరియు రెండవ అంతస్తు నందు 250 చ॥అ॥ల ప్లింత్ ఏరియా ఎసిసి, సమీప డోర్ నెం.1-25-6తో గల యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.3027/2011, తేది.04.06.2011 ప్రకారం శ్రీ వీరిని నరసింగరావు, తండ్రి :. శ్రీ వి. వెంకట స్వామి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: సిమెంట్ రోడ్డు, దక్షిణం : భీద్రం గారికి చెందిన డోర్ నెం.1-25-7తో గల ఇల్లు, పడమర : వీర్ని నరసింగరావు గారికి చెందిన డోర్ నెం.1-43-13తో గల ఇల్లు, ఉత్తరం : కృష్ణ స్వామి గారికి చెందిన డోర్ నెం.1-25-5తో గల ఇల్లు.

తేది : 13-11-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

శృంగవరపుకోట, నవంబరు 18 ప్రభాతవార్త



కార్తీకమాసం మూడో సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఎస్.కోట పుణ్యగిరి, తాటిపూడి వెంకటరమణపేట కొత్తూరు తదితర శివాలయాలు వద్దకు భక్తులు ఉదయం అయిదు గంటలకే చేరుకున్నారు. భక్తి శ్రద్దలతో స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఇక ఈ ఏడాది మండల శివారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న కాశీపట్నం శివాలయానికి మండలతో పాటు విజయనగరం, విశాఖ, అల్లూరి సీతారామరాజు జిల్లాల తదితర ప్రాంతాల్లో నుంచి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఇక్కడ మర్రిచెట్టు మధ్య భాగాన తొర్రలో శివలింగం ఏర్పడటంతో భక్తులు ఎంతో నమ్మకంతో ప్రతీయేటా కాశీపట్నం శివాలయానికి చేరుకుని స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ శివాలయం ఎదురుగా గొస్తనీ నదీ ఉంది. శివాలయానికి వచ్చిన భక్తులు ముందుగా గొస్తనీ నదిలో స్నానం చేసి అనంతరం స్వామి వారికి పూజలు నిర్వహిస్తారు. అదేవిధంగా సోమవారం మూడోసోమవారం కావడంతో కాశీపట్నం శివాలయానికి భారీ ఎత్తున భక్తులు వరలివచ్చి నదిలో స్నానం అచరించి అనంతరం భక్తి శ్రద్దలతో స్వామి వారికి పూజలు నిర్వహించారు. అలాగే స్వామి దర్శనం అనంతరం పలువురు భక్తులు తమ కుటుంబ సభ్యులతో సమీపంలో ఉన్న వట వృక్షాలు వద్ద వన సమరాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మొత్తం మీద మూడో సోమవారం భక్తులు శివనామ స్మరణతో శివాలయాలు కిక్కిరిసి పోయాయి.

# కలింగ కోమటులను ఓబీసీలో చేర్చాలి

చీపురుపల్లి, నవంబరు 18 ప్రభాతవార్త



రాష్ట్రంలో కళింగ కోమటలును ఓబీసీలో చేర్చాలని ఏపి రాష్ట్ర కళింగ కోమటి సంఘ అధ్యక్షుడు బోయిన గోవిందరాజు డిమాండ్ చేశారు. సోమవారం నాడు చీపురుపల్లి పట్టణంలోని వైశ్య వర్తక సంఘ భవనంలో జరిగిన చీపురుపల్లి మండల కలింగ కోమటి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన చీపురుపల్లి పట్టణానికి చెందిన పొట్నూరు నర్సింగరావుతో పాటు ఉపాధ్యక్షుడు పి.త్రినాధరావు, సుంకరి చంద్రశేఖర్ గుప్తా, కార్యదర్శిగా అందవరపు నగేష్‌కుమార్, సహయ కార్యదర్శిగా కొత్తకోట సురేష్, కోశాధికారిగా కందుల పుండరీ, ఉపకోశాధికారిగా సుంకరి సతీష్‌తో పాటు 12 మంది సభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలింగ కోమటులను ఓబీసీలో చేర్చడం ద్వారానే విద్య ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా లబిస్తాయని అన్నారు. కళింగ కోమటుల్లో కూడా నిరుపేదకు చెందిన కుటుంబాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య పెద్దలు పొట్నూరు ప్రభాకరరావు, డాక్టర్ టి.వెంకటేశ్వరరావు, తంగుడు రామకృష్ణ అంధవరపు హరి, అందవరపు గోవింద్ నూతన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన అవసరం

రామభద్రపురం, నవంబరు 18 ప్రభాతవార్త



క్యాన్సర్ వ్యాధి అంటే ప్రాణాంతకరం కాదని ప్రజల్లో అవగాహన కల్పించడం చాలా అవసరమని మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర సునంద అన్నారు. సోమవారం ఉదయం స్థానిక మండల కేంద్రం రామభద్రపురం పంచాయతీ కార్యాలయంలో కేన్సర్ ఉచిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి దశలోనే గుర్తు కేన్సర్ వ్యాధి ప్రాణాంతకం కాదని, కానీ ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం ఈ వ్యాధి పట్ల అనేక అపోహలు ఉన్నాయని ముఖ్యంగా స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్‌లను సరైన సమయంలో గుర్తించాలన్నారు. 90 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి కో ఆర్డినేటర్ చిక్కాల సా వ్రితిశ్రీ, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది వాసు, త్రినాద్, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

నెల్లిమర్ల, నవంబరు 18 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఏపీ మార్కెట్ చైర్మన్, టీడీపీ నెల్లిమ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. ఆయన సోమవారం మండలంలోని మల్యాడ, జోగిరాజుపేట, అలుగోలు, గుషిణి, సతివాడ గ్రామాల్లో పర్యటించారు. తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమీక్షించారు. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులతోను కార్యకర్తలతోను సమావేశమై పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ఆపర్టీ తెలుగుదేశంపార్టీ అని ఆయన అన్నారు. దేశంలోనే అత్యంత బలమైన రాజకీయ పార్టీలో తెలుగుదేశంపార్టీ ఒకటి అనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీతోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని బంగార్రాజు అన్నారు. అన్ని గ్రామాల్లోనూ పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేయడంతో పాటు సకాలంలో పూర్తి చేయాలని ఆయన దిశా, నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిది పోతుల రాజప్పన్న, ఆయా గ్రామాల పార్టీ నాయకులు పల్లి అప్పలనాయుడు, గేదెల మహేష్, మచ్చ సత్యం, కురుమినేని దేవాకర్, ఆల్తి బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక అక్రమణదారులపై చర్యలు తీసుకోండి

పార్వతీపురం, నవంబరు 18 ప్రభాతవార్త




తమ గ్రామానికి చెందిన హిందూ స్మశాన వాటిక ఆక్రమణ గురవుతుందని దీనిపై రెవెన్యూశాఖ స్పందించి అక్రమణలకు అడ్డుకట్ట వేయాలని మండలంలోని నర్సిపురం గ్రామానికి చెందదిన మాజీ ఎంపిపి గొట్టాపు వెంకటరమణ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో డిప్యూటీ తహశీల్దార్ కిరిటికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ నర్సిపురం గ్రామానికి సంబందించి తమ పూర్వీకులు దగ్గర నుంచి ఆ స్థలాన్ని హిందూ స్మశాన వాటిక వాడుతున్నారన్నారు. ఈ మద్యన ఖాళీ స్థలాలకు డిమాండ్ పెరగడంతో పాటు, స్మశాన వాటిక దగ్గర జగనన్న లేఅవుట్ ఏర్పడటంతో స్మశాన వాటిక స్థలానికి డిమాండ్ పెరిగి అక్రహదారుల కబ్జాలోకి వెళుతుందన్నారు. దీనిపై డిప్యూటీ తహశీల్దార్ వినతి పత్రం స్వీకరించి సానుకూలంగా స్పందించి దీనిపై సర్వే చేయించి అక్రమణదారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# అంగన్వాడీ సేవలు అభినందనీయం : మంత్రి

సాలూరు, నవంబరు 18 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రస్తుతం 55,607 అంగన్వాడీ కేంద్రాలు పని చేస్తున్నాయని అలాగే కార్యకర్తలు హెల్పర్లు, తల్లి, పిల్లల ఆరోగ్యానికై చేస్తున్న కృషి అభినందనీయమని మహిళా శిశు సంక్షేమ గిరిజనశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ఆమె సోమవారం విలేకర్లకు తెలిపారు. జిల్లాస్థాయిలో కలెక్టరేట్ల వద్ద అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోరుతూ ఆందోళనలు చేసిన విషయం మా దష్టికి విచ్చందని తెలిపారు. ప్రభుత్వాం వారి సమసయలు మీద సానుకూలంగా ఉందని అలాగే ప్రభుత్వం ఏర్పడి కేవలం ఆరు మాసాలు మాత్రమే అయింది. కాబట్టి దశల వారీగా అంగన్వాడీలతో చర్చించి ప్రతి సమస్య పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న నాటుసారా స్వాదీనం

కురుపాం, నవంబరు 18 ప్రభాతవార్త



కురుపాం మండలం మాలతమ్మ గుడి సమీపంలో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 220 లీటర్ల నాటుసారాను స్వాదీనం చేసు కున్నట్లు కురుపాం ఎస్.ఐ పి.నారాయణరావు తెలిపారు. సోమవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా గుమ్మలక్ష్మీపురం మండలం రంగుపురం గ్రామం నుంచి కురుపాం గ్రామానికి ఆటోలో సారా తరలిస్తుండగా వాహన తనిఖీల్లో భాగంగా ఇద్దరిని పట్టుకున్నామన్నారు. నిందితులు గొరడ గ్రామానికి చెందిన వారీగా గుర్తించారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు. తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

గజపతినగరం, నవంబరు 18 ప్రభాతవార్త

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని గమ్యం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు వేమలి చైతన్యబాబు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా జిల్లా గ్రంథాలయ సేవా సంఘానికి సహకరిస్తూ గమ్యం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు వేమలి చైతన్యబాబు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాలలో విద్యార్థులు గ్రంథాలయాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వెళ్లడం అలవాటు చేసుకోవాలన్నారు. పుస్తక పఠనం విద్యార్థి జ్ఞానాన్ని మరింత రెట్టింపు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సేవా సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివారావు, అద్యాపకులు గౌరీ ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ పశువైద్యులుగా ఎదగాలి

గరివిడి, నవంబరు 18 ప్రభాతవార్త :



పశువైద్య విద్యార్థులు పశువైద్యంలో నైపుణ్యాలను మెరుగు పరుచుకుని ఉన్నత పశువైద్యులుగా ఎదగాలని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ అదనపు సంచాలకులు డాక్టర వై.సింహాచలం అన్నారు. గరివిడి పశువైద్య కళాశాలలో ప్రషర్స్‌డే వేడుకలు సోమవాకరం సాయంత్రం ఉత్సహ భరిత వాతావరణంలో ఉల్లాసంగా జరిగాయి. వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ డైరెక్టర సింహచలం మాట్లాడుతూ పశు వైద్యంలో విద్యార్థులు నిష్టాతులుగా ఎదగాలని పేర్కొన్నారు. విద్యార్థులు మూగ జీవాల సేవలో తరించాలని పశు పోషకులకు సూచనలు, సలహాలు అందివ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కువ శ్రీను, విశ్రాంత ఖజానాశాఖ ఉప సంచాలకులు పుష్ప జోగారావు చీపురుపల్లి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ జి.అర్చన తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదరిశంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను పరవశింపజేశాయి. తమ హావబావాలతో విద్యార్థులు ప్రదర్శించి నృత రూపకాలు ఆహుతులను మంత్ర ముగ్దులను చేశాయి. ఆలాపించే శ్రోతలను తన్మయిత్వ చేశాయి.

# కలప రాత్రుల రావాణకు అంతర్యామేమి?

మక్కువ, నవంబరు 18 ప్రభాతవార్త



మండల కేంద్రం గుండా రాత్రి వేళల్లో కలప అక్రమ రవాణా సాగుతున్న తీరును చూస్తే దాని వెనుక ఉన్న అంతర్యం ఏమిటో అధికారులకు తెలుసునని పలువురు అనుకుంటున్నారు. యథేచ్ఛగా కలప అక్రమ రవాణా ఇతర మండలాలకు చేరుతున్న వ్యాపారులను కూడా చూసి చూడనట్లు అధికారుల వ్యవహరిస్తున్న తీరుని చూసి పలువురు ఆక్షేపిస్తున్నారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ అక్రమంగా సాగుతున్న ఈ దందాను అటవీ ధికారులు అరికట్టడంలో విఫలమవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రదాన రహదారిలో పోలీస్టేషన్ కూడా ఆనుకుని ఉన్నప్పటికీ ట్రాక్టర్లు, లారీల ద్వారా కలపగా అక్రమ రవాణా సాగుతున్న పట్టించుకునే నాదుడే కరువయ్యాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ కలప రవాణాను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# స్వయం ఉపాధి సాధనకు శిక్షణ అవసరం ఎంపిడిఒ రత్నం

రామభద్రపురం, నవంబరు 18 ప్రభాతవార్త :



మండల పరిషత్ డెలవప్‌మెంటు ఆఫీసర్ వారి అధ్యక్షతన నైపుణ్య గణనపై సచివాలయ సిబ్బందికి ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో, ఈవోపిఆర్‌డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ పాల్గొన్నారు. ఈ నైపున్య గణనపై మండల టెక్నికల్ రీసోర్స్ పర్సన్ చిట్టూరి శ్రీనివాస్, మాస్టర్ ట్రెనింగ్ కోట అప్పలరాజు, సచివాలయ సిబ్బందికి ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి ఓల్డ్ టాయిలెట్స్ డే 2024 క్యాంపెనింగ్ షెడ్యూలపై వివరణ ఇచ్చారు.

# తూర్పు కాపు చైర్మన్ యశస్వీనికు సన్మానం

శృంగవరపుకోట, నవంబరు 18 ప్రభాతవార్త



రాష్ట్ర జనసేన పార్టీ ప్రదాన కార్యదర్శి రాష్ట్ర తూర్పుకాపు డవలప్‌మెంటు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వీనిను జిల్లా కేంద్రంలోని ఐఎంఎ ఫంక్షన్‌హాల్లో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర తూర్పు కాపు డెవలప్‌మెంటు కార్పొరేషన్ చైర్మన్‌గా యశస్విని నియమితులైన జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ జిల్లా అద్యక్షుడు వబ్బిన సన్యాసి నాయుడులు యశస్వీనికు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సుంకర అప్పారావు, జి.రవి, పిల్లా రామదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# దర్నాకు వెళ్ళే విఆర్ఎలను అరెస్టు చేయడం దారుణం

సాలూరు, నవంబరు 18 ప్రభాతవార్త :



రాష్ట్రంలో విఆర్ఎల సమస్యలు పరిష్కారం కోసం సోమవారం విజయవాడలో జరగనున్న దర్నాకు మండలాల్లో ఉన్న విఆర్ఎలను వెళ్ళకుండా ప్రభుత్వం పోలీసులతో నిర్బందించడంపై విఆర్ఎల సంఘం నిరసన తెలిపింది. అద్యక్ష, కార్యదర్శులు పాపారావు, జగన్ మాట్లాడుతూ విఆర్ఎలకు నిబంధనలు విరుద్ధంగా వేపసిన నైట్‌డ్యూటీఉల, ఇసుక ర్యాంపులు, రైస్ మిల్లుల వద్ద డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా పిస్కేల్ జీతాలు చెల్లించాలని, విఆర్ఒ అటెండర్ తదితర పోసుప్టలకు అర్హులైన విఆర్ఎలతో భర్తీ చేయాలని సమస్యలు పరిష్కరించాలని కోరారు. మండల నాయకులు రాజమాణిక్యం, దమయంతి, లక్ష్మీప్రసన్న, సీతమ్మ, పార్వతమ్మ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామ పంచాయతీలు ఆవిర్భావం కావాలి

కురుపాం, నవంబరు 18 ప్రభాతవార్త



స్వచ్ఛ గ్రామ పంచాయతీలు ఆవిర్భావం కావాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్చ కొండలరావు అన్నారు. కురుపాం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛ సుందర పార్వతీపురం జిల్లా కార్యక్రమంలో భాగంగా ఐదు మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధిఆరులు, ఈవోపిఆర్‌డిలతో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్రా సలహాదారు పి.శ్రీనివాస్‌తో కలిసి జిల్లా గ్రామ పంచాయతీ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం నెలకొనాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన గాఇ, నీరు పరిసరాలు ఉండాలని, ప్రతి గ్రామం ఆరోగ్య సేవలు కావాలని ఆయన సూచించారు. సమిష్టి కృషితో దేనినైనా సాధించవచ్చని ఆయన పేర్కొంటూ స్వచ్ఛ సుందర పార్వతీపురం జిల్లాలో భాగంగా చేయి చేయి కలుపుదాం స్వచ్ఛ గ్రామ పంచాయతీ స్వచ్ఛ సుందర జిల్లాను తీర్చిదిద్దుతామని అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సలహదారు సి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంత ఓమన ఇంట పక్కన ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే ఆరోగ్య వంతతమైన సమాజానికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్మంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జట్టు ఆశ్రమ నిర్వాహకులు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# జగన్నాథపురం పట్టణ ఆరోగ్య కేంద్రం తనిఖీ

పార్వతీపురం, నవంబరు 18 ప్రభాతవార్త



జగన్నాథపురం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని వైద్యశాఖ జిల్లా పోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ప్రతీ రోజు ఆసుపత్రిలో వైద్య సేవలు వినియోగించుకుంటున్న వారికి నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీల వివరాలు రికార్డుల్లో పరిశీలించారు. దీర్ఘకాలిక రోగులను పరీక్షించేటప్పుడు వారి ఆరోగ్యం ఏమేరకు మెరుగు పడుతుందో పర్యవేక్షించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్య సమస్యలు స్పష్టం తెలుసుకోవాలని సూచించారు. అదే సందర్భంలో అక్కడకు వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుకుని తగు సూచనలు చేశారు. వారికి వైద్యాధికారి వైద్య పరీక్షలు జరిపారు. వార్డుల్లో రక్తహీనకు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్ తీసుకుంటున్న గర్భిణీతో మాట్లాడి ఆరోగ్య స్థితి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది గర్భిణీ పర్యవేక్షణ విషయమై ఆరా తీశారు. అనంతరం డాక్టర జగన్మోహన్ ల్యాబ్‌లో వైద్య పరికరాల పనితీరు రిజిష్టర్‌ను పరిశీలించారు. అనంతరం కుక్కకాటు, పాము కాటు మందుల లభ్యత పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు పూర్తిస్థాయిలో అమలు జరిపి ప్రగతి నివేదికను పురోగతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారి జె.పరిమళ, డిఎస్ఒ, శంకర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బోలపేతానికి కృషి చేయాలి :

గజపతినగరం, నవంబరు 18 ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని పిలుపునిచ్చారు. సోమవారం గజపతినగరంలో భారతీయ జనతాపార్టీ కార్యదర్శి రెడ్డి పావని పిలుపునిచ్చారు. సోమవారం గజపతినగరంలో భారతీయ జనతాపార్టీ మండల స్థాయి సమావేశం మండల అధ్యక్షుడు ఏడుకొండలు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభ్యత్వ నమోదు చురుకుగా చేపట్టాలన్నారు. 50 మంది సభ్యత్వం చేయించిన వారికి క్రియాశీలక సభ్యత్వాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఏడుకొండలు, మండపాక భారతి, పలువురు నాయకులు, విభాగధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతులు

పార్వతీపురం, నవంబరు 18 ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 156 వినతులు అందాయి. జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ అసిహోష్ శ్రీవాస్తవ ఆర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేసే అతిధి అద్యాపకులను కాంట్రాక్టు వ్యవస్థలో విలీనం చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల గెస్ట్ ప్యాకల్టీ అసోసియేషన్ పార్టీ సమర్పించింది. పార్వతీపురం అర్బన్ 19వ వార్డుకు చెందిన ఎం.మమిత అంగన్వాడీ సెంటర్‌లో ఇచ్చిన సరుకులలో నాణ్య లేదని, అంగన్వాడీ కార్యకర్తలు అడిగి బాధకరమైన మాటలు అన్నారని ఆమెపై తగు చర్యలు తీసుకోవాలని ఆర్జీ పెట్టుకున్నారు. మక్కువ మండలంలో వెంకట బైరిపురం గ్రామం నుంచి గొడేవలస గ్రామం వరకు బి.టి రోడ్డు నిర్మించాలని డి.డి పరమహంస కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధకిఆరులు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

గజపతినగరం, నవంబరు 18 ప్రభాతవార్త



కార్తీక మాసం మూడో సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మారో మ్రగాయి. తెల్లవారుజామున మూడు గంటల నుంచి గజపతినగరం కోవెలవీధిలోని మల్లికార్జున స్వామి ఆలయం మరుపల్లి, సంతతోటలోని శివాలయాలు భక్తులు తాకిడితో కిటకిటలాడాయి. భక్తులు ఎటువంటి అసౌకర్యానికి లోను కాకుండా ముందుస్తుగా నిర్వాహకులు క్యూలైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టడంతో ప్రశాంతంగా భక్తులు దర్శనం చేసుకున్నారు.

# శ్రీవారి దేవాలయ నిర్మాణం అద్భుతం పోటెత్తుతున్న వేలాది మంది భక్తులు

శృంగవరపుకోట, నవంబరు 18 ప్రభాతవార్త



తిరుమల తిరుపతి ఏడు కొండలపై వెలిసిన కలియుగ ప్రత్యేక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని మరిపించేలా మరో శ్రీవారి దేవాలయాన్ని విజయనగరం జిల్లా గంట్యాడ మండలం ఎగువ కొండపర్తి ప్రాంతంలోని ఎత్తయిన కొండ ప్రాంతంలో నిర్మించారు. ఈ దేవాలయాన్ని వైకుంఠగిరి అనే పేరుతో కూడా భక్తులు పిలుస్తుండటం విశేషం చుట్టూ ఎత్తయిన కొండలు, పచ్చని చెట్లు ఆహ్లాదకరమైన వాతావరణంలో కొండపైన శ్రీవారి దేవాలయాన్ని నిర్మించారు. అంతేకాకుండా దేవాలయం వెనుక నుంచి కొండ ప్రాంతం కిందన చూస్తే తాటిపూడి గొస్తనీ నది దర్శనమిస్తుంది. దీంతో శ్రీవారి దేవాలయం ఇటు భక్తులకు అటు పర్యాటకులకు ఆకర్షణీయంగా కనుల విందుగా మారింది. ఇక నిత్యం ప్రతీ రోజు వైకంఠగిరిలో శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా వివిధ వాహనాలపై తరలి వెళుతున్నట్లు తెలుస్తోంది. ఎస్.కోట నుంచి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో వైకుంఠగిరి దేవాలయం ఉంది ఏదిఏమైనా కొండ ప్రాంతంలో నిర్మించిన వైకుంఠ గిరి శ్రీవారి ఆలయం ఆద్భుతమని చెప్పవచ్చు.

# ప్రకృతి వ్యవసాయ స్టాల్

పాచిపెంట, నవంబరు 18 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ స్టాల్లో కూరగాయలు ఆకు కూరలతో పాలుగా ప్రకృతి సేద్యం చేసే రైతులకు ఉపయోగపడే కషాయాలు విక్రయిం చబడతాయని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు తెలిపారు. మండల కేంద్ర మైన పార్టీ వ్యవసాయ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయం పంటల రెండవ వారం విక్రయ హాల్ స్టాల్ ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతుకు దశ పత్ర కషాయాన్ని అందజేశారు. కషాయాలు తయారు చేసుకోలేని ప్రకృతి సేద్య రైతులకు తక్కువ ధరకు కషాయాలు తయారు చేసి విక్రయించబడతాయని అలాగే తులసి బాస్మతి నవారా మైసూరు మల్లికా వంటి సాంప్రదాయ బియ్యం కూడా ఈ స్టాల్‌లో విక్రయించబడతాయని ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# హరహర మహాదేవ శంభో శంకరా..!

## -భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

సంతబొమ్మాళి, నవంబర్ 18 ప్రభాతవార్త

కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాలు హరహర మహాదేవ శంభో శంకరా అంటూ శివ నామ స్మరణతో హోరెత్తాయి. వేకువ జాము నుంచే శివాలయాల్లో భక్తులు బారులు తీరారు. సంతబొమ్మాళి ఉమా పాలేశ్వరస్వామి ఆలయంలో వేకువ జామున 2 గంటల నుంచే ఉమా పాలేశ్వరస్వామికి పూజలు ఆరంభమయ్యాయి. అలాగే కాపు గోదాయవలస శివ సన్నిధిలో పరమ శివునికి విశేష పూజలు నిర్వహించారు. మూలపేట ముక్తేశ్వర స్వామి ఆలయంలో వేలాది మంది భక్తులు స్వామిని పూజించారు. బోరుభద్ర, డీజీపురం, నౌపడ, పాలనాయుడుపేట, వల్లేవలస, వడ్డివాడ, భావనపాడు, సున్నాపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సంతబొమ్మాళి ఉమా పాలేశ్వర స్వామి సన్నిధిలో మహా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. సంతబొమ్మాళి పంచాయతీలోని భక్తులతో రావివలస ఎండల మల్లన్న స్వామి దర్శనం చేసే వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. అలాగే ఆకాశ లక్కవరం ఉమా మలికేశ్వరస్వామి ఆలయంలో మహా అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో భజనలు నిర్వహించారు.

# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల అభివృద్ధి

## కూటమి నాయకులు బల్ల హరిబాబు

వీరఘట్టం, నవంబర్ 18 ప్రభాతవార్త




ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల అభివృద్ధి చెందుతాయని, తద్వారా నీటి ఇబ్బందులు తీరుతాయని వీరఘట్టం కూటమి నాయకులు బల్ల హరిబాబు అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్, మండల ప్రజాపరిషత్ కార్యాల యాల ఆవరణలో ఇంకుడు గుంతలకు భూమిపూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో వీరఘట్టం మండలం అభివృద్ధి దిశలో ముందుకెళ్తుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే పనులు మాత్రమే చేపడుతుందని, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను రూపొందిస్తారని ఆయన అన్నారు. ఇంకుడు గుంతల వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆయన చెబుతూ ఇళ్ల వద్ద కూడా వీటిని ఏర్పాటు చేసుకుంటే ఎంతో మేలు చేకూరినట్లు అవుతుందని ఆయన అన్నారు. ఈ రెండు కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఒక్కొక్క ఇంకుడు గుంతకు 48 వేల రూపా యలు చొప్పున ఉపాధిహామీ పథకం నిధుల నుంచి వెచ్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీటి నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి అందుబాటులోకి తీసుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, హరి, పరంకుశం, రమేష్, తదితరులు ఉన్నారు.

# ఒడియా ఐటీడీఏ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు డీఎస్సీలో భర్తీ చేయాలి

కవిటి, నవంబర్ 18 ప్రభాతవార్త



రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన శిశు మహిళ సంక్షేమశాఖ మంత్రి జి.సంధ్యారాణిని అపోటా రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ పాడి, ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయిలు కలిసి ఒడియా గిరిజన పిల్లల కొరకు ఐటీడీఏ పరిధిలో కంచిలి, సోంపేట మరియు మందస మండలాల్లో నడుస్తున్న 3 ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు మరియు 8 ప్రాథమిక ఒడియా మాధ్యమం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వగిరిజన ప్రాథమిక పాఠశాలలో నియమించిన తెలుగు సీఆర్‌టిలను తొలగించి ఒడియా లింగ్విస్టిక్ మైనార్టీ గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని వారి స్థానంలో ఒడియా సిఆర్‌టిలను కొత్తగా నియమించుటకు అనుమతి ఇచ్చి సక్రమ విద్యాబోధనకు తోడ్పాటు అందించాలని, అలాగే 2012, 2014 మరియు 2018లో జరిగిన డిఎస్‌సిలో నోటిపై చేయని 34 ఒడియా ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను డిఎస్‌సి 2024 ద్వారా భర్తీ చేసి ఒడియా గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయుల లోటును తీర్చాలని, అలాగే ప్రస్తుత విద్యాసంవత్సరానికి 13 మంది కాంట్రాక్ట్ బేసిస్ ఒడియా ఉపాధ్యాయులను నియమించుటకు అవసరమైన 1లక్ష 70వేల బడ్జెట్ నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందించి సవివరంగా చర్చించారు. ఈ విషయంపై మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ పూర్తిగా ఒడియా మాధ్యమం పాఠశాలలో తెలుగు సిఆర్‌టిను నియమించడం రాజ్యాంగ విరుద్ధమని, ఒడియాలింగ్విస్టిక్ మైనార్టల భాషా, విద్యా ఉన్నతికి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని అందుకు తెలుగు సిఆర్‌టిలను తొలగించి ఒడియా మీడియం సిఆర్‌టిలను నియమించి ఒడియా గిరిజన పిల్లల విద్యాబోధనలో ఇబ్బంది లేకుండా గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశిస్తానని, ఖాళీగా ఉన్న ఒడియా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయుటకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టిలో ఉంచుతానని అలాగే కాంట్రాక్ట్ బేసిస్ ఒడియా ఉపాధ్యాయులను నియమించుటకు అవసరమైన బడ్జెట్ విడుదల చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే అశోక్‌బాబుకు అపోటా తరపున అభినందనలు తెలిపారు.

# వేటకు వెళ్లిన ప్రతి మత్స్యకారుడికి భరోసా మంజూరు చేస్తాం

సంతబొమ్మాళి, నవంబర్ 18 ప్రభాతవార్త



సముద్రంలో చేపల వేటకు వెళ్లిన ప్రతి మత్స్యకారుడికి మత్స్యకార భరోసా మంజూరు చేస్తామని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి అసెంబ్లీ సమావేశంలో ప్రకటించడం హర్షనీయమని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సూరాడ దాసురాజు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో మత్స్యకారయేతరులకు మత్స్యకార భరోసా మంజూరు చేశారని అటువంటి వ్యక్తులకు ఈ ప్రభుత్వంలో చెల్లదని, నిజమైన మత్స్యకారులకు ఈ పథకం మంజూరు చేయడం జరుగుతుందని అసెంబ ఈల సమావేశంలో రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనిపై రీసర్వే చేసి నిజమైన మత్స్యకారులకు ఈ మత్స్యకార భరోసా పథకం మంజూరు చేయడం జరుగుతుందని దీనిపై ఆదేశాలు వచ్చాయని చెప్పారు. అలాగే మత్స్యకారులకు కావల్సిన వలలు ఫైబర్ తెప్పలు, బోట్లు, ఇతర పరికరాలు 80శాతం సబ్సిడీపై మంజూరు చేస్తామని, అసెంబ్లీ హాల్‌లో మంత్రి ప్రకటించారని ఈ ప్రకటనల పట్ల జిల్లా మత్స్యకారులందరూ మంత్రి అచ్చెన్నాయుడుకు అభినందనలు తెలియజేశారు.

# భక్తులకు మజ్జిగ వితరణ

ఆముదాలవలస, నవంబర్ 18 ప్రభాతవార్త



ఓవిపేట గ్రామంలో దేవాలయాలకు వచ్చిన భక్తులకు మూడవ సోమవారం సందర్భంగా కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ, ప్రసాదాలు పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి వెంకటేష్ తెలిపారు. ఆముదాలవలసకు చెందిన కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కొంచాడ అనిల్, నర్సునాయుడు, సురేష్, కిరణ్, గోవింద్, తరుణ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పెద్ద శ్రీరాంపురం గ్రామంలో శ్రీరామలింగేశ్వర ఆలయంలో కార్తీక మాస పూజలలో భాగంగా తిరువీధులు, రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామ భజన బృంద సభ్యులను సత్కరించారు. ఇటీవల ప్రమోషన్ పొందిన అడిషనల్ ఎస్‌పి లమ్మత మోహనరావును గ్రామస్తులు సత్కరించారు. ప్రభాతవార్త-కంచిలి

# ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి : ఎస్సై వెంకటేష్

ఆముదాలవలస, నవంబర్ 18 ప్రభాతవార్త




ప్రజలు ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై కె.వెంకటేష్ ప్రజలకు పిలుపు నిచ్చారు. మండలంలో కొత్తవలస గ్రామంలో సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఖాతాలో ఉన్న డబ్బులను దోచుకునేందుకు బ్యాంక్ అధికారుల మంటూ బురిడీ కొట్టించి ఓటిపిలు చెప్పమని అడుగుతారని అటువంటి వారికి ఓటిపిలు చెప్పరాదని, మీ బ్యాంక్ ఖాతా వివరాలు ఓటీపీలు ఎట్టి పరిస్థితుల్లో చెప్పరాదని సూచిం చారు. ఏటీఎం కార్డులు, పిన్‌నెంబర్ ఇంతరులకు చెప్పరాదని కోరారు. ఎటిఎం కార్డులు పిన్ నెంబర్ ఇతరు లకు చెప్పరాదని కోరారు. గుర్తింపు లేని చిట్ వ్యాపారాల్లో పాల్గొనరాదని చెప్పారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉన్నట్లయితే నేరమని అటువంటి వారు ఉన్నట్లయితే గుర్తించి పోలీసులకు సమా చారం అందించాలన్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్ యంత్రాంగం పని చేస్తుం దని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండా లని చెప్పారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురుగుబెల్లి మోహన్‌రావు, ఎంపీటీసీ ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు, పాల్గొన్నారు.

# 20న ఐటీడీఏ స్థాయి క్రీడా పోటీలు

సీతంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15వ తేదీన క్లస్టర్ స్థాయిలో జరిగిన వివిధ క్రీడా పోటీలు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో క్లస్టర్ స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 20వ తేదీన ఐటీడీఏలోని గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో నిర్వహించబోయే ఐటీడీఏ స్థాయి పోటీలకు హాజరు కావాలని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ స్థాయిలో జరిగే పోటీలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 23 నుంచి 26వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని తెలిపారు.

# ఏకగ్రీవం దిశగా జిసిసి సొసైటీ ఎన్నికలు

సీతంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

సీతంపేట జిసిసి సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. చైర్మన్ ఉపాధ్యక్ష డైరెక్టర్లకు అవసరమైన ఆరుగురు అభ్యర్థులు కావల్సి ఉంది. అయితే ఆరుగురు అభ్యర్థులే ఎన్నికల బరిలో నిలవడం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. ఈ నెల 16న నిర్వహించే నామినేషన్లలో 9 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా వీరిలో మూటక ఎండయ్య, మూటక రత్నాలమ్మ, కూరంగి రామారావు, పి.శ్రీనివాసరావు, కొండంగి బలరాం, బిడ్డిక కృష్ణారావు పాలక ఆదినారాయణ, పి.సింహాచలం నామినేషన్లు వేశారు. అభ్యర్థులు నామినేషన్లను సోమవారం ఎన్నికల అధికారి విజయకుమార్ పరిశీలించారు. వీరిలో బిడ్డిక కృష్ణారావు, పాలక ఆదినారాయణ, పి.సింహాచలంలు వ్యవసాయరుణాలు సక్రమంగా సొసైటీకి చెల్లించకుండా బకాయిలు ఉన్నారని ఆరోపణలతో వీరి నామినేషన్లను ఎన్నికల అధికారి తిరస్కరించారు. దీంతో ఆరుగురు అభ్యర్థులు ఎన్నికల పోటీకి అర్హులని ఎన్నికల అధికారి ప్రకటించారు. దీంతో ఎన్నికల బరిలో ఆరుగురు అభ్యర్థులే మిగిలారు. ఈ నెల 19 సాయంత్రం 3 గంటలకు నిర్వహించే ఎన్నికలకు పోటీ చేసిన అభ్యర్థులు హాజరు కావాలని ఎన్నికల అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్ దాసరి కృష్ణ పాల్గొన్నారు.

# రికార్డులు ప్రాప్తికి సరుకులు నిల్వ ఉండాలి



సీతంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

సివిల్ సప్లయ్ గోదాముల్లో రికార్డుల ప్రాప్తికి నిత్యావసర సరుకులు నిల్వలు ఉండాలని పాలకొండ రెవెన్యూ సబ్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా సీతంపేటలోని నిర్వహిస్తున్న సివిల్ సప్లయ్ గోదామును సోమవారం పరిశీలిచారు. గోదాంలో ఉన్న నిత్యావసర సరుకులు సక్రమం గా ఉన్నాయా లేదా అనే దానిపై రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీకి సరఫరా జరిగే బియ్యం పంచదార, కందిపప్పు పంపిణీలో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా చూడాలన్నారు. తూకాల్లో తేడాలు లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. నిల్వ ఉన్న సరుకులు భద్రపరిచేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరహర మహాదేవ శంభో శంకర!



జలుమూరు, నవంబర్ 18 ప్రభాతవార్త

దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగేశ్వరస్వామి దేవాలయం కార్తీక మూడవ సోమవారం పురస్కరించుకుని హరహర మహాదేవ శంభో శంకర అని శివనామ స్మరణతో మార్మోగింది. వేకువజాము నుంచే భక్తులు వంశధార నది తీరంలో స్నానం చేసి దీపారాధన చేశారు. వేకుజాము నుంచే భక్తులు బారులు తీరారు. సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. అభిషేకాలు, ప్రత్యేకపూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ వారు, ఈఓ ప్రభాకరరావు ఆధ్వర్యంలో అదే విధంగా ఎస్సై అశోక్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భక్తులకు తాగునీరు సదుపాయం కొరవడినట్లు పేర్కొన్నారు. ఆలయ దేవాదాయ శాఖ ఉదయం ఎనిమిదిన్నర గంటలకు ఉచిత ప్రసాదం ప్రారంభించి 10.30 గంటలకు భక్తులకు ప్రసాదం అయిపోయిందని తెలిపారు. భక్తులు పూజలు చేసి ప్రసాదం గురించి నిల్చుని కొంత సమయం అయిన తర్వాత ప్రసాదం లేదు అనడంతో భక్తులు నిరాశ చెంది వెళ్లారు. సుమారు 5వేల మంది భక్తులకు సరిపడా అన్న ప్రసాదంను వితరణగా విజయనగరం జిల్లా యడ్ల పైడిరాజు, యడ్ల నరేష్ అందజేశారు. వీరు ప్రతి ఏడాది కూడా శ్రీముఖలింగేశ్వరస్వామి భక్తులకు అన్న ప్రసాదంను వితరణగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకుల సంఘం అధ్యక్షులు ఎస్‌వి చలం, పురోహితులు నారాయణమూర్తి, ప్రధానంగా నగరికటకం సత్యసాయి సేవ భజన మండలి వారు పాల్గొన్నారు.



కంచిలి మండలం ముండ్ల గ్రామ పంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణం జరిగింది. సర్పంచ్ పైల రామారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి

శ్రీకాకుళం వార్త



# రోడ్డు ప్రమాదంలో బావ బావమరిదిల దుర్మరణం

## కొడుకు పుట్టిన విషయం తెలియకుండానే తీరని లోకాలకు

ఇచ్ఛాపురం, నవంబర్ 18 ప్రభాతవార్త



పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి పెట్రోల్ బంక్ ఎల్.మ్యాక్స్ మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. బరంపురం వైపు నుంచి స్కూటీపై వస్తున్న ఉయ్యాల వంశీకృష్ణ (23), అంగూరు కృష్ణ (25) ఇరువురిని ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా అప్పటికే వంశీకృష్ణ మృతి చెందినట్లు ధృవీకరించారు. తీవ్ర గాయాలైన కృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో 108 అంబులెన్స్‌లో బరంపురం తరలించారు. బరంపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. వంశీకృష్ణ, కృష్ణ ఇద్దరు బావ, బావమరిదిలు. వంశీకృష్ణ అక్కను కృష్ణ గత ఏడాది వివాహం చేసుకున్నారు. గర్భిణీ కావడంతో నెలలు నిండి ప్రసవ సమయం దగ్గర పడడంతో భార్యను చూసేందుకు కృష్ణ వచ్చాడు. ఈ నెల 18న డెలివరీ కోసం ఆసుపత్రిలో జాయిన్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుండగా విధి వీరిని కాటేసింది. అప్పటికే పురిటి నొప్పులు రావడంతో దీపికను ప్రైవేటు ఆసుపత్రిలో జాయిన్ చేయగా ఆదివారం రాత్రి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డ పుట్టిన విషయం తెలియకుండానే తండ్రి కృష్ణ అనంత లోకాలకు వెళ్లిపోయారు. మేనమామ వంశీకృష్ణకు కూడా మేనల్లుడును చూసుకోలేకపోయారు. వంశీకృష్ణ తండ్రి చిన్నప్పుడే మరణించగా తల్లి సుగుణను పోషించేందుకు కుటుంబ భారాన్ని మోస్తూ ఓ బట్టల షాపులో పని చేస్తున్నాడు. ఒకేరోజు ఇద్దరు బావ బావమరదులు విగత జీవులు కావడంతో విషాద ఛాయలు అలముకున్నాయి. శోకసంద్రంలో మునిగిపోయారు. కేసును టౌన్ ఎస్సై చిన్నంనాయుడు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓపెన్ హెడ్ ఛానెళ్లను ఆధునీకరించండి



ఇచ్ఛాపురం, నవంబర్ 18 ప్రభాతవార్త

బాహుదానదిపై ఉన్న 11 ఓపెన్ హెడ్ ఛానెళ్లను ఆధునీకరించాలని తెలుగుదేశం నాయకులు దక్కత కామేశ్వరరావు, కె.తులసయ్యరెడ్డిలు కోరారు. ఈ మేరకు కేంద్ర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఛానెళ్లను అభివృద్ధి చేసి రిటైనింగ్ వాల్‌ను నిర్మించాలని దిగువ పొలాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి తాగునీరు సక్రమంగా అందేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

రేగిడి, నవంబర్ 18 ప్రభాతవార్త

స్థానిక మండల శాఖా గ్రంథాలయంలో సోమవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాధికారి పెంట ఈశ్వరరావు ఆధ్వర్యంలో 5వ రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి గ్రంథాలయాధికారి పి.ఈశ్వరరావు మాట్లాడుతూ లైబ్రరీ అనేది నేర్చుకోవడానికి ఇష్టపడే వ్యక్తులను ఒక చోట చేర్చే చాలా ఉపయోగకరమైన ప్లాట్‌ఫారమ్ అని అన్నారు. ఇది మన జ్ఞానాన్ని నేర్చుకోవడంలో మరియు విస్తరించడంలో సహాయ పడుతుందన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు



కోటబొమ్మాళి, నవంబర్ 18 ప్రభాతవార్త

మండలం జాతీయ రహదారిలో నిమ్మాడ జంక్షన్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నరసన్నపేట మండలం కొమర్తి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొమర్తి రామారావుతో పాటు ప్రయాణీకులు దుర్గాన రాజేశ్వరి, గుమ్మడి మాణిక్యం, కొల్లి రాములమ్మ, కొల్లి గుణావతి, కొమనాపల్లి సరస్వతిలు గాయపడ్డారు. వీరంతా మూడవ కార్తీక సోమవారం సందర్భంగా రావివలస ఎండల మల్లికార్జున స్వామిని దర్శించుకుని తిరిగి వస్తుండగా నిమ్మాడ సమీపంలోకి వచ్చే సరికి మతి స్థిమితం లేనియాచకుడు ఆటోకు ఒక్కసారిగా ఎదురుగా రావడంతో ఆటో షడన్ బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. వెంటనే ఎస్‌హెచ్‌ఐ సిబ్బంది క్షతగాత్రులను నరసన్నపేట ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు.

# ఆయుష్ వైద్య ఆరోగ్యకరం

కోటబొమ్మాళి, నవంబర్ 18 ప్రభాతవార్త

ఆయుష్ వైద్యం వ్యక్తి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని ఈ వైద్య విధానాల వలన ఎటువంటి అదనపు ఇబ్బందులు ఉండవని, ముఖ్యంగా మధుమేహ నియంత్రణకు వైద్య విధానంలో మంచి మందులు ఉన్నాయని మండలం కొత్తపల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ వరుణ్, డాక్టర్ గురుమూర్తిలు అన్నారు. వీరు సోమవారం జాతీయ ఆయుష్ మిషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లి పిహెచ్‌సి ఆవరణలో ఆశా కార్యకర్తలకు ఆయుష్ వైద్యసేవలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఆయుష్ వైద్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కింతలి హోమియో వైద్యాధికారి డాక్టర్ పి.పద్మజ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌కు 79 వినతులు



సీతంపేట, నవంబర్ 18 ప్రభాతవార్త

ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 79 వినతులు వచ్చినట్లు ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. అడ్డంగి రెవెన్యూ గ్రామంలో ఉన్న తమ భూములకు డీకేటి పట్టాలు ఇప్పించాలని ఇరుపాడు కొత్తగూడ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. దెబ్బగూడ గ్రామానికి చెందిన పెద్దింటి గోపాలరావు తమ గ్రామంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పెండింగ్ బిల్లు మంజూరు చేయాలని జజ్జువ గ్రామానికి చెందిన సవర అనిల్ కిండంగి నుంచి జజ్జువ గ్రామానికి సిసిరోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ చిన్నబాబు, ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, పిహెచ్ఓ గణేష్, వెలుగు ఏపీడీ సన్యాసిరావు, డిప్యూటీ డీఈఓ నారాయుడు, సీడీపీఓ రంగలక్ష్మి పాల్గొన్నారు.

19-11pg10exHMNWJQE.qxd:19-11pg10exHMNWJQE.qxd 1/1/02 5:56 AM Page 1





# లోపించిన వ్యూహం

## మిడిలార్డర్, పేస్ బౌలింగ్‌లో ఫెయిల్యూర్

## భారత్ జట్టును వెంటాడుతున్న సమస్యలు

**ఢిల్లీ:** భారత్ జట్టులో సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రధానంగా వ్యూహాత్మంగా వ్యవహరించాల్సి న సమయంలో అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోకపోవడంలో వెనుకబడిపోతోంది. ఫలితంగా తరచూఅపజయాలను ఎదుర్కొంటోంది. టీమిండియా దక్షిణాఫ్రికాతో 3-1తో టీ20 సిరీస్ గెలిచింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత్ జట్టులో ఎక్కువ మంది యువఆటగాళ్లు ఉన్నారు. అయితే దక్షిణాఫ్రికాలో సిరీస్‌ను కైవసం చేసుకునేందుకు భారతన వీరిని ఉపయోగించుకుంది. ఈ ఏడాది టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్‌గా నిలిచిన భారత్ ఇందులో అద్భుత ప్రదర్శన చేసింది. అయితే సిరీస్ గెలిచిన తర్వాతకూడా కొన్ని సమస్యలు భారత్‌ను వెంటాడుతూనే ఉన్నాయి. మిడిలార్డర్ తో పాటు, పేస్ బౌలింగ్‌లో కొన్ని సమస్యలు ఉన్నాయి. మిడిలార్డర్ విషయంలో భారత్ జట్టు మరింత రాణించాల్సి ఉంది. దక్షిణాఫ్రికాలో భారత్ గెలిచిన మూడు మ్యాచ్‌ల్లోనూ టాప్ ఆర్డర్ ప్రదర్శనే నిర్ణయాత్మకమైంది. తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్ సెంచరీ చేయగా, మూడో మ్యాచ్‌లో తిలక్ వర్మ సెంచరీతో హీరోగా నిలిచాడు. నాలుగో మ్యాచ్‌లో సంజు, తిలక్ ఇద్దరూ సెంచరీతో రాణించారు. బ్యాటింగ్‌తో భారత్ విజయాల్లో టాప్ ఆర్డర్ ఆటగాళ్లు నిర్ణయాత్మకంగా నిలిచారు. అయితే భారతన మిడిలార్డర్ ప్రదర్శన నిరాశపరిచింది. బ్యాటింగ్‌లో రింకూ సింగ్, హార్ధిక్ పాండ్యా ఆశించిన మేర రానించలేకపోతున్నారు. ఈ స్థితిలో మిడిలార్డర్ ఆట తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇక దక్షిణాఫ్రికా సిరీస్ గెలిచినప్పుడు బౌలింగ్‌లో ప్రధానంగా స్పిన్నర్ల బలం ఉంది. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ కూడా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. పేస్ లైన్‌లో అర్ష్‌దీప్ సింగ్ ఉన్నా కానీ భారత్ జట్టుకు తొలిసారి ఎంపికయిన విజయకుమార్, వైశాఖ్, యశ్‌దయాళ్‌లకు ఆడే అవాకాశం దక్కలేదు. ఖరత్ తదుపరి టీ20 సిరీస్ ఇంగ్లండ్‌తో జరగనుంది. ఇందులో భారత్ సీనియర్ ఆటగాళ్లు తిరిగి రానున్నారు. అప్పుడు భారత్ యువ పేసర్లను దూరం పెట్టాల్సి ఉంటుంది. ఇక మిడిలార్డర్‌లో రింకూ సింగ్‌పై టీమిండియా నమ్మకంతో ఉంది. కానీ దక్షిణాఫ్రికాలో మాత్రం మెరవలేకపోయాడు. తిలక్ వర్మ రెండు సెంచరీల ఫామ్‌తో భారత్ రింకూను ఈ ఆటగాడితో భర్తీ చేయవచ్చు. రింకూ సింగ్, తిలక్ వర్మ బ్యాటింగ్‌తో పాటు, స్పిన్నర్లుగా ఉపయెగపడుతున్నారు. అయితే ప్రస్తుత ఫామ్‌ను బట్టి చూస్తే, భారత్ తిలక్ వర్మకు మద్దతు నిచ్చి రింకూ సింగ్‌ను జట్టును తొలగించే అవకాశం ఉంది.

## సిఎం ట్రోఫీ ఇండియా ఛాంపియన్‌గా శివాని, రోహన్




**ఢిల్లీ:** సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా రుత్విక, రోహన్ ద్వయం నిలిచింది. ఈ టోర్నమెంట్ డబుల్‌న విభాగంలో తెలంగాణ అమ్మాయా గద్దె రుత్విక శివాని, రోహన్ కపూర్ జోడీ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్ వేదికగా జరిగిన ఈ సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో శివాని-రోహన్ జంట అదరగొట్టింది. ఈ టోర్నమెంట్‌లో 21-16,, 19-21, 21-12తో టాప్ సీడ్ అమృత ప్రముధేశ్-అశిత్ సూర్య ద్వయంపై విజయం సాధించింది. ఇక మహిళల సింగిల్స్, డబుల్స్, పురుషుల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఐదు విభాగాల్లోనూ భారత్ క్రీడాకారులకే విన్నర్స్, రన్నరప్ ట్రోఫీ దక్కడం విశేషం. మహిళల సింగిల్స్ టైటిల్ రక్షిత శ్రీ సంతోష్ రామ్‌రాజ్ కైవసం చేసుకుంది. గత వారం హైదరాబాద్ వేదికగా జరిగిన ఎన్‌ఎండిసి తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీలోనూ ఈ ఐదు విభాగాలోలన భారత్ ఆటగాళ్లకు విన్నర్స్, రన్నరప్ ట్రోఫీలు లభించాయి. తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గా నిలిచిన శివాని, రోహన్ జంట, ఇప్పుడు సీఎం ట్రోఫీ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఛాంపియన్ టైటిల్‌ను దక్కించుకోవడం గమనార్హం.




# జపాన్‌పై 3-0తో జయభేరి

## ఎదురు లేని భారత్ హాకీ అమ్మాయిల టీమ్

**ఢిల్లీ:** మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ లీగ్‌లో ఎదురు లేని ప్రదర్శనతో దూసుకెళుతోంది. బీహార్‌లో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ మహిళల జట్టు 3-0తో జపాన్‌పై ఘన విజయం సాదించింది. భారత్‌తరపున నవనీత్‌కౌర్ 37వ నిముషం, దీపిక కుమారి 47వ నిముషం, 48వ నిముషంలో గోల్స్ నమోదు చేశారు. ఈ పోరులో తొలి క్వార్టర్ నుంచే భారత్ స్ట్రయికర్లు తమ దాడులకు పదును పెట్టడంతో 3 పెనాల్టీ కార్నర్ అవకాశాలు లభించాయి. 8వ నిముషంలో దీపిక తొలి ప్రయత్నాన్ని ప్రత్యర్థి గోల్‌కీపర్ యూ కుడో చాకచక్యంగా అడ్డుకుంది. మిడ్‌ఫీల్డర్లు కెవేటన్ సలీమా టేటీ, నేహ, షర్మలా దేవి రెండో క్వార్టర్‌లో చక్కని సమన్వయంతో ఫార్వర్డ్ లైన్‌కు గోల్స్ అవకాశాలు సృష్టించారు.. కానీ జపాన్ రక్షణ పంక్తి అడ్డుకోగలిగింది. దీంతో దీపికి రెండో ప్రయత్నం కూడా విఫలమైంది. ఎట్టకేలకు మూడో క్వార్టర్‌లో భారత్ ఖాతా తెరచింది. వైస్‌కెప్టెన్ నవనీత్ కౌర్ రివర్స్ షాట్ కొట్టి ఫీల్డ్ గోల్ చేయడంతో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఆఖరి క్వార్టర్ మొదలవగానే దీపికి చెలరేగింది. ప్రత్యర్థి రక్షణ శ్రేణిని ఛేదించుకుని గోల్ పోస్టు లక్ష్యంగా దాడులు చేసింది. ఈ క్రమంలో వరుస పెనాల్టీ కార్నర్లను దీపిక గోల్స్‌గా మలిచి భారత్‌ను గెలిచే స్థితిలో నిలిపింది. చివరి వరకూ ఇదే ఆధిక్యాన్ని కాపాడుకున్న భారత్ ప్రత్యర్థికి మాత్రం ఒక్క గోల్ కొట్టకుండా ఎక్కడికక్కడ కట్టడి చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీలో దీపిక దూకుడుకు ప్రత్యర్థి డిఫెండర్లు చేతులెత్తేస్తున్నారు. ఈ టోర్నీలోనే ఆమెది అసాధరాణ ప్రదర్శనగా నిలిచింది. నాకౌట్‌కు ముందే దీపిక 10 గోల్స్ సాధించగా, అందులో 4 ఫీల్డ్ గోల్స్, 5 పెనాల్టీ కార్నర్ గోల్స్ ఉన్నాయ. మరొకటి పెనాల్టీ స్ట్రోక్‌తో చేసింది. ఇక ఆడిన మూడు గెలిచిన భారత్ 15 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలువగా, పారిస్ ఒలింపిక్స్ రన్నరప్, రజత పతక విజేత చైనా 12 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది.

# పాక్‌కు ఘోర పరాభవం

**ఢిల్లీ:** స్వదేశంలో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా చేతిలో పాకిస్థాన్ ఘోర పరాభవాన్ని చవిచూపింది. టీ20లో భాగంగా జరిగిన మ్యాచ్‌ల్లో 3-0తో ఆస్ట్రేలియా క్లీన్ స్వీప్ చేసింది. సిరీస్‌లో భాగంగా సోమవారం జరిగిన మూడో టీ20లో ఆసీస్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 18.1 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ అయింది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో బాబర్ అరుమ్ 41 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, హసీబుల్లా ఖాన్ 24 పరుగులు, షాహిన్ అఫ్రిది 16 పరుగులు, ఇర్ఫాన్ ఖాన్ 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లు మూకుమ్మడిగా విజృంభించి పాక్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. అరోన్ హార్డ్ 3 వికెట్లుతో పాకిస్థాన్ నడ్డి విరచగా, ఆడమ్ జంపా 2 వికెట్లు, స్పెన్సర్ జాన్సన్ 2 వికెట్లు, జేవియర్ బార్ట్‌లెట్, నాధన్ ఇల్లిస్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం 118 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 3 వికెట్లు కోల్పోయి కేవలం 11.2 ఓవర్లలోనే విజయతీరాలకు చేరింది. మార్కస్ స్టోయినిస్ 27 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 61 పరుగులు చేసి పాక్ బౌలర్లను చీల్చిచెండాడు. జోష్ ఇంగ్లిస్ 24 బంతుల్లో 27 పరుగులు, జేక్ ప్రెజర్ 11 బంతుల్లో 18 పరుగులు, టిమ్ డేవిడ్ 3 బంతుల్లో 7 పరుగులు, మాథ్యూ షార్ట్ 4 బంతుల్లో 2 పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది, జహాన్‌దాద్ ఖాన్, అబ్బాస్ అఫ్రిది తలో వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా తొలి రెండు మ్యాచ్‌ల్లో కూడా గెలుపొంది సిరీస్‌ను దక్కించుకోగా, సోమవారం నాటి నామినల్ మ్యాచ్‌లో సైతం పాకిస్థాన్‌ను చిత్తు చిత్తు చేసి పూర్తి ఆధిక్యాన్ని సంపాదించింది.










## రెండో వన్డేలో శ్రీలంక విక్టరీ

### 3 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఓటమి

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో ఆతిథ్య శ్రీలంక సొంతం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 45.1 ఓవర్లలో 209 పరుగులకే ఆలౌట్ అయింది. మార్క్ చాప్‌మన్ 81 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 76 పరుగులు, మిచెల్ హే 62 బంతుల్లో 4 ఫోర్లతో 49 పరుగులు చేసి రాణించారు. లంకక బౌలర్లలో వాండర్సే, తీక్షణ చెరో 3 వికెట్లు తీయగా, అసిత ఫెర్నాండో 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 210 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు లంకేయులు తీవ్రంగా శ్రమించారు. చివరకు 46 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కుశాల్ మెండిస్ 102 బంతుల్లో 6 ఫోర్లు చేసి 74 పరుగులతో నాటౌట్‌గా అర్ధ సెంచరీ చేయగా, మిగిలిన వారిలో ఓపెనర్ నిసాంక 28 రుగులు, అవిష్క ఫెర్నాండో 5 పరుగులు, అలసంక 13 పరుగులు, సమరవిక్రమ 8 పరుగులు, కమిందు 0 పరుగులతో విఫమవడంతో లంక 163 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. 83 బంతుల్లో 47 పరుగులు చేయాల్సి ఉండగా, కుశాల్, మహీశ్ తీక్షణ 44 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 27 పరుగులు చేయగా, అభేద్యమైన 8వ వికెట్‌కు అవసరమైన 47 పరుగులు జోడించి జట్టును గెలిపించారు. బ్రాస్‌వెల్ 4 వికెట్లు, సాంట్నర్, ఫిలిప్స్, స్మిత్ తలా ఒక వికెట్ తీశారు. ఈ నెల 19వ తేదీన ఇదే వేదికపై ఆఖరి వన్డే జరగనుంది. కాగా 2012 తర్వాత న్యూజిలాండ్‌పై శ్రీలంక వన్డే సిరీస్‌ను సొంతం చేసుకోవడం ఇదే తొలిసారి.



# ఇంకెంతకాలం ఈక్విటీ నష్టాలు?

**ముంబై, నవంబరు 18:** దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీనష్టాలను చూస్తున్నాయి. గడచిన వారం రోజులుగా స్టాక్ మార్కెట్లు భారీ ఒడిదొడుకులకు లోనయ్యాయి. ఈ క్రమంలో వరుస నష్టాలు దేశీయస్టాక్‌మార్కెట్ ఇన్వెస్టర్లను కుదేలు చేశాయి. ఇప్పుడు చాలా మందిలో ఉన్న అనుమానాలు ఏంటంటే ఇంకెన్నాళ్లు ఈ పతనం కొనసాగుతుంది అనేదే. ఈ యేడాది ప్రారంభం నుంచి సెప్టెంబర్ వరకు మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు ఏకంగా 20శాతం వరకు భారీ ర్యాలీని చూశాయి. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు నుంచి మార్కెట్లలో తీవ్ర ఒడుదడుకులు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో మార్కెట్లు ఇటీవలి కాలంలో 10 శాతం మేర కరెక్షన్ చూశాయి. వాస్తవానికి రెండవ త్రైమాసికంలో కార్పొరేట్‌కంపెనీల ఫలితాలు మార్కెట్లను ఇంప్రెస్ చేయలేకపోయాయి. ఇదే క్రమంలో భారతదేశం నుంచి పక్కనే ఉన్న చైనా మార్కెట్లకు విదేశీసంస్థాగత ఇన్వెస్టర్లు తమ డబ్బును తరలించటంతో మార్కెట్లుపతనాన్ని చూస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత ట్రంప్ విక్టరీతో డాలర్ సైతం భారీగా బలపడటం మార్కెట్లలో సెంటిమెంట్లను పూర్తిగామార్చేశాయి. గతనెల చివర్లో అంటే సెప్టెంబర్ 29న బెంచ్‌మార్క్ సూచి సెన్సెక్స్ తన గరిష్ఠస్థాయి నుంచి ఇప్పటివరకు దాదాపు 10 శాతం అంటే 8,553.44 పాయింట్లు కోల్పోయింది. ఇదే క్రమంలో మరో సూచి నిఫ్టీ సైతం 10శాతానికిపైగా కరెక్షన్ చూసింది. ఈ క్రమంలో కొందరు మార్కెట్‌నిపుణులు మాత్రం ఓవర్ వాల్యుయే షన్లే దీనికి కారణంగా చెబుతున్నారు. 2024లో ఎఫ్‌పిఐలు భారత్ మార్కెట్ల నుంచి 2,413 మిలియన్ డాలర్లను వెనక్కితీసుకోగా, తైవాన్‌మార్కెట్ల నుంచి 14,122 మిలియన్ డాలర్లు, థాయ్‌లాండ్ మార్కెట్లనుంచి 3,606 మిలియన్ డాలర్లు వెనక్కి తీసుకున్నారు. అయితే కొరియన్ మార్కెట్లో 5,965 మిలియన్ డాలర్లు, ఇండోనేషియాలో 2,025 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టినట్లు వెల్లడైంది. ప్రస్తుతం విదేశీ ప్రైవేట్ ఇన్వెస్టర్ల మొత్తం పెట్టుబడులు భారతీయ మార్కెట్లలో ఏకంగా 12యేళ్ల కనిష్ఠానికి దిగజారాయి. రానున్న కొద్ది రోజుల పాటు ఇదే ధోరణి కొనసాగే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెలలో మొదటి 15 రోజుల కాలంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఏకంగా రూ.22,420 కోట్ల మేర అమ్మకాలు చేపట్టారు. అదే గత నెలలో వీరి అమ్మకాలు రూ.94,017 కోట్లుగా ఉన్నాయి.



# హోండా కార్లపై డిస్కౌంట్ జాతర

**ముంబై, నవంబరు 18:** ప్రస్తుతం హోండాకార్స్ అమేజ్, సిటీ, ఎలివేట్ వంటి కార్లపై భారీ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. హోండా అమేజ్ జెడ్‌ఎక్స్ ట్రిమ్‌పై రూ.1.26 లక్షల వరకు తగ్గింపుతో అందుబాటులో ఉంది. ఎస్ ట్రిమ్ రూ.96,000 తగ్గింపుతో లభిస్తుండగా, అమేజ్ రూ. 86,000 తగ్గింపును అందిస్తున్నారు. హోండా సిటీకు సంబంధించిన జెడ్‌ఎక్స్ ట్రిమ్ రూ.1.07లక్షల తగ్గింపుతో లభిస్తుంది. అయితే ప్రీమియం సెడాన్ యొక్క ఇతర ట్రిమ్‌లు రూ.92,000 వరకు ప్రయోజనాలను అందిస్తాయి. సిటీ ఈ హెచ్‌ఈవీ కూడా రూ.65,000 వరకు ఇయర్ ఎండ్ తగ్గింపుతో అందుబాటులో ఉంది. భారత దేశంలో హోండాకు సంబం ధించిన ఫ్లాగ్లిప్ ఉత్పత్తి అయిన ఎలివేట్ ఎస్‌యూవీ జెడ్‌ఎక్స్ ట్రిమ్‌పై రూ.86,000 తగ్గింపును అందిస్తుంది. కాంపాక్ట్ ఎస్‌యూవీకు సంబంధించిన ఎస్‌వీ, వీ, జెడ్ ట్రిమ్స్‌పై రూ.76,000 వరకు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. హోండా అమేజ్ భారతదేశంలో రూ.7.19 లక్షల నుంచి రూ.9.95 లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) అందుబాటులో ఉంది. హోండా సిటీ రూ.11.82 లక్షల నుండి రూ.16.35 లక్షల (ఎక్స్ షోరూమ్), సిటీ ఈహెచ్‌వీ రూ.19 లక్షల నుండి రూ. 20.55లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) అందుబాటులోఉన్నాయి. హోండా ఎలివేట్ ధరలు రూ.11.69 లక్షల నుంచి ప్రారంభమై రూ.16.43 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉన్నాయి. హోండా అమేజ్‌ను భారతదేశంలో పరిచయం చేయడానికి సిద్ధమవుతోంది. బ్రాండ్ ఇటీవలే సబ్ కాంపాక్ట్ సెడాన్‌కు సంబంధించిన కొత్తవెర్షన్ డిజైన్‌స్కెచ్‌లను షేర్ చేసింది. కొత్త అకార్డ్, సివిక్, సిటీవంటి బిగ్ సెడాన్లు హోండా లైనప్‌లను కొత్తఅమేజ్ డిజైన్ తలపించేలా ఉంది. 2024 అమేజ్ ఇంటీరియర్ కూడా సవరించేఅవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కొత్త లేఅవుట్ ఉంటుంది. హోండాఅమేజ్ లేటెస్‌వెర్షన్ కొన్ని నెలల్లోనే భారత దేశంలో లాంచ్ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.



# చైనాలో 5.9% తగ్గిన ఇళ్ల ధరలు



**చైనా, నవంబరు 18:** చైనాలో కొత్త ఇళ్ల ధరలు భారీగా తగ్గుతున్నాయి. గతేడాది అక్టోబరు నెలతో పోలిస్తే ఈ సారి గృహాల ధరలు 5.9 శాతం పడిపోయాయి. అంతకుముందు సెప్టెంబరులో ఇది 5.8 శాతం పడిపోయింది. వరుసగా గత 16 నెలల నుంచి కొత్త ఇళ్లధరలు తగ్గుతుండడం విశేషం. 2015 అక్టోబరు నెలతో పోలిస్తే యేడాది ప్రాతిపదికన గత తొమ్మిదేళ్లుగా వీటి ధరలు భారీగా తగ్గిపోతున్నాయి. అయితే చైనా ప్రభుత్వం వీటి ధరలను స్థిరీకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఒక నివేదిక ప్రకారం, చైనాలోని ప్రధాన నగరాలతోపాటు టైర్2, టైర్3 పట్టణాల్లోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం భారీగా తగ్గిపోయింది. దాంతో కొత్త ఇళ్ల ధరలు క్షీణిస్తున్నాయి. అయితే సమీప భవిష్యత్తులో ఇది మారనుంది. రానున్న రోజుల్లో గృహాల ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉందని 75.9శాతం మంది అభిప్రాయపడుతున్నారు. ఇటీవల చేసిన సర్వేలో 70 నగరాల్లో కేవలం మూడింటిలో మాత్రమే అక్టోబరు నెలలో గృహాల ధరలు పెరిగాయి. చైనాలోనే అతిపెద్ద కంపెనీగా పేరున్న రియల్ ఎస్టేట్ సంస్థ ఎవర్‌గ్రాండ్ గ్రూప్ 2021లో ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. దాని ప్రభావం చైనాపై బలంగానే ఉంది. ఆ సంక్షోభం తర్వాత చైనా ప్రాపర్టీ సెక్టార్‌కు మద్దతుగా కొన్ని విధానాలు ప్రవేశపెట్టింది. ఈ విధానాల ప్రభావం త్వరలోచూడబోతున్నామని ప్రభుత్వం తెలిపింది. రానున్నరోజుల్లో ప్రాపర్టీ మార్కెట్ స్థిరీకరించబడుతుందని ధీమావ్యక్తం చేసింది.

# ఓపెన్‌ఎఐతో పోటీకి సరికొత్త ప్లాన్

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ను అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా.. చైనాతో పోటీ పడేందుకు కావలసిన అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని ఓపెన్‌ఎఐ పిలుపునిచ్చింది. దీనికోసం యూఎస్ దాని మిత్రదేశాలు కలిసి పనిచేయాలని కోరింది. వాషింగ్టన్‌లో జరిగిన సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ నిర్వహించిన ఓపెన్ ఎఐ కొత్త పాలసీ బ్లూప్రింట్‌లో ఈప్రతిపాదన. ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్‌లో అమెరికా తన అధిక్యాన్ని ఎలా కొనసాగించాలో ఓపెన్‌ఎఐ వివరించింది. ఇదే జరిగితే ఎస్ మిత్ర దేశాలు లేదా యూదులు గ్లోబల్ నెట్ వర్క్ కూడా పెరుగు తుంది. చైనానుంచి మనదేశాన్ని, మిత్ర దేశాలను రక్షించుకోవడానికి ఎఐ అవశ్యకతను కూడా ఓపెన్‌ఎఐ ఫ్లోర్. దేశం వేగంగా అభివృద్ధి చెందడానికి ఎఐఒ అద్భుతమైన అవకాశం అని, ప్రజాస్వామ్య విలువలతో కూడిన ఎఐను అందించడం, ఇంకా ఎక్కువ మందికి ప్రయోజనం చేకూర్చడం కూడా ఎఐ ద్వారా సాధ్యమవుతుందని స్పష్టం చేసింది. ఎఐను అభివృద్ధి చేయడానికి అవసరమైన చిప్పవర్, డేటా సెంటర్ల సరఫరాను విస్తరించేందుకు ఓపెన్‌ఏఐఐ గతంలో కూడా ప్రయత్నించింది. దీనికోసం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సామ్ ఆల్ట్మన్ యూఎస్ అధికారులతో సమావేశమైప్రణాళికను రూపొందించారు. ఇప్పుడు అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఎఐను అభివృద్ధి చేయడానికి సుముఖతచూపిస్తున్నారు.




# ఐపిఒకు సిఐఇఎల్ హెచ్ఆర్

**ముంబై, నవంబరు 18:** సిఐఇఎల్ హెచ్ఆర్ సర్వీసెస్ కంపెనీ ఐపీవోకు వస్తోంది. వాస్తవానికి ఇదొక హ్యూమన్ రిసోర్సెస్ కంపెనీ. ఈ ఇండస్ట్రీ నుంచి వస్తున్న రెండవ ఐపీవో కావటం దీని ప్రత్యేకత. దీనికి ముందు తొలుత హెచ్ఆర్ సొల్యూషన్ సంస్థ టీమ్‌లీజ్ సర్వీసెస్ మార్కెట్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కంపెనీ తన తాజా ఐపీవో ద్వారా మార్కెట్ల నుంచి రూ.450 కోట్ల వరకు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. టీమ్ లీజ్ కంపెనీ కేవలం రిక్రూట్మెంట్ సేవలను మాత్రమే అందిస్తుంది. అందుబాటులో ఉన్న ఐపీవో ఫైలింగ్స్ సమాచారం ప్రకారం కంపెనీ మొత్తం రూ.450 కోట్లను సమీకరించాలని చూస్తుండగా, ఇందులో దాదాపు రూ.350 కోట్లకు ఫ్రెష్ ఇష్యూ ఉంటుందని తెలుస్తోంది. మిగిలిన భాగం ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఐపీవోకి ముందు కంపెనీ తొలిసారిగా తన వార్షిక ఆదాయం రూ.1000కోట్ల మార్కును దాటడం గమనార్హం. అలాగే దాదాపు నెల కిందట కంపెనీ ముంబైకి చెందిన థామస్ ఎసెస్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కొనుగోలు చేసింది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా 3సంస్థలను కొనుగోలుచేయాలని చూస్తున్నట్లు వెల్లడైంది. పాండియరాజన్ కరుప్పసామి, హేమలత రాజన్, ఆదిత్య నారాయణ్ మిశ్రా, సంతోష్ కుమార్ నాయర్, దొరైస్వామి రాజీవ్ కృష్ణన్ కంపెనీ ప్రమోటర్లుగా ఉన్నారు. వాస్తవానికి 2015లో స్థాపించబడిన సిఐఇఎల్ కంపెనీ చెన్నై కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. కేవలం 9 ఏళ్ల కాలంలోనే కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి తన ఐపీవోను ఫ్లోట్ చేయాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం కంపెనీకి దేశ వ్యాప్తంగా 43 నగరాల్లో 92 కార్యాలయాలు ఉన్నాయి. జూన్ 30, 2024 నాటికి వివిధ రంగాల్లోని 3,958 కంపెనీలకు సేవలను అందించింది. కంపెనీ ఆదాయంలో 52 శాతం ప్రస్తుతం టాప్20 మంది కస్టమర్ల నుంచి పొందుతోంది. కంపెనీ 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.1.12 కోట్లు, 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.4.14 కోట్ల రుణ చెల్లింపులను కలిగి ఉంది. తన అనుబంధ సంస్థల్లో మిగిలిన వాటాను కొనుగోలు చేయడానికి కంపెనీ 2527 ఆర్థిక సంవత్సరంలో మరో రూ.22 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఇక్రా పేర్కొంది.




# వాణిజ్యం

## ఎన్‌పిఎస్ స్కీమ్ కొత్త రూల్స్

**ముంబై, నవంబరు 18:** కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో భాగమైన వారందరికీ అలర్ట్. ఎన్‌పీఎస్ పథకానికి సంబంధించి కేంద్రం కొత్త రూల్స్ తీసుకొచ్చింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (ఎన్‌పీఎస్ అమలు)రూల్స్ 2021 పరిధిలోని రూల్ 10 కచ్చితంగా పాటించాలని సెంట్రల్ గవర్నమెంట్ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ విభాగం. ఈ ఆదేశాల ప్రకారం నేషనల్ పెన్షన్ సిస్టమ్ పరిధిలోకి వచ్చే ప్రతి ఒక్క కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ఎన్‌పీఎస్ స్కీమ్ లేదా పాత పెన్షన్ స్కీమ్ బెనిఫిట్స్ పొందాలంటే సూచించిన పనులను వెంటనే పూర్తి చేయాల్సి ఉంటుంది. పెన్షన్ స్కీమ్ పరిధిలోకి వచ్చే ప్రతి ఉద్యోగి రెండు




ఫామ్స్ సబ్మిట్‌చేయాల్సి ఉంటుందని డీఓపీపీడబ్ల్యూ స్పష్టం చేసింది. వాటి గురించి తెలుసుకుందాం. ఈ మేరకు అక్టోబర్ 25, 2024 రోజునే ఆఫీస్ మెమోరండం జారీ చేసింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ 2021లోని రూల్10 ప్రకారం, ఎన్‌పీఎస్ పథకంలోకి వచ్చే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి విధుల్లో చేరే సమయంలోనే తమకు పెన్షన్ ఏ విధంగా రావాలనేదానిపై ఆప్షన్ ఎంచుకోవాలి. ఎన్‌పీఎస్ స్కీమ్ లేదా సెంట్రల్ సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్ లేదా సెంట్రల్ సివిల్ సర్వీస్ ఎక్స్‌ట్రార్డినరీ పెన్షన్ రూల్స్ కింద పెన్షన్ అందుకునేందుకు ఫామ్1 సబ్మిట్ చేయాలి. విధుల్లో చేరేసమయంలోనే ఫామ్1 సబ్మిట్ చేయడం ద్వారా సర్వీసులో ఉండగ మరణించినా, రిటైర్మెంట్ సమయంలో రావాల్సినబెనిఫిట్స్, పెన్షన్ వస్తుందనిపేర్కొంది. మరోవైపు, కొత్తగా ఉద్యోగంలో చేరిన వారైనా లేదా ఇప్పటికే చాలాకాలంగా విధులు నిర్వర్తిస్తున్న వారైనా నేషనల్‌పెన్షన్‌సిస్టమ్‌లో ఉన్నట్లయితే వారు సైతం ఫామ్ 1 సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ విధుల్లో చేసేటప్పుడు పెన్షన్ బెనిఫిట్స్ ఆప్షన్ ఎంచుకునేందుకు ఈ ఫామ్ 1 అవకాశం కల్పిస్తుంది. ఉద్యోగులు తమ కుటుంబ సభ్యుల వివరాలు సైతం వేరే ఫామ్‌ద్వారా సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. అందుకు వారు ఫామ్2ను ఎంచుకోవాలి. ఫామ్1తో పాటు కుటుంబ సభ్యుల పేర్లతో ఫామ్ 2 హెడ్ ఆఫీసులో అందించాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.